
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
40 పైసలు
20-11-70
40 పై

గాంధర్

కుటుంబ సమేతంగా చూచి ఆనందించండి!

కుదరవల్లి సీతారామస్వామి సమర్పించు శ్రీ స్వరాజ్యలక్ష్మి పిక్చర్స్ వారి

రైతేరాజు

దర్శకత్వం: బి.వి. శ్రీనివాస్

నిర్మాత: కుదరవల్లి శ్రీరామమూర్తి

కథ, మాటలు: జి.కె. మూర్తి B.A.

సంగీతం: టి.వి. రాజు, కెమెరా: కె.ఎస్. వేణు

ఆంధ్ర: విజయా కంబైన్స్

నైజాం: విశ్వదత్త


VIJAYA



ఉత్తరాలు

పారసైటాలజీ

పర పరిశోధనోపజీవనగురించి [పారసైటాలజి] ఫిబ్రవరి నెలలో ఆంధ్ర సచిత్రవారపత్రికలో ప్రచురింపబడ్డ బ్రెయిన్ డ్రెయిన్ అన్న రచనలో చెప్పాను దానికి సంబంధించిన ఉదంతం ఒకటి ఈ మధ్య కెమికల్ అండ్ ఇంజనీరింగ్ న్యూస్ [ఆగస్టు 17, 1970] లో పడింది. ఆ కథ అందుకని నేను పేరు మార్చకుండా చెప్పచ్చును.



అనగా అనగా యన్. వై. యు మెడికల్‌స్కూల్లో, ఇది అమెరికాలో ఉంది లెండి, బయో కెమిస్ట్రీ డిపార్టుమెంటులో డా. సెవెరోవోచా అనే ఆయన ఉన్నారు. ఆయన చాలా పేరుపొందిన శాస్త్రజ్ఞుడు. ఆయనకి 1959 లో మరో శాస్త్రజ్ఞుడితో కలిసి మెడిసిన్ మరియు ఫిజియాలజిలో చేసిన పరిశోధనలకు గాను నోబెల్ బహుమానం వచ్చింది. ఆయన దగ్గర అంత 'పెద్ద' కాకుండా వో మోస్తరు 'పెద్ద' అయిన డా. వాబా రిసెర్చి అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఉండేవారు. ఈ వాబాగారి ఉద్యోగం ఉన్నట్టుండి ఒక రోజున హఠాత్తుగా పోయింది. అందుకని శ్రీ వాబా కోపం తెచ్చుకుని [అందరికి అంత సామర్థ్యం ఉండదు] న్యూయార్కు దక్షిణ జిల్లాకి సంబంధించిన జిల్లా కోర్టులో న్యూయార్కు యూనివర్సిటీని, డా. వోచాని కలిపి జమలిగా 250,000డాలర్లకి వారిపై దావా వేశారు. ఆయన ఉద్యోగం పోవడానికి ఆయన చెప్పే కారణం తనకి పరపరిశోధనోపజీవన అంటే కిట్టకపోడం. ఆయనకి నచ్చకపోతే ఊరుకోవచ్చునా. అది మంచి పద్ధతి కాదని శ్రీ వోచాగారితో ఘర్షణ పడ్డారుట. అదెల్లా జరిగిందంటే—

జూన్ 1969 లో కోల్డ్ స్ప్రింగ్ హార్బర్ లాంగ్ ఐలండ్ [యన్. వై] లో జరిగిన క్వాన్టిటేటివ్ బయాలజీ సింపోసియంలో డా. వాబా తను చేస్తున్న పరిశోధనల గురించి మాటాడ్డం, అది పలువురి దృష్టి ఆకర్షించడం, ఆ పైన సింపోజియం ప్రొసీడింగ్స్‌లో ప్రచురించేందుకుగాను ఆయన్ని ఆ విషయం మీద ఒక పేపరు వ్రాసి ఇమ్మనడం జరిగింది. అడగ్గానే డా. వాబా లేదనకుండా ఇచ్చారు. అయితే ఆ పేపరు మీద కేవలం తన పేరు మాత్రమే ఉంచారు.

ఈ విషయం తెలిసి డా. వోచా, డా. వాబాని పిలిచి తనకి చూపించకుండా, తన పేరు పెట్టకుండా డా. వాబా ఆ పేపరు పంపించడం ఏం బాగోలేదని చెప్పారుట. [శాస్త్రజ్ఞులు తమ పరిశోధనలు అధికారుల అనుమతి లేకుండా ప్రచురించ కూడదు!] అందుకని చేసిన తప్పు దిద్దుకోడానికి వో మార్గం సూచించారుట. అదేమిటంటే ఉపన్యాసానంతరం చేసిన పరిశోధనల దృష్ట్యా ఆ పేపరునుపసంహరించుకోడం మంచిదని తోస్తోందని చెప్పి ఆ పేపరు వెనక్కు తీసుకుని ఆ పైన డా. వోచా పేరుకూడా పెట్టి ప్రచురించడంట. అయితే అల్లా అనడం అబద్ధం ఆడటం కింద కొస్తుందని తను అందుకు ఒప్పుకోలేదని డా. వాబా అంటారు. అపుడు డా. వోచా "నువ్వు రేప్పొద్దున్న 9 గంటలలోపున నేను చెప్పినట్టు వినకపోతే, ఇవాళ నువ్వు చేసిన ఎక్స్‌పెరిమెంటే నీ జీవితానికి చివరిది" అని బెదిరించాడుట.

మర్నాడు డా. వాబా లొంగక పోవడం చేత డా. వోచా, కోల్డ్‌స్ప్రింగ్ హార్బర్ లాబ్‌కి డైరెక్టరు, పైగా 1962 లో నోబెల్ బహుమతిగ్రహీత అయితే అయిన వాట్సన్‌ని పిలిచి ఆ పేపరు ప్రచురించడానికి తను అనుమతించడం లేదని చెప్పాడుట. అయితే డా. వాట్సన్ నా అంతవాడు నేను అనుకుని అది గమ్మున ప్రచురించి ఊరుకొన్నాడుట. అందులో డా. వోచా పేరు లేదు. డా. వాబా ఉద్యోగం పోయింది.

ఆ మధ్య నేను "పారసైటులు రిసెర్చి పెద్దలై


ఇంటి పనులయిన తరువాత
టీ సేవించి పొందండి విశ్రాంతి
ఎప్పుడూ A-1 డస్ట్ టీయే సుమండీ
అది తప్ప మరొకటి కాదు
రుచి భరితము, సువాసన పూరితము
A-1 డస్ట్ టీ డబ్బు మిగుల్చును!
Brooke Bond Tea
Brooke Bond
బ్రూక్ బాండ్ A-1 డస్ట్
ప్యాకెట్టుకు హెచ్చు కప్పుల మంచి టీ
BB 6095

ఉత్తరాలు

చరిత్రమున ప్రసిద్ధి కెక్కిరి" అని అంటే అటువంటి అవసరం పెద్దలకి లేదని కొందరు నన్ను కేకలు వేశారు. అయితే ఇది కేవలం నా స్వంత అభిప్రాయం కాదని, డా. వాబా కూడా అల్లా అనుకుంటున్నారని చెప్పడమే ఈ ఉత్తరం ముఖ్యోద్దేశం. ఆంధ్ర సచిత్రవార పత్రికలో పడ్డ పేరు చెప్పుకోలేని హైదరాబాదు పరిశోధకుల సంఘం తాలూకు ఉత్తరం చిన్నల దుస్థితికి దర్పణం.

పొగ రావటం లేదు కాని, నిప్పు నివురుగప్పి లేదని కాదు.

కె. వి. యస్. శర్మ,
(మొనాష్ యూనివర్సిటీ, మెల్‌బోర్న్, ఆస్ట్రేలియా)

వ్యాసాలు

30—10—70 వ తేదీ ఆంధ్ర సచిత్ర వారపత్రికలోని రాజకీయ చదరంగం శీర్షిక చదివి చాలా నిరాశ చెందాను. ఫాలాక్షుడుగారు వ్రాసిన దానిలో ముప్పాతిక భాగం నిజమే అయినా వాటిలో ముఖ్యమైన విషయాన్ని తెలియపరచటంలో అశ్రద్ధ చేసారు.

ప్రముఖ తమిళ నటుడు శ్రీ శివాజి గనేశన్ యొక్క జన్మదినోత్సవాన్ని అక్టోబరు మొదటి తేదీన వారి అభిమానులు జరుపుకొన్నారే గాని రెండవ తేదీనాడు గాదు. అంతేగాక ఆరోజు అభిమానుల సదస్సులో పై విషయాన్ని శ్రీ కామరాజు స్పష్టపరిచారు. అంతేగాక మరునటి రోజు శ్రీ కామరాజు అధ్వర్యంలో పట్టణంలోని ప్రతి డివిజన్‌లోను గాంధి జయంతి వేడుకగా జరుపుకొన్నారు. ఆనాటి సాయంత్రము నేపియర్ పార్కు దగ్గర గొప్ప బ్రహ్మాండమైన మీటింగు శ్రీ కామరాజు యొక్క అధ్వర్యంలో జరిగింది. అంతేకాదు శ్రీ శివాజీగనేశన్ పుట్టిన దినమున వారి అభిమానులు జరిపిన సభలో మాట్లాడుతూ శ్రీ కామరాజు "ఈ రోజు శ్రీ శివాజి గనేశన్ అభిమానులు ఈ సభ యే రాజకీయ లాభాల కోసమో జరుపుట లేదు. కాని దేశం ఈనాడు పోయే మార్గం మంచిది కాదు. దేశం ఆపదలలో చిక్కుకొని వున్నది. ఇండియా స్వాతంత్రానికే ముప్పు వచ్చేటట్లు వున్నది. కాబట్టి ఈ సమయంలో శివాజీ అభిమానులయిన ప్రజలను ఈ విధముగా యిచ్చట సమావేశపరచి, తద్వారా అందరూ కలిసి దేశమునకు రానున్న ఆపదను తొలగించాలి.' అని మాట్లాడారు. అంతేగాదు కాంగ్రెసు వారెప్పుడూ యిటువంటి చౌక రకమయిన పనులలో దిగియుండ లేదు. అందులో డి. ఎం. కె. వారు జరుపు సన్మానాలు, పుట్టిన దిన వేడుకలు గురించి చెప్పాలంటే— జగమెరిగిన బ్రాహ్మణునికి జంధ్యము కావలసి యున్నట్లే!

అన్నిటి కంటే ఆశ్చర్యకరమైనది. 'ఫకీరని, నగ్నవేషధారి యని, భిక్షుకుడని డి. ఎం. కే. వారిచే

(7 వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 20—11—'70

శ్రీసాధారణనామ సం॥ కార్తీక మా॥ బహుళ సప్తమి

సంపుటము : 64 సంచిక : 12

స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్


ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టు ద్వారా

సంవత్సర చందా	26·00
6 మాసముల చందా	13·00
3 మాసముల చందా	6·50

విషయానుక్రమణిక

ముఖచిత్రం : ఇద్దరు అమ్మాయిలుతో వాణిశ్రీ
చిత్ర రచన : శ్రీ పాంఖు.



పొదిగే సమస్య
ప్రతిపక్షాల గొప్పకలియిక
ఆమె మనసులో ఏమున్నది?
ముస్లింలీగ్‌తో ఇందిరాకాంగ్రెస్ పొత్తు
జాతీయ ముస్లిములు
కల
యదార్థం?
చైనా భారతదేశంపై మళ్లీ దండయాత్ర

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

దీపావళి కథల బాలట్ పోటీ

మొదటి బహుమతి రు. 250
రెండవ బహుమతి రు. 200
మూడవ బహుమతి రు. 150

"నాకు నచ్చిన దీపావళి పోటీ కథలు"

1970 దీపావళికి ఆంధ్రసచిత్రవారపత్రిక నెలకొల్పిన దీపావళి కథల పోటీ వివరాలు ఇంతకి ముందే ప్రచురించాము.

ఈ సంచికతో ఉత్తమకథలుగా ఎన్నికఅయిన 10 కథల ప్రచురణ పూర్తి అవుతుంది.

ఈ పది కథలలో తమకి ఉత్తమమని తోచే మూడింటిని పాఠకులు ఎన్నుకునేందుకు ఒక బాలట్ నిర్వహిస్తున్నాము.

బాలట్‌తోబాటు వ్యాసరచన పోటీని ఒకదానినికూడా నిర్వహిస్తున్నాము.

పోటీకి వచ్చిన వ్యాసాలలో ఉత్తమమయిన మూడింటికి వరుసగా రు. 250 మొదటి బహుమతి, రు. 200 రెండవ బహుమతి, రు. 150 మూడవ బహుమతి ఇవ్వబడుతాయి.

ఈ పోటీకి సంబంధించిన ఇతర వివరాలు, నిబంధనలు ఈ కింద ఇస్తున్నాము.

ముగింపు తేదీ 20-11-1970

1. ఆంధ్ర సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచిక [30—10—1970], ఈ సంచిక [6—11—1970]లలో ఉత్తమ కథలుగా ఎన్నికఅయి ప్రచురింపబడిన 10 కథలలోనూ పాఠకులు తమకి ఉత్తమమని తోచిన మూడింటిని ఎన్నుకుని, తమ ఎన్నికకి కారణాలు వివరిస్తూ "నాకు నచ్చిన దీపావళి పోటీ కథలు" అన్న శీర్షికకింద ఒక వ్యాసం రాసి పంపాలి.

2. పాఠకులు తాము ఉత్తమమని ఎన్నుకున్న మూడు కథల పేర్లని ఈ పేజీలలో ఇవ్వబడిన బాలట్ పత్రంలో నింపి వ్యాసంతో బాటు పంపాలి.

3. పోటీకి పంపే వ్యాసం ఒక అరఠావు [ఎక్సర్సయిజు పుస్తకం పేజీకి రెండు కెట్లు]ని మించి ఉండరాదు. సిరాతో రాసి ఉండాలి. కాగితానికి ఒక వయిపుననే రాసి ఉండాలి.

4. ఒక బాలట్ పత్రంతోబాటు ఒక వ్యాసం మాత్రమే పంపాలి. బాలట్ పత్రాలు జతపరచని వ్యాసాలు పోటీకి స్వీకరింపబడవు.

5. ప్రతి వ్యాసంప్రాతప్రతిమీదా, రాసినవారి పూర్తి పేరు, చిరునామా ఉండాలి.

6. బాలట్ పత్రంలో కూడా సూచించినచోట బాలట్‌పత్రం, వ్యాసం పంపేవారి పూర్తి పేరు, చిరునామా ఉండాలి.

7. కవరుమీదా, వ్యాసం ప్రాతప్రతిమీదా 'దీపావళి కథల బాలట్ పోటీ'కి అని స్పష్టంగా రాయాలి.

8. బాలట్ పత్రం, వ్యాసం 'సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టిస్ట్రీట్, మదరాసు—1'కి పంపాలి. వ్యక్తుల పేర్లకు పంపరాదు.

9. పోటీ ముగింపు తేదీ 20—11—1970.

10. పోటీకి సంబంధించిన తుదినిర్ణయం ఆంధ్ర సచిత్ర వారపత్రిక సంపాదకుడిదే. ఈ విషయములో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుపటానికి వీలులేదు.

11. ఎటువంటి పరిస్థితులలోనూ పోటీకి పంపిన వ్యాసాలు తిప్పి పంపబడవు.

12. బాలట్, పోటీ ఫలితాలు 25—12—1970 తేదీకల ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురించబడుతాయి.

13. ఇంతకిముందే వెల్లడి చేసినట్లు బాలట్‌లో ఉత్తమమయినవిగా ఎన్నికఅయిన మూడు కథల రచయిత[త్రు]లకి ప్రత్యేక బహుమతులు వేరే ఇస్తాము. వీటి వివరాలు 25—12—1970 తేదీకల ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రకటించబడుతాయి.

* పాఠకులందరూ మాతో సహకరించి ఈ పోటీని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము.

— సంపాదకుడు.

వర్జించబడిన గాంధి జయంతిని, పదవిలో యున్న రెండు సంవత్సరములు వదలి ఈ సంవత్సరము డి. ఎం కే.వారు ప్రభుత్వ ఖర్చుతో జరుపుకోవడమే, కాంగ్రెసువారు శివాజీ యొక్క జన్మదినాన్ని అక్టోబరు మొదటి తారీఖున, రెండవ తేదీన గాంధి జయంతిని ఉత్సాహముగా జరుపుకొన్నారు. ఇది పూరెగిరిన నిజం. అంతేగాని గాంధి జయంతికి బదులు శివాజీ జన్మదినం వారు జరుపలేదు.

నమస్తే — జైహింద్..

రాజేశ్వరయ్య [బెంగుళూరు]

* **జవాబు**

అయ్యా! వి. రాజేశ్వరయ్యగారూ మీ ఉత్తరం సాంతంగా చదివాను.

నటుడు శివాజీ గనేశన్ పుట్టిన రోజు సభలో మాట్లాడుతూ కామరాజు నటుడుగా శివాజీ గనేశన్ అధిక్యత, వ్యక్తిగతంగా ఆయన మంచి గుణాలు, దాతగా ఆయన ఔదార్యం వంటివి, తదితరం

(4 వ పేజీ తరువాయి)

తత్సంబంధమైనవి కదా చెప్పాలి!!

'దేశం ఈనాడు పోయే మార్గం మంచిది కాదు. దేశం ఆపదలో చిక్కుకుని వుంది. ఇండియా స్వాతంత్ర్యానికే ముప్పు వచ్చేలా వున్నది. కాబట్టి యీ సమయంలో శివాజీ అభిమానులయిన ప్రజలను యీవిధంగా సమావేశపరచి తద్వారా అందరూ కలసి దేశానికి రానున్న ఆపదను తొలగించాలి.' అని శ్రీ కామరాజు మాట్లాడినట్టు మీరే రాశారు.

ఇవి నటుడు శివాజీ గనేశన్ పుట్టిన రోజు వుత్సవ సంబంధమైన మాటలే నంటారా! శివాజీ గనేశన్ పుట్టిన రోజు పండుగను కాంగ్రెసు జండాలతో అలంకరించ లేదంటారా!!

రాజకీయ చదరంగమంటే యిది కాదా!!

[పియస్. నేనే పార్టీకీ చెందని వాణ్ణి.]

ఫాలాక్షుడు [బెంగుళూరు]

బహుమతి పొందిన పది కథలు

1. చేతులు కాలాయి
2. పరిభ్రమించే అమృత వలయంలో కనుపించని విషబిందువు
3. గమనశ్రమ
4. పొగమంచు
5. పార్వతి నవ్వింది
6. తెరటాలు
7. తార
8. ఆరాధన
9. ఇక్కడంతా క్షేమం
10. గాలిలో దీపం

దీపావళి కథల బ్యాలట్ పత్రం

దీపావళి కథల పోటీలో

బహుమతి పొందిన పది కథలలో

నాకు ఉత్తమమని తోచిన మొదటి మూడు కథలు :

మొదటి కథ	
రెండవ కథ	
మూడవ కథ	

పంపినవారి పూర్తి పేరు :...

విరునామా :...

....

....

చిన్నకారు మిథ్య

ఇప్పటి రోజుల్లో మనం వాస్తవిక దృష్టికి ఎంత దూరంగా ఉన్నామో తెలుసుకొనటానికి 'చిన్నకారు ప్రాజెక్టు'ని పరిశీలిస్తే చాలు. 1961లో 'పాండే కమిటీ' వారు [స్వతంత్రం తర్వాత భారత దేశం అనుసరిస్తున్న రోడ్ల పునాదులలో ఎన్ని కమిషన్‌లు, కమిటీలు ఉన్నాయో చెప్పటం కష్టం, అన్నిటిలో తాజా కమిటీ 'అగ్రికల్చర్' లేక 'వ్యవసాయం' కమిటీ] ఈ ప్రాజెక్టు నిలిచే ప్రాజెక్టే అన్నారు. మనం ఇప్పుడు 1970 లో ఉన్నాము. 1971కి ఒక నిర్ణయం అంటూ జరిగితే 'చిన్న కారు' కర్మాగారంలో నుంచి బయట పడటానికి నాలుగు సంవత్సరాలు కావచ్చు— అంటే ఈ ప్రాజెక్టు అధికారుల ఆలోచనలలో అంకురించిన 14 సంవత్సరాల తర్వాత తయారు కావచ్చునన్నమాట.

ఇదంతా ఇలాగ ఉండగా భారతదేశంలో కారుల వెలలు 50 శాతం పయిగా పెరిగాయి. 'చిన్నకారు' వెల ఎంత ఉండవచ్చు? ఎవరికీ తెలియదు. అసలు ఎన్ని కారులు అమ్ముడు పోతాయో కూడా ఎవరికీ తెలియదు. నాలుగవ ప్రణాళిక చివరికి 85000 కారుల దాకా కావలసి ఉండవచ్చునని శ్రీ దినేష్ సింగ్ పార్లమెంటులో అన్నారు. ప్రస్తుతం సుమారు 42000 బళ్లు ఉత్పత్తి అవుతున్నాయి కాబట్టి, అదనంగా 43000 కావాలని అంచనా అన్నమాట. ఈ అంచనాకి ఆధారం ఏమిటి? ఎవరయినా కచ్చితంగా లెక్కలువేసి చూశారా? లేదు, అని మనం ఊహించాలి. ఎందుచేతనంటే, ఇప్పుడిప్పుడే భారత ప్రభుత్వ 'జాతీయ వినియుక్త ఆర్థిక పరిశోధన సంఘం' వారిని అంచనాలు తయారు చెయ్యమని అడిగింది. బహుశ, ప్రభుత్వంవారి 85000 అంచనా ఆదాయం పన్ను కట్టేవారి సంఖ్య మీద ఆధారపడి ఉండవచ్చు.

చిన్నకారు కొనేవారు ఎటువంటి వారు? ఈ మధ్య జరిగిన కొన్ని పరిశోధనల ప్రకారం స్కూటర్లు కొనేవారు రు. 8000 నుంచి 18000 దాకా వార్షిక ఆదాయం కలవారిలో ఎక్కువ మంది ఉంటారుట. అంటే, కారులు కొనేవారు వీరికి పయిన ఆదాయాలు కలవారయి ఉండాలి. ఇటువంటి వారు మనదేశంలో ఎందరు? ఇటువంటి వారికి సంబంధించిన పరిశోధనలు 'పాండే' సంఘంవారు చెయ్యలేదు.

అయితే, ఉజ్జాయింపుగా వేసిన లెక్కలని బట్టి నెలకి రు. 400 నుంచి 500 దాకానయినా కర్చు భరించగలిగిన వారే కారు కొనగలరు. [సుమారు రు. 350 కారు వెల వాయిదాకి, మిగతా కారు నడిపే కర్చులకి.]

వెల సంగతి ఏమిటి? ప్రస్తుతం అమ్ముడు పోతున్న బళ్ల కన్నా కనీసం రు. 5000 అయినా చవకగా ఉండే 'ఎక్స్—ఫ్యాక్టరీ' వెల [అంటే అమ్మకంపన్ను వగయిరా వేసే ముందు వెల] ఉండాలి అన్నారు. దీనిని ఎంత తక్కువగా అంచనా వేసినా రు. 8000కి తగ్గదు. 30 శాతం అమ్మకం పన్ను కలిపితే రు. 10,400 అవుతుంది. దీని మీద ఇతర సుంకాలు వగయిరా ఎన్నో ఇంకా ఉంటాయి. ఇది 'పాండే'సంఘం అంచనా, అప్పటికే రు. 10,400 పెద్ద తక్కువ వెల ఏమీ కాదు. బజారులో ఉన్న ఇతర కారుల వెలలు దీనికన్నా అంత అధికంగా ఏమీ లేవు.

ఈ వెలని చూసి ఎందరో గ్రామ ప్రాంతంవారు కారులు కొంటారని ఆశించవచ్చునా?

ఇద్దరికి 'అనుమతి లేఖలు' ఇప్పటికే ఇచ్చారు. వీరిలో ఒకరు శ్రీ ఎమ్. ఎస్. రావుగారు కారుల వార్షికోత్పత్తి 25000ఉంటే [ఆయనకి 75000 ఉండాలని కోరిక. ఈ 75000 అంకె ఎలా వచ్చిందో తెలియదు] ఫ్యాక్టరీ బయటవెల సుమారు రు. 10,000 ఉంటుందంటున్నారు. ఇది చవక కాదు.

మైసూరు ప్రభుత్వంవారు 'మజ్దా' కంపెనీ వారి సహాయంతో చేసే కారు వెల రు. 6700 ఉంటుందంటున్నారు.

శ్రీ సంజయగాంధి గారి ఉత్పత్తి అంచనాలు 20,000 నుంచి 50,000 దాకా ఉన్నాయి. తమ ప్రాజెక్టు వివరాలు ఏడాది క్రితమే ప్రభుత్వానికి ఇచ్చామని వారు అంటున్నారు.

ఇంత దాకా అమ్ముడు పోవడం, వెల గురించి చర్చించాము. కారు తయారులో ముఖ్యమయినవి ఇవి రెండు మాత్రమే కావు. సాంకేతిక నైపుణ్యం కూడా ఉంది. నేటికీ భారతీయ వాహనాలలో సుమారు రెండు వేల రూపాయల విలువ చేసే ఉక్కుని దిగుమతి చేస్తారు. ఈ రకం ఉక్కుని భారతదేశంలో తయారు చెయ్యగలరా?

చిన్నకారుల ఉత్పత్తి తాము చేసి తీరుతామనీ అయితే ప్రయివేటు కంపెనీలు కూడా వాటిని చెయ్యవచ్చుననీ ప్రభుత్వంవారు అంటారు. అంటే

జవహర్ జ్యోతి!

గులాబిపువ్వుల
వికాసమున
ప్రతిఫలించు-
నిర్మల నవ్యస్ఫూర్తీ!
వినిర్గతాఖిల
విశిష్టభావో-
ల్లసన్మధు
స్మేరాంకుర దీప్తీ!
ధరిత్రి చరిత్ర
నతిక్రమించిన
అపూర్వ మేధా
ప్రపూర్ణ మూర్తీ!
విశాలభారత
విహారుసమ్మత
నితాంత శోభలు
నింపిన కీర్తీ!
నిరంతరం
మా హృదంతరంలో
నిల్చివెల్గుమా
జవహర్ జ్యోతీ!!

—శంపాలత.

కాక, తాము మాత్రం సిట్రన్, ఫోర్డ్, వాక్స్ వంటి విదేశీ కంపెనీల సహకారం పొందుతాము కాని ప్రయివేటు కంపెనీలకి ఈ సదుపాయం ఇవ్వమని కూడా అంటారు. ఇది సరసమయిన విధానం లాగ తోచదు. మనది 'మిశ్రమ—ఆర్థిక వ్యవస్థ' కాదా?


మరొక ముఖ్యమయిన సంగతి: మనదేశంలో రోడ్లకి ఈ 'చిన్నకార్లు' తట్టుకోగలవా? ఇప్పటికే మనదేశంలో తయారయ్యే బళ్ళు చాలా తక్కువ నాణ్యత కలవనీ, విదేశాలలో తయారయే వాటికన్నా బాగా త్వరగా చెడిపోతున్నాయనీ నిపుణులు ఎన్నో సార్లు చెప్పారు.

ఈ రకం సందేహాలకి సరయిన సమాధానాలని వెతకటానికి ఎవరూ ప్రయత్నించినట్లు కనిపించదు. అందుచేతనే ప్రణాళికా సంఘంవారు ఈ ప్రాజెక్టు విషయమయి ఉదాసీనంగా ఉంటూ వచ్చారు. ప్రభుత్వం వారు నిర్ణయం తీసుకున్నట్లు తోస్తున్నదని మాత్రం చెప్పాలి.

ఇదంతా చూస్తే, చిన్నకారు ప్రాజెక్టు రాజకీయ సమస్య అయిపోయిందని అనిపిస్తుంది. ఒకప్పుడు చవక తయారీ వీలయ్యేది. ఆ కాలం కాస్తా గడిచి పోయింది. ఇంతలో విదేశాలవారు ఎందరో పరిశోధనలు జరిపి ఉత్పత్తి కూడా ప్రారంభించారు. ఇంకా అయిదు సంవత్సరాల అనంతరం మనదేశంలో తయారీ మొదలు పెడ్తారుట. ఇది చవకగా దొరికే చిన్నకారు కావటం సందేహాస్పదమే!

అసలు చవక స్కూటర్లు, చిన్న 'వాన్'లూ [చిన్న వ్యాపారులకి ఉపయోగపడేవి] తయారు చెయ్యటానికి ప్రయత్నించరాదూ? పబ్లిక్ రవాణా పద్ధతులని అభివృద్ధి చెయ్యరాదూ?

—చంచల్ సర్కార్ ●



కీ॥ శే॥ శ్రీ కృష్ణ,



దేశబంధు శ్రీ చిత్తరంజన్‌దాస్, శ్రీమతి బసంతీదేవి.

ఒక మధ్యతరగతి బెంగాలీ బాలుడు 'దేశబంధు'గా ఖ్యాతి నార్జించి ప్రపంచవ్యాప్తంగా చిరస్మరణీయు డవుతాడని అప్పటిలో ఎవరూ వూహించి వుండరు. గొప్పవారి విషయాల్లో ఇలాంటి సంఘటనలు అరుదు కాకపోయినా చిత్తరంజన్ దాసు జీవితం చూస్తే మరింత విశిష్టమైనదిగా కనబడుతుంది. సి. ఆర్. దాస్‌గా పిలువబడే చిత్తరంజనదాస్ దేశభక్తుడు, రాజకీయ నీతిజ్ఞుడుమాత్రమే కాదు, గట్టి న్యాయవాది మంచి కవికూడాను. ఆయన శతజయంతిని దేశవ్యాప్తంగా నవంబరు 5 న జరుపుకున్నారు.

ఒక వారం విపరీతం


ఫాలాక్షుడు

పెళ్ళీ, కాన్పు ఒకేసారి

హాంకాంగ్‌లో చైనా అమ్మాయి తన వివాహానికి కొన్ని గంటలు ముందుగా తను మాతృస్థానాన్ని కూడా పొందిందట. నిండా యిరవైయ్యేళ్ళు లేని యీమె పెళ్ళి పందిరికు నేరుగా ప్రసూతివార్డు నుంచి వెళ్ళిందట. 'నిజంగా నా మనవరాలు చాలా అదృష్టవంతురాలు. ఆమెకీ రోజు మరపురానిది. వివాహం జరిగే రోజునే ఆమె తల్లి కూడా అయ్యింది.' అందటామె అమ్మమ్మ—అమ్మమ్మమ్మామ్మా.

ముద్దుముద్దుకూ షాక్

పడక గదిలో తన భార్యను తానుగాని, తనను తన భార్యగానీ ముద్దు పెట్టుకున్నప్పుడల్లా షాకు తగులుతోందని 37 ఏళ్ళ మిస్టర్ నోరన్ ప్రకటించాడట. దానికి కారణం, వుపాయం కూడా



ఆయనే కనిపెట్టేశాడట. పడక గదిలో కొత్తగా నైలాన్ తివాచీ పరచడం వల్ల రెండు రెళ్ళు నాలుగు తడిపేదిమలూ చేరడంతోనే షాకు కొట్టేందని, కనుక గదిలో మూల వో కెటిలుతో వేడినీళ్ళు ఎప్పుడూ వుంచితే షాకు కొట్టదనీ కనిపెట్టాడాయన. ఇది లండన్ వింత.

క్రిష్ణవేణీ సంబంధం

తమిళనాడుకు చెందిన వరగూర్‌లో సంబంధం అనే వో మేష్టారు తన స్కూలు పిల్ల క్రిష్ణవేణి అనే ఆమెను ప్రేమించి, చట్టునో ప్రేమలేఖ రాసి అది ప్రేమ అనే వో అమ్మాయి ద్వారా, ఆమెకు పంపాడట. క్రిష్ణవేణి ప్రేమిచ్చిన ఆ ప్రేమ లేఖను చదివి చింపి పారేసిందట. ఆనక కొన్నాళ్ళు స్కూలుకు వెళ్ళడం మాని, మళ్ళీ వోనాడు స్కూలుకు వెళ్ళేసరికి యీసారి సంబంధం మేష్టారు మరో ప్రేమలేఖ రాసి, వో పుస్తకంలో పెట్టి ఆమెకు రవాణా చేశాడట. ఆమె ఏడ్చుకుంటూ యింటికి వెళ్ళి యీ విషయం తల్లిదండ్రులతో చెప్పిందట. ఆమె తండ్రి రత్నంపిళ్ళై యీ విషయాన్ని వూరు పంచాయితీ పెద్దలకు తెలియజేసి, న్యాయాన్ని కోరాడట. వూరు పంచాయితీ సంబంధం మేష్టారిని పిలిచి, హితవు చెప్పి, ఆయన్ని వైద్యనాధన్‌పేటకు బదిలీ చేశారట. అయినా నిరుత్సాహపడక సంబంధం మేష్టారు పని గట్టుకుని వరగూరుకు వచ్చి ఆమె యింటి ముందు నిలబడి, గలాటా ప్రారంభించాడట. దాంతో రత్నంపిళ్ళై బయటికి వచ్చి ఆయన్ని చెప్పుతో కొట్టాడట. ఆతరువాత ఒకనాడు, [మార్చి 24 వ తేదీ] పుదలూరు అనే వూరు నుంచి రత్నంపిళ్ళై తిరిగి వస్తుండగా మరో యిద్దరి స్నేహితులతో దారి కాసిన మేష్టారు ఆయన్ని ఆపి "నన్ను చెప్పుతో కొట్టిన నీ చేతిని ఏం చేస్తానో చూడు" అని కొడవలితో రత్నంపిళ్ళై చేతిని 25 చోట్ల తెగ్గోశాడట. ఆనక ఆ ముగ్గురూ కలిసి రత్నంపిళ్ళైని కుళ్ళ పొడిచి చంపేశారట. చట్టం యీ ముగ్గురికి వురిశిక్ష విధించి, తన కర్తవ్యం నెరవేర్చుకుంది.

బిషప్ వివాహం

62 ఏళ్ళ సెల్సోపెడ్రోజో అనే రోమన్ కాథలిక్ బిషప్ తన 40 ఏళ్ళ బిషప్ వృత్తి జీవితానికి సొడ్డు వేసి, చర్చి నుంచి బయటికి వచ్చి వివాహం చేసుకుని స్థిరపడ దలచినట్టు ముఖ్య ప్రకటన చేశాడట. తన మనోహారి వో రాగి జుట్టు సుందరి అనికూడా యీయన తెలియచేశాడట. ఈయన ఇటాగువాకు చెందినవాడట.

ప్రాణంతీసిన వేళాకోళం

ఆడపిల్లలా పొడుగాటి జుట్టున్న 16 ఏళ్ళ కుర్రాడు తనను తన స్కూలు హెడ్మాష్టరు వేళాకోళం చేశారన్న ఆవేశంలో మీద పెట్రోలు పోసుకుని నిప్పంటించుకు నిండు ప్రాణం తీసుకున్నాడట. ఆ చనిపోయిన కుర్రాడి పేరు—హెడ్మాష్టరు పేరు మాత్రం యింకా బయటికి రాలేదు. ఇది ఫ్రాన్సుకు చెందిన వార్త.

* * *

పేలతోసహా పిల్లలూ...

తలలో పేలను సాంతం పోగొట్టడానికి ఒకావిడ తన యిద్దరు పిల్లల తలలకూ కిరసనాయిల్లో కలిపిన డి. డి. టి. మందు దట్టంగా పట్టించిందట. దాంతో ఆ యిద్దరు పిల్లలూ మెలికలు తిరిగేసరికి వారినాసుపత్రిలో చేరుస్తే, చేర్చిన కాస్సేపటికి చనిపోయారట. వీరి వయస్సు 5 ఏళ్ళు 9 ఏళ్ళట. ఇది హాల్లోరిహట్టి [మైసూరు రాష్ట్రం] లో జరిగింది. బలవంతంగా యీయిద్దరి పిల్లలనూ చంపిన నేరం మోపి, ఆ తల్లిని పోలీసు అరెస్టు చేసిందట.

పాన కచ్చేరి

కోయంబత్తూరుకు 75 కిలోమీటర్ల దూరములో వున్న అంధయూరు అనే వూళ్ళోని వో గుడిలో కచ్చేరీ చేయడానికి వచ్చిన నలుగురు విద్వాంసులు వానవల్ల తమ కచేరీ ఆగిపోయినందువల్ల హాయిగా దొరికిన విదేశ మత్తు పానీయాలను హద్దుమీరి త్రాగి, చనిపోయారట— అధికస్య అధికం బలం అన్నివేళలా అనుకుంటే ఎలా!

వెర్రి ఆవేశం

కేరళకు చెందిన 22 ఏళ్ళ కేళప్పన్ అనే అతను పార్లమెంటు సెంట్రల్ హాల్లోకి దూకుడుగా జొరపడి, అక్కడున్న పండిట్ నెహ్రూ తైలవర్ణ చిత్రాన్ని ఆత్రంగా చించి ముక్కలు చేసేయాడట. ఆలోగా అక్కడి అధికారులు అతనిని పట్టేసుకున్నారట. అదేమంటే తనకు యీనాటి దేశ దుస్థితి చూస్తే గుండె తరుక్కుపోతోందని, బీదవారి, ముష్టివారి అవస్థలు చూసేసరికి వెర్రి ఆవేశం వచ్చిందనీ అన్నాడటా యువకుడు—కానీ నెహ్రూ బొమ్మ చింపితే వచ్చే ప్రయోజనం ఏమిటో మాత్రం చెప్పినట్టు లేదు.



రచయితలకి మనవి

ప్రచురణకి స్వీకరించబడని తమ రచనలు తిప్పిపంపగోరే వారు ప్రాతప్రతులతోబాటు తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన, స్వంత చిరునామా కల కవర్లు పంపాలి. స్టాంపులు మాత్రం పంపిన రచనలు తిప్పిపంపటం సాధ్యం కాదు కనుక రచయితలు పై నిబంధనని గమనించ ప్రార్థన. (విడిగా స్టాంపులు అతికించిన, స్వంత చిరునామా కవరు పంపించినప్పటికీ రచనలు తిప్పిపంపటానికి వీలు కాదు.)

సం॥

ఒకవారం విపరీతం


తోటమాలి హత్య

నటి సరోజాదేవి ఇంటి తోటమాలి 70 ఏళ్ళ మునియన్ని ఎవరో చంపేశారట. ఈ సందర్భంలో పోలీసులు అతని కొడుకు బలరామన్ని అరెస్టు చేశారట. మునియన్‌కు తన భార్యమీద కోపం వచ్చి, ఆమెను కొట్టాడట. ఆమె తన కొడుకు బలరామన్‌కు యీ విషయం చెప్పేసరికి తను తండ్రి దగ్గరకు వెళ్ళి "అమ్మను ఎందుకు కొట్టావ్" అనడిగాడట. అది పోట్లాటగా మారేసరికి ఆగ్రహంలో బలరామన్ తన తండ్రిని ఇనుపకమ్మీతో కొట్టి చంపేశాడట.

పుట్టినరోజు కేన్సరు

డిశంబరు—మార్చి నెలల మధ్య పుట్టినవారు బెంగెట్టుకోడానికో సూచి పార్టు డాక్టరు ఎస్.

ష్! నే జనవరిలో పుట్టా!!



డబ్ల్యు. బ్రౌన్స్ ప్రకటించారట. ఈ నెలలో పుట్టిన వారికే కేన్సరు జబ్బు ఎక్కువగా వస్తున్నట్టు తేలిందని ఆయన న్నారట. పుట్టిన పిల్లలను బట్టి రాబోయే సంతతరపు వ్యాధులను పసిగట్ట వచ్చునని కూడా ఆయన అన్నారట.

సంతోషంలో ప్రేలుడు

కిరసనాయిలు స్టౌ అకస్మాత్తుగా ప్రేలడం వల్ల సిలిబార్ అనే వూళ్లో ఒకామె వొళ్ళు అంటుకుందట. ఆమెను రక్షించబోయిన ఆమె భర్తకూ వొళ్ళు అంటుకుందట. ఈ యిద్దరూ ఆసుపత్రిలో కొన్నిగంటల తేడాలో చనిపోయారట. ఆయన సిలిబార్ కాలేజీలో లెక్చరరట. ఇది 21 వ తేదీన జరిగింది. ●


అలసటా?
గ్లాక్సోస్-డి
మీకు శక్తి నిస్తుంది నిమిషాల్లో!
నేను రోజూ అలిసిపోయి
నప్పుడు గ్లాక్సోస్-డీ తీసుకుంటాను
ప్రతి రోజూ మీరు ఎందుకు అలిసి పోతారు?
శారీరకంగాను, మానసికంగాను,
శ్రమించినప్పుడు మీ శరీరంలోని గ్లూకోజ్
ఖర్చు అవుతుంది. దానిని తక్షణమే
పూరించుటకు గ్లాక్సోస్-డి సేవించండి.
పాలు, నీళ్లు, పళ్ళ రసాలతోగాని,
వట్టిగానే గాని తీసుకో వచ్చు. కొద్ది
నిమిషాల్లో మీరు తాజాగా, చైతన్య
వంతంగా తయారవుతారు.
నేడే
అలిసినప్పుడు
తీసుకోండి
గ్లాక్సోస్-డి—
చవుకలో
తక్షణ శక్తి నిచ్చే
ఆహారం
dCA/GL/11 Tel

ప్రశ్నోత్తరం

....కె. రామలక్ష్మి....

పి. ఆర్. ఆర్, జేలూరు

మన తెలుగు సినిమాల్లో వాడేభాష మన ఆంధ్రాలో ఏ జిల్లాకు సంబంధం వినదో తెలుపుతారా ?

సినిమాలు— ఏ జిల్లాకో సంబంధించినవి కావు ఆంధ్ర కంతటికీ కావలసినవి. అందుచేత వాటిలో ప్రత్యేకించి జిల్లాల వారి భాష ఉండదు.....ఉండకూడదు కూడా.

ఆర్. పి. ఆర్, రాజం పేట

అత్తగారూ మదీయ రథంబునకు తుదిమెరుగులు కూడ పూర్తి అయినవి. మరి మీ కుమార్తెల స్వయంవరం ?

అయ్యో పిచ్చినాగన్నా! ఇల్లు అలకగానే పండుగ అయినట్టా!...

ఎమ్. ఆర్. పి, విశాఖపట్నం

నాగరిక స్త్రీలలోను కళాశాల విద్యార్థినులలోను ఈ పాపిట సింధూరం ఎక్కువగా కన్పిస్తోంది. ఇది కేవలం అలంకారమేనా ? లేక ఏదైనా అర్థం మూసినదా ?

వంగీయులలో పాపిట సింధూరం వివాహితకు చిహ్నం. 'అందంగా ఉంటుంది కనుక మనవాళ్ళంతా దాన్ని ఫాషన్ చేశారు. అంతే.

రఘు రూర్కేలా

ఇంతకూ మనలోమాట. అర్కుదగారి మీద పిల్లలను వదేసి మీరు కథలు రాసుకుంటూ కూర్చుంటారా ?

ఇదేం కథలో రచయిత్రి అనుకుంటున్నారా రఘు బాబూ... ఎంత రచయిత్రినైనా— నా కాళ్ళు నేలూని ఉంటాయి— ఏం చేస్తాం చెప్పండి. దేవతలకైనా పుట్టి పాదాలు తప్పవని కదా లింగ్సపామెత.

కె. వి ఆర్, పాలూరు

ఏమండీ రామలక్ష్మిగారూ, మొన్న ఒక పాఠకుడు మీరు మీ భర్తగారిని ఏమని సంబోధిస్తారు అని వ్రాస్తే 'నేనా ఏమనీ సంబోధించను' అన్నారు. మీరు అవసరం అయినప్పుడు ఏమనీ పిలువకపోతే గారు ఎలా పలుకుతారండీ? ఎందుకు ఇటువంటి కోతలు కోస్తారు?

అయ్యో రాతా. నిజం చెప్తే నమ్మరోజులు కావు ఏ.... నేను ఏ తలుపు చాటునుంచో 'ఇదిగో మాట' అంటాను. లేకపోతే వో పదినిముషాలు నేను ఉలుకూ పలుకూ లేకుండా ఉంటే—వారే వస్తారు. 'మిటి యింత నిశ్శబ్దంగా ఉంది కొంప' అంటూ!

ఆర్. ఇ, కాకినాడ

సన్ముఖం పురుషులను, ఏడుపుముఖం స్త్రీలను నమ్మకూడదని నా అభిప్రాయం.

బాగుంది. ఏడుపుముఖం స్త్రీలనీ పురుషులనీ కూడా నమ్మకూడదని నా అభిప్రాయం. ఇద్దరూ జోరే.

ఎమ్. జె. జి, విశాఖ

ఇతరులపట్ల ఒక అభిప్రాయం, మీపట్ల వేరొక అభిప్రాయం కలిగి సమయానుకూలంగా సమాధానాలివ్వడం సాహిత్య యుద్ధాలంటే చెవికోసుకునే మీసంటి వారికి సరి కాదను కుంటాను. ఏమంటారు?

గుడ్డిగా కాకుండా కీలెరిగి వాత వేయడం తప్పేమిటి? నేర్పుగాని!

కె. బి. నగరం

... తమ భర్తల విషయంలో మాత్రం స్త్రీ సబలకాదు, అబలే అని చెప్పాలి. కాలం ఎంత మారినా స్త్రీ విషయం మారదా? ఏమంటారు?

నీదంతా అయోమయం అంటాను. కాలం మారినా ప్రకృతి మారదు కదా. భార్యాభర్తల విషయంలో అబలా సబలా కాదు తేల్చవలసినది—అన్యోన్యత ఉందా లేదా అన్నదే.

టి. వి. వి, కొండి మెడాం (విశాఖజిల్లా)

రామలక్ష్మిగారూ పూర్వపు నీతులను ప్రస్తుతము మనదేశంలో గోతులో వేసి మూసినట్లుందే.

అలా కనబడడంలేదు బాబూ, పిల్లలు పెద్దల మాటలు వింటూనే ఉన్నారు. పెద్దలు పరిస్థితుల దృష్ట్యా ప్రవర్తిస్తూనే ఉన్నారు. పరిస్థితులు కలికాలానికి తగినట్టుగానే ఉంది.

కె. జె. బి, కాజూరు

ఏమండీ అక్కయ్యగారూ గంటలను ఆపే మానవుడు కాలాన్ని ఆపలేడు ఎందుకని?

కీ యివ్వకపోతే ఆగిపోయే గంటలకీ, కాలచక్రాన్ని తిప్పే అదృశ్య హస్తాలకీ పోలిక లేదు దీదీ. మానవుడెప్పటికీ అంతటివాడు కాలేడు.

ఇందిర, గుంటూరు

ముఖేముఖే సరస్వతిలో మీ పరిచయం విన్నాం. మీలోని ఆత్మవిశ్వాసం మీ ప్రతి మాటలోనూ తొణికిసలాడింది. మీ నిశ్చితాభిప్రాయాన్ని ఖచ్చితంగా చెప్పారు. నిష్కల్మషంగా నవ్విన మీనవ్వు అసలు నేను మరిచిపోలేను. ఆలస్యంగానైనా నా అభినందనలు స్వీకరించండి.

అభినందనలలోని ఆత్మీయతకి ఆలస్యంతో పని లేదు సోదరీ—థ్యాంక్యూ.

సౌమ్య, పాలకొండ

నేను కొంచెం చెముడుతో బాధపడుతున్నాను సరధ్యాన్నంపల్ల, ముక్కులో గండ్రదగేళంవల్ల ఇది వచ్చిందని నా అభిప్రాయం. దీనివల్ల వచ్చిన ఇన్‌ఫీరియారిటీ భరించలేకుండా ఉన్నాను.

చెముడెందుకు వచ్చిందని విచారించడం తర్జనభర్జనలు ఎన్ని చేసుకున్నా లాభం ఉండదు. మంచి ఇ. ఎన్. టి నిపుణునితో సంప్రదించండి.

టి. ఎమ్, బరంపురం

వి. ము. ల బరంపురం ఎవరో రాస తెల్పుతారూ? అంతగా మీ అభిమానాన్ని చూరగొన్న వాళ్ళెవరో తెలుసుకోవాలని ఉందండీ. అసలు వాళ్ళకూ మీకు ఏం సంబంధం?

సోదరా మాధవా. రథం దిగు. వాళ్ళకూ నాకూ ఏం సంబంధమో ఎలా చెప్పగలను? మాటలు రాయిస్తా!

సి. ఎస్. ఎన్. పి, మద్రాసు

పరిస్థితుల చేతిలో మానవుడు కీలుబొమ్మగా మారి తల ఒగ్గుటకు కారణం?

పరిస్థితుల ప్రభావం!

సి హెచ్. ఎన్, కొత్తపాడు

అత్తగారు కొడుకుని ప్రేమగా చూస్తుంది. కాని కోడల్ని చూడదు ఎందుచేత?

ఎందుచేతనేమిటి చిట్టి తల్లీ, ఇన్నాళ్ళూ తన చెప్పుచేతలలో పెరిగిన కొడుకుని కాస్తా కోడలు బుట్టలో వేసుకుంటుంది కదూ. అందుకని.

ఎస్ జె, సికింద్రాబాదు

ఏమండీ మీవారు మరీ సెక్సీపాటలు రాస్తూంటారు కారణం?

కాలమహిమ! కాదు. కాదు సిట్యుయేషన్ ప్రభావం కాబోలు!



మీకు కావలసింది పాండ్స్ కోల్డ్ క్రీమ్ 7-రోజుల సౌందర్య సంస్కరణ!

మీరు నిర్మలమైన, మృదువైన, అందమైన వర్చస్సును త్వరగా అశిస్తారు-అంతేనా?
పాండ్స్ కోల్డ్ క్రీమ్ వీటిని కలిగిస్తుంది-ఏడే 7 రోజులలో!

ఇదే సంస్కరణ విధానము

ఏడు రోజులు ప్రతిరాత్రి పాండ్స్ కోల్డ్ క్రీమ్ రెండుసార్లు ముఖానికి రాసుకోండి. చర్మంమీద చేరిన మట్టిని పౌడరును తీసి వేయడానికి మొదటిసారి రాసి దూదితో తుడిచేయండి.

ఇక రెండోసారి రాసుకోవడం సౌందర్యానికి కిటుకు!

క్రీమ్ మళ్లా మరోసారి రాసుకోండి. ఇది చర్మంలో ప్రవేశించి, సబ్బునీరుకూడా ఏ మాత్రం శుభ్రపరచలేకుండా చర్మంలోకి చేరిపోయివున్న మట్టిని లాగేసి, చర్మాన్ని నిర్మలంగా మార్దవంగా వుంచుతుంది.

ఇక ఎనిమిదో రోజు చూచుకోండి. ఇదివరకు ఎప్పుడూ చూచి ఎరుగని ముఖవర్చస్సు. అతినిర్మలంగా, అతిమృదువుగా, అందాలు చిందుతూంటుంది.

ఇవ్వాళనుంచే ప్రతిరాత్రి పాండ్స్ కోల్డ్ క్రీమ్ రెండేసిసార్లు రాసుకోటం అలవాటు చేసుకోండి—అద్భుతమైన ముఖవర్చస్సు కలకాలం వుండాలని కోరరు మీరు?



చీస్‌బ్రో—పాండ్స్ ఇంక్.
(పరిమితి బాధ్యతతో యు.యస్.ఏలో స్థాపితమైనది)

పాండ్స్ కోల్డ్ క్రీమ్ - *ప్రపంచంలో ఎక్కువగా అమ్ముడుపోయే నిర్మలపరచే క్రీమ్*

P-5480



ఉన్నవ విజయలక్ష్మి

జ రి గి న క థ

కల్యాణి ఆ ఆఫీసులో కొత్తగా చేరింది. ఒకరోజు కళ్యాణి పుట్టుపూర్వోత్తరాలని మురళి పూర్తిగా వినకుండానే ఆమెనుంచి సెలవు తీసుకున్నాడు. తర్వాత మురళి కల్యాణిని పెళ్ళి చేసుకోడానికి సిద్ధమయ్యాడు. గోపాలరావు భార్య శాంత సంతాన నిరోధానికి ఏదో మింగి ప్రాణం మీదికి తెచ్చుకుంటుంది. కళ్యాణి మురళి సంసారయాత్ర ఒడిదుడుకులతో సాగుతుండగానే వారికి రమ జన్మించింది. కళ్యాణి మీద మురళికి అపోహ మాత్రం పోలేదు. చావు బ్రతుకుల్లోవున్న తల్లిని చూడ్డానికి అనుమతి ఇవ్వలేకపోయాడు మురళి. చివరికి ఆమె మరణవార్త వినవలసి వచ్చింది.

18

మూడు నాలుగు వారాలు గడిచిపోయాయి...

'లింగమూర్తిగారి అబ్బాయి పెళ్ళి.' శుభలేఖ కళ్యాణి చేతిలో పెడుతూ అన్నాడు మురళి.

'ఎప్పుడు?' కవరులోంచి కార్డు పైకి తీస్తూనే అడిగింది కళ్యాణి.

'ఈ నెల పదిహేనో తారీఖుని—కర్నూలులో.'—దగ్గరగా వచ్చి చేతులు అందించి చిన పాపని ఎత్తుకుని లోపలికి వెళ్తూ అన్నాడు మురళి.

'అహ—ఇరవైయ్యో తారీఖున—ఈ వూళ్ళో రిసెప్షన్ ఎరేంజ్ చేశారా—పబ్లిక్ గార్డెన్‌లో సరూబాగ్‌లో...' ఇన్విటేషన్ చదివి, ఆ సరూబాగ్ ఎక్కడా అని ఆలోచిస్తున్నట్లు మురళీ వంక చూసింది.

'వల్లభ్‌భాయి పటేల్ స్టాచ్యూ కెదురుగావున్న గేటులోంచి కాకుండా మరో గేటులోంచి లోపలికి వెళ్తే ఎడంవేపు వుంది చూడు...'

'ఆ. ఆ. దానికిదివరకు మరో పేరేదో వుండేదనుకుంటాను...'

'ఔను.' అన్నాడు మురళీ — కార్డు మరోసారి చదివి కవరులోపెట్టి టేబిలు మీద పెట్టేసింది కళ్యాణి.

రిసెప్షన్ రోజు వచ్చింది—

సాయంకాలం అయిదు గంటలకే పాపకి స్నానంచేయించి మంచి బట్టలువేసి తల దువ్వి పౌడరు అద్ది ముస్తాబు చేసింది కళ్యాణి. తనూ స్నానంచేసి తయారయే సరికి మురళీ కూడ తయారయాడు.

అద్దం ఎదురుగా నిలబడి చీర కుచ్చెళ్ళు సరిజేసుకుంటూ, ధర్మవరం సిల్కు చీర జరీ అంచు ముడతలు పడకుండా సర్దుకుంటున్న కళ్యాణి, 'ప్చ్. ఇవాళ పువ్వులే అమ్మరాలేదు వీధిలోకి.' అనుకుంది కాస్త పైకే—ఆ ప్రక్కనే నిలబడి టై కట్టుకుంటున్న మురళీ—

'అసలు మల్లెమొగ్గలింకా ముమ్మరంగా రావటంలేదుగా—అందులోనూ పెళ్ళిళ్ళ సీజను—పువ్వులన్నీ బజార్లోనే అమ్ముడయిపోతాయి. ఇంక వీధి వీధి తిరిగి అమ్మటానికేం మిగులుతాయి... బజార్లో దండలేమైనా దొరుకుతాయేమో, వెళ్ళేటప్పుడు తీసుకుందాంలే.' అన్నాడు.

'మన పెరట్లో వేసిన చెట్లు ఇంకా మొగ్గే తొడగలేదు.'

'ఎంత సంరక్షణ చేసినా కొన్ని చెట్లు అంతే...అయినా ఇదేం మన స్వంత ఇల్లా ఏమైనానా—అద్దె యింటికోసం ఇంత అవస్థ పడుతున్నావు.'

'బాగుందండీ — అద్దె ఇల్లయితే మాత్రం, మనం వున్నన్నాళ్ళు పరిసరాలు అందంగా ఆహ్లాదకరంగా వుండేలా చూసుకోవద్దా.' అంది కళ్యాణి.

ఆరు గంటలు దాటుతూంటే ఇంటికి

తాళం పెట్టి తాళం చెవి తీసుకుని ఇద్దరూ బయలుదేరారు.

దారిలో బజార్లో రిక్షా ఆపి పూల దండలు తీసుకుంటూ వుంటే—

"నాకూ?" అన్నట్టు జుట్టుమీద చెయ్యి పెట్టుకుని చూపించింది పాప.

'అరే—ఇది ఇలా పేచీ పెడుతుందని తెలిస్తే రిబ్బనయినా తెచ్చేదాన్ని' అంటూ హెయిర్ పిన్‌తో ఓ దండ ఎలాగో దాని తలలో ముడిచి తనూ పెట్టుకుంది కళ్యాణి.

పబ్లిక్ గార్డెన్స్ గేటు ముందు రిక్షా దిగి లోపలికి వెళ్తుంటే ఆ తోటకి రెండు వేపులా లెక్కలేనన్ని కార్లు రక రకాలవి రంగు రంగులవి పార్కు చేసి వున్నాయి.

'అబ్బ ఎన్ని కార్లో?' అంది కళ్యాణి.

'అవును. ఆయన చాలా రోజుల నించి ఇక్కడ వుంటున్నారు. కాకపోయినా మా కంపెనీ బ్రాంచి మేనేజరంటే మరి చాలా మంది పెద్ద పెద్ద వాళ్ళతో పరిచయం వుంటుంది.' అన్నాడు మురళి.

ఆ తోటకి ఎడం వైపుగా, తోటకంటె కొంచెం పల్లంగా వున్న విశాలమైన జాగా అంతా ఒత్తుగా పరచిన పచ్చికతో, అక్కడక్కడా ఒక పద్ధతిలో నాటిన పూల మొక్కలతో, ఆరాటప పార్టీలు అవీ ఇవ్వటానికి అనువుగా వుంటుంది. క్రిందికి దిగి అక్కడికి వెళ్ళటానికి మెట్లున్నాయి వాటి దగ్గర—

ఇవాళ ఆ మెట్లకి రెండు వేపులా, ఇంకా క్రింద పూల చెట్లకి బల్బులు పెట్టారు. అప్పుడే వెలిగిన ఆ రంగు రంగుల దీపాలతో వనమంతా మెరిసి పోతుంది. రంగు రంగుల పట్టుచీరలతో, రక రకాల ఫ్యాషన్లతో విలువైన ఆభరణాలతో......పార్టీకి వచ్చిన ఆడా మగా ఇంకా దర్జాగా మెరిసిపోతున్నారు

ఆ వెలుగులో ... మురళీ కళ్యాణీ పాపా మెట్లు దిగి క్రిందికి వచ్చారు.

అక్కడే ఎదురుగా నిలబడిన మూర్తిగారూ, భార్యా వచ్చినవాళ్ళందర్నీ పలకరించి ఆహ్వానిస్తున్నారు. వాళ్ళకి కొంచెం ప్రక్కగా వున్న స్టేజిమీద పుష్ప గుచ్ఛాలున్నాయి. మూర్తిగారి కూతురు పదిహేనేళ్ళ అమ్మాయి ఆయన ఆఖరి కొడుకు పన్నెండేళ్ళ అబ్బాయీ అక్కడ నిలబడి వచ్చినవాళ్ళకి తలోటి ఇస్తున్నారు. ఆ దగ్గరలోనే వేసిన సోఫాలో పెళ్ళికొడుకూ పెళ్ళికూతురూ మెడల నిండా పూలదండలతో కూర్చున్నారు.

వచ్చినవాళ్ళందర్నీ అంటే దగ్గరి బంధువులూ, ఆదివరకే ఆ అమ్మాయికి పరిచయంవున్న స్నేహితులూ తప్ప మిగిలిన వాళ్ళందర్నీ మూర్తిగారు స్వయంగా వెంటబెట్టుకుని వెళ్ళి కొడుకునీ కోడలినీ పరిచయం చేస్తున్నారు—

అలా పరిచయాలు అయిపోయాక



వాళ్ళకి శుభాకాంక్షలుచెప్పి తను తెచ్చిన ప్రెజంటేషన్ పేకెట్ ఆ ప్రక్కనున్న టేబిలుమీద పెట్టి మూర్తిగారు చూపిం చిన ఇంకెవరివెంటో ముందుకి సాగారు మురళీవాళ్ళు.

అప్పటికే చాలా టేబిల్సు నిండిపో యాయి. ఖాళీగావున్న టేబిలు దగ్గరికి వీళ్ళని తీసుకువెళ్ళి కూర్చోబెట్టి మళ్ళీ వెనక్కి వెళ్ళిపోయాడు ఆ పెద్దమనిషి.

హోటల్ రాజకమల్‌కి కేటరింగు ఇచ్చారు — ఓ టేబిలుచుట్టూ నాలుగు కుర్చీలువేసి నలుగురికి సరిపడే ప్లేట్లూ స్పూన్లూ టిఫినూ అన్నీ అమర్చిపెట్టి వున్నాయి.

పాపని ఒడిలో కూర్చోబెట్టుకుని కూర్చున్న కళ్యాణి ఎదురుగావున్న వాటి సంగతి వదిలేసి, ఆ పెళ్ళికొడుకు వేసు కున్న బుష్‌కలర్ సూటులో మురళీ ఎలా వుంటాడో వూహించుకుంటూ 'ఈసారి అలాంటి సూటు కుట్టించుకోమని చెప్పాలి ఆయనకి ...'అనుకుంటోంది.

'పెళ్ళికూతురు కట్టుకున్న సుబ్బు రంగు బెనారెస్ సిల్కుచీర చాలాబాగుంది. కళ్యాణికలాంటిది కొని ఇవ్వాలి.' అను కుంటున్న మురళీ, 'ఏమి టాలోచిస్తు న్నావు' అన్నాడు కళ్యాణితో. 'మీరూ

ఆచరణలో...

ఏదో ఆలోచిస్తున్నారు. చెప్పండి' అంది కళ్యాణి.

ఇద్దరూ ఒకరి ఆలోచన ఒకరు చెప్పు కుని నవ్వుకున్నారు.

'ఊఁ. కానీ — కుశం ఇలా ఊహా లలో విహరిస్తూంటే, పార్టీ ముగిసి అంతా వెళ్ళిపోతారు.' అన్నాడు మురళీ— పాపని ఖాళీగావున్న పక్కకుర్చీలో కూర్చో పెట్టింది కళ్యాణి.

ప్లేటులోంచి ఓ బిస్కెట్ సర్వ్ చేసుకోబోతున్న మురళీ కళ్యాణి 'హలో' అన్న పలకరింపువిని అదీ ఎవరో ఎవరినో అన్నట్లు కుతూహలంగా తలలు తిప్పి చూశాడు — ఆ పలకరించింది తమనే. ఆ వస్తున్నవాళ్ళు రమణమూర్తి, కామే శ్వరరావు, అవధాని, జగన్నాథం.

'మీరూ ఇప్పుడే వస్తున్నారా? మేమే ఆలశ్యం అయ్యాం అనుకున్నాం' అన్నాడు మురళీ ఏదో మాట్లాడకపోతే బాగుండదని.

'కళ్యాణిగారూ బాగున్నారా?' అంటూ కళ్యాణిని పలకరించి 'మీపాప బాగా పెద్దయిపోయినట్లుందే— ఏడాది దాటిందా' అని అడుగుతూ పాప బుగ్గలు రెండూ ఎర్రగా కందిపోయేలా నిమిరి తన ముద్దు తీర్చుకోబోయాడు కామేశ్వరరావు.

'ఏం ముద్దు బాబూ, పిల్లలు బాధతో విలవిల్లాడి పోయేలా చేస్తేకాని వీళ్ళ సరదా తీరదుకాబోలు' అని లోలోపలే విసుక్కుంది కళ్యాణి పైకి ఏమీ అనలేక.

'ఇంకా సంవత్సరం నిండలేదు—ఇంకో నెలకి వస్తుంది పుట్టినరోజు' అన్నాడు మురళీ కామేశ్వరరావు అడిగిన దానికి సమాధానంగా.

'హా అయితే బర్త్‌డేపార్టీ ఇవ్వాల్సిందే. లేకపోతే వూరుకోము— మీ పెళ్ళిభోజనం తరువాత మళ్ళీ ఇంతవరకూ మానోళ్ళు తియ్యబరచనే లేదు.' అన్నాడు రమణ మూర్తి.

మురళీ నవ్వి వూరుకున్నాడు.

అలా ఆ ఖబురూ ఈ ఖబురూ మాట్లాడుతూ ఖాళీగావున్న ఆ ప్రక్క టేబులు చుట్టూ సర్దుకున్నారు ఆ నలు గురూ.

స్వర్గానికి వెళ్ళినా సవతిపోరు తప్పలేదు అన్నట్లు ఇక్కడకూడ వీళ్ళు మాదగ్గరే తయారయ్యారు.' అనుకున్నాడు మురళీ.

కళ్యాణికూడ వాళ్ళని చూసిన దగ్గర నుంచీ ఉత్సాహం చచ్చిపోయిన దానిలా ముభావంగా వుండిపోయింది.


ఏవో పొడిపొడిగా మాట్లాడుకుంటూ మెల్లిగా ప్లేట్లు ఖాళీ చేస్తున్నారు. ప్రక్క టేబిలుదగ్గరనుంచి రమణమూర్తి వాళ్ళ మాటలుకూడా వినిపిస్తున్నాయి.

అలా వాళ్ళధోరణిలో వాళ్ళు వుండి పోయినా వాళ్ళంతా ఒక్క విషయం మాత్రం గమనించారు.

వాళ్ళటేబిలు ప్రక్కనుంచి అటూ ఇటూ వెళ్తున్నవారిలో చాలామంది ఆడా మగాకూడ కళ్యాణిమీద మంచి దృష్టి మరల్చకో లేనట్లూ, మళ్ళీ సభ్యతకి లోటు రాకుండానూ ఒక్కక్షణం అలా రెప్ప వాల్చకుండా కళ్యాణి వంక చూపి మరీ కదిలిపోతున్నారు.

మురళీ జాలీ మూడ్‌లోవుండగా అలాం టిది జరిగితే, 'అందమయిన వస్తువుని చూస్తే అందరికీ ఆరాధించ బుద్ధి వేస్తుందేమో,' అన్నట్లు చిలిపిగా కళ్యాణి వంక చూసి నవ్వేవాడు.

కాని, ఇప్పుడు ఇద్దరుకూడా చూసీ చూడనట్లు వుండిపోయారు.



ఇంతలో మబ్బురంగు సూటు, ఎరుపు రంగు టై కట్టుకుని ఎడమచేతో సిగరెట్టు టిన్ను విలాసంగా పట్టుకుని మరోచేతి రెండువేళ్ల మధ్య కాలుతున్న సిగరెట్టు పెట్టుకుని అటునించి వెళ్తున్న వ్యక్తి కళ్యాణిని అంతదూరం నుంచే చూసి అదొకలాంటి ఆసక్తితో అడుగు ముందుకు వేయలేనివాడిలా అక్కడే కొద్ది క్షణాలు నిలబడిపోయి ఆ తరువాత మెల్లిగా నడుచుకుంటూ ఓరగా కళ్యాణి వంకే చూస్తూ వెళ్ళటం మురళీ కంటపడింది. కాస్త దూరంగా వెళ్ళిపోయాక కూడ అతను మధ్యమధ్య వెనక్కి తిరిగి చూడటం మానలేదు. అది గమనించిన కళ్యాణికి ఒళ్ళంతా ముళ్ళతీగ రాసుకున్నట్లుగా అనిపించి, ఇబ్బందిగా తలవంచుకుని చెంచాతో ప్లేటులో మిక్స్చర్ కదుపుతూ కూర్చుంది.

'ఇప్పుడిలా వెళ్ళిన సూటువాలా ఎవరో తెలుసా?' అన్నాడు రమణమూర్తి.

'ఏలేవాడినే—అతన్ని గురించి తెలియని వారెవరుంటారయ్యా.' అన్నాడు కామేశ్వర్రావు.


'అదేమన్నమాట— అతన్నంత పరస్నా చూడనివాళ్ళు కొన్ని లక్షలమంది వుంటారీ వూళ్ళో,' అన్నాడు అవధాని.

'చూడనివాళ్ళు వుంటే వుండొచ్చు కాని, వినని వాళ్ళు చాలా అరుదు—కుబేరుడికే అప్పు పెట్టగలిగేటంతటి ఆస్తి అతని చేతులలోకి వచ్చాక క్రమంగా కర్పూరంలా హరించిపోతోందనీ, అతని డబ్బుతో బాగుపడుతున్న వాళ్ళు ముఖ్యంగా బార్ షాప్ వాళ్ళూ, ఒళ్ళు అమ్ముకుని బతికే ఆడవాళ్ళూ అనీ చాలా మందికి తెలుసు — ఏ చక్కని పిల్లని చూసినా పట్టుకోటం మోజు తీరేదాకా ఆమెతో గడపటం ... ఆ పిల్లకి కావలసిన నగలూ బట్టలూ ఒకటేమిటి! చివరికి కాలి జోళ్ళు దగ్గర నుంచి కొని ఇవ్వటం, పార్కులకీ సినిమాలకీ ఆ పిల్లని వెంటేసుకుని తిరగటం ఆ తరువాత దాన్ని వదిలేసి ఇంకో పిల్లని వెదుక్కోటం ఇది అందరూ ఎరిగిన విషయమే.' అన్నాడు కామేశ్వర్రావు.

'మొన్నొకనాడు సిల్కు బట్టలు కొందామని షాపులోకి వెళ్ళాను. అక్కడికి ఈ

రంగులరాట్నం

ఈగ



ఈగ అనంగానే మన ఇంటి ఈగ గుర్తుకొస్తుంది. నిజానికి చాలా జాతుల ఈగలున్నాయి. దోమలు కూడా ఒక విధంగా ఈగలే. పాశ్చాత్యులు ఈ రెండిటినీ, ఇంకా కొన్నిటిని 'ఫ్లైస్' అంటారు రాయలసీమలో దోమల్ని 'చీకటి ఈగలు' అనడం పరిపాటి.

ఇంటి ఈగ నిరపాయంగా కనబడినప్పటికీ దాని [అసంకల్పిత] ద్రోహం విపరీతం. అది సంచరించే పెంటకుప్పలు నుంచి అన్నిరకాల క్రిముల్ని మన ఆహారం మీదకి తీసికొని వస్తుంది. టైఫాయిడ్, కలరా, క్షయ లాంటి ఘోర క్రిముల్ని అది తీసికొని రాగల్దు.

దోమల్లాగా ఇతర ఈగలన్నిటికీ రెండే రెండు రెక్కలుంటాయి. అన్ని కీటకాలకీ సాధారణంగా రెండు జతలుంటాయి. మన ఇంటి ఈగ రక్తాన్ని పీల్చలేదు. పైగా మన పదార్థాన్ని ఏదీ తినలేదు. దాని నాలిక చివర సూక్ష్మనాళాలుంటాయి. మొదట ఉమ్మివేసి కరిగించి అప్పుడు లోపలికి ఈ నాళాల ద్వారా పీల్చుకొంటుంది.

కాని గుర్రం ఈగ ఒకటి ఉంది. ఈ జాతి ఈగ రక్తాన్ని ఘోరంగా పీల్చివేస్తుంది. గుర్రం పరిగెత్తినప్పుడు, దానికన్నా వేగంగా ఎగిరి అందుకొంటుంది. ఇది పశువుల్ని కూడా పట్టి పీడిస్తాయి. వాటి బెడదను తట్టుకోలేక ఈ జంతువులు పడే బాధ వర్ణనాతీతం.

దోపిడీ ఈగల అలవాట్లు ఘోరంగా ఉంటాయి. దాని కళ్ళు [సంయుక్త నేత్రాలు] చాలా పెద్దవి. ఎత్తైన స్థలం మీద కూర్చొని తలని తిప్పుతూ చుట్టూ చూస్తూ ఉంటుంది. ఏదైనా పురుగు కనబడితే ఎగిరి కాళ్ళతో [పొడవుగా ఉంటాయి] పట్టి మెడ మీద రంధ్రం చేసి రసాన్ని పీల్చి, డొలకని క్రిందకి పడవేస్తుంది.

ఈగలన్నీ, గ్రుడ్లను సాధారణంగా మలినంలో పెడతాయి. దాని నుంచి లార్వాలు [నిరూపశాబకాలు] చిన్నచిన్నవి వచ్చి, ఆహారం తిని ప్యూపా [కోశస్థ దశ]గా మారతాయి. దాని నుంచి అకస్మాత్తుగా ఈగలాగా బయటకు వస్తాయి. అందుకే మనకి 'పిల్ల ఈగలు' కనబడవు. 'బ్లో' ఈగలు అనే వాటి లార్వాలు చచ్చిన జంతు కళేబరాల్ని తింటాయి. అవి తినే వేగం విపరీతం కాబట్టి, సింహం కన్నా ఈగలే తొందరగా జంతు కళేబరాన్ని పూర్తి చేస్తాయి అంటారు. చచ్చిన జంతువుల్ని తినేయడం వల్ల (Scavengers) ఇవి మనకు ఉపయోగం కూడా.

ఒకానొక ఈగ తేనెటీగ లాగా ఉంటుంది. దాన్ని 'బీ' ఈగ అంటారు. ఏ కీటకానికీ సాధ్యంకాని సాలెపురుగుని ఇది సాధ్యం చేసుకొంది. ఈ సాలెపురుగుని 'విధవ సాలె పురుగు' అంటారు. భర్తని తినేసే జాతి ఇది. 'బీ' ఈగ ఈ సాలెపురుగు గుడ్లసంచి మీద దొంగతనంగా తన గుడ్లని పెడుతుంది దాని లార్వాలు దాని లోపలికి దూరి, సాలె పురుగు గుడ్లని తినేస్తాయి. 'బీ' ఈగే ఈ ఘోరమైన సాలెపురుగును అదుపులో ఉంచుతోంది అంటే అతిశయోక్తి కాదు.

రంగారావు ఈ కళ్యాణిగారి అక్కని పెంచి పెంచుకుని వచ్చాడు.' అన్నాడు రమణమూర్తి.

'ఏమిటీ, ఎవరూ, అసలావిడని నువ్వు గుర్తు ఎలా పట్టావు?' అన్నాడు జగన్నాథం.

'ఎలా గుర్తుపట్టాం ఏమిటి? కళ్యాణి గారికి ఆవిడకి చాలా దగ్గర పోలికలు వున్నాయి. అంతే కాదు ఫలానా కళ్యాణి తన చెల్లెలనీ, ఫలానా రావుగారు తన మరిది అని ఆవిడగారు అడిగిన వాళ్ళకీ అడగని వాళ్ళకీ కూడ చెప్పుకుని మురిసి పోతోంది.'

ఇంక వినలేను అన్నట్టు లేచి నిల బడింది కళ్యాణి. సరిగ్గా అప్పుడే మురళీ కూడ అదే మాట కళ్యాణిని అడగబోయి ఆమె లేవటం చూసి తనూ లేచాడు.

'ఐస్ క్రీం సార్.' అని బేరర్ వెనుక నుంచి అంటున్నా వినిపించుకోకుండా పాపని తీసుకుని గబగబ అడుగులు వేసు కుంటూ ముందుకు సాగిపోయాడు. మధ్యలో ఓ టేబిల్ దగ్గరవున్న కమలా ఆమె భర్తా వీళ్ళని చూసి మాట్లాడించ బోయారు కాని, 'అర్జెంటు పని వుంది.' అంటూ ముక్తసరిగా పలకరించి వాళ్ళని తప్పించుకుని ఎలాగో ఇంటికి వచ్చిపడ్డారు.

దారి పొడుగునా, తరువాత ఇంటికి వచ్చాక కూడ కళ్యాణిని ఒక్కటే సందేహం పట్టుకుని పీడిస్తోంది. 'వాళ్ళ మాటలు నాకు వినటానికి కటువుగా వుంటాయని నాకు బాధ కలిగిస్తాయని వాళ్ళకి అని పించదా?' అనుకుంది.

అది వాళ్ళకి తోచకపోవటమూ కాదు తెలియకపోవటమూ కాదు—అన్నీ తెలిసే అంటున్నారు—అదొక సరదా—

పిచ్చివాడు రోడ్డుమీద నడుస్తూంటే రాళ్ళు రువ్వి, అతన్ని గాయపరచటం బాధించటం పిల్లలకి సరదా.

మనిషిలో బలహీనత అనేది ఎక్కడైనా వుంటే గురిచూసి సూటిగా అక్కడ తగిలేలా ఈటెలలాంటి మాటలు విస రటం పెద్దలకి సరదా...జీవితంలో ఎక్కడైనా మచ్చ అనేది ఏర్పడితే దానిని మరుగు పరుచుకుని పదిమంది కంటా పడకుండా చేసుకోవాలని ఆ వ్యక్తి ఎంత తాపత్రయ పడతాడో. దాన్ని అంతగా బయటికిలాగి పదే పదే దాన్ని గురించి చర్చించి ఆ మనిషిని న్యూనత పరచటం కొందరికి సరదా...

అలాంటి సరదాకి గురిఅయిన కళ్యాణీ మురళీ ఇద్దరూ నిజంగా పిచ్చివాళ్ళు అయిపోయారు—

ఒకరు బాధతో పిచ్చివారయితే ఇంకొకరు కసితో. ఒకరిది దుఃఖమయితే ఇంకొకరిది ఆవేశం.

మర్నాడు ఆదివారం—

శలవురోజుకి వో ప్రత్యేకత వుంటుంది మనోకవ్వుడయితే—కాని ఇవాళ మాత్రం, ఆ భార్యాభర్తల మధ్య సామరస్యం లేని కాలంలో అన్నిరోజులూ ఎలా గడుస్తాయో అలాగే ఉదయం అంతా గడిచిపోయింది.


పదిగంటలకి ఏదో ఇంత తిని బట్టలు మార్చుకుని వీధిలోకి వెళ్ళిపోయాడు మురళీ.


ఎలాగో పనులన్నీ ముగించుకుని గదిలోకి వచ్చి కూర్చుంది కళ్యాణి— ఆమె మన స్సంతా ఎంతో వెలితిగా, లోకంలో ఏ వస్తువుకూడ ఆ వెలితిని పూడ్చగలిగే శక్తి లేదేమోనన్నంత శూన్యంగా అని పిస్తోంది—లోకంలోవున్న దురదృష్టం అంతా తన ఒక్కదాని నెత్తిమీద ఎక్కి కూర్చున్నదా అన్నంత నిరాశతో దుఃఖంతో ఆమె అంతరంగం విలవిల్లాడిపోతోంది—ఈ లోకంలో నాకు ఎవ్వరూ తోడులేరు, నేను ఏకాకిని అనే భావం ఆమెని నిలువునా కృంగదీస్తోంది—తన పరిస్థితికి తనే జాలి పడుతున్నట్టు పేలవంగా విరక్తంగా నవ్వుకుంది.

అంతలో ఆమె కళ్ళ ముందుకి యేవో సంఘటనలు మెదిలాయి— ఈ జీవితం భగవంతుడు ప్రసాదించిన అపురూపమైన వరం, ఈనాటి నా అదృష్టం ఎన్నో జన్మల పుణ్యఫలం— నా అంతటి అదృష్ట వంతులు ఈ లోకంలో చాలా అరుదుగా వుంటారు. అనే భావంతో మనస్సు పొంగి పోయి పరవశించిపోయిన సందర్భాలు గుర్తు వచ్చాయి—


మరోసారి విరాగినిలా వేదాంతిలా నవ్వు కుంది కళ్యాణి— 'ఏమిటి ఈ జీవితం? ఒకక్షణంలో సంతోషం, మరోక్షణంలో నిరాశ అంతలోనే మరేదో ఆనందం— వెలుగునీడలలాంటి ఈ అనుభూతులు నాతో ఎందుకిలా దోబూచులాడు తున్నాయి? ఈ బ్రతుకంతా ఇలాగే గడిచిపోవాలా? స్త్రీ జీవితానికే నిర్వచనమా ఇది?...' ఉలిక్కిపడింది కళ్యాణి — తన వూహలు ఆలోచనలు తప్పు దారిలో పడిపోతున్నాయని వెనక్కితగ్గింది.

కాదు అలా ఎన్నటికీకాదు. నాలాంటి దౌర్భాగ్యురాలితో స్త్రీ జాతి నంతటినీ పోల్చటం అన్యాయం, అవివేకం...అసలు నేను ఈ వివాహం చేసుకోటంలో పొరబాటు






మీ శరీరానికి 23 "ఆహారాలు" ముఖ్యము



పాలలో 9 ఉన్నాయి

కాంప్లాన్‌లో మొత్తం 23 ఉన్నాయి

(ప్రోటీన్, విటమిన్, ఖనిజాలతో కలిసి)



ఒక కప్పు కాంప్లాన్‌లో సంపూర్ణ, సంతులిత ఆహారము ఉంది. మీకు కావలసినంత చక్కెర, మీకు ఇష్టమైన ఇతర ఫ్లేవరింగ్ పదార్థము—కాఫీ, కోకో, వనిల్లా, కేసర్ మొదలైనవి—కలుపుకొని త్రాగండి. (అయితే, నారింజ లేక నిమ్మరసముతో మాత్రము త్రాగకూడదు.)

కాంప్లాన్ అవసరము ఎందు కంటే చూచుటకు సమృద్ధముగ ఉన్న ఆహారములలో కూడ ఒకటి లేక ఇంకా ఎక్కువ ముఖ్యమైన పదార్థములు లోపించవచ్చును. అతి శ్రేష్ఠమైన సహజాహారము, పాలు, కూడా లోపపూరణము చేయజాలదు. ఒక్క కాంప్లాన్‌లో మాత్రమే 23 ప్రాణాధారమైన 'ఆహార' పదార్థములు ఉన్నాయి.

పెరిగే పిల్లలకు, పనిలో ఉన్న పెద్దవారికి, గర్భిణి లేక పాలిచ్చు స్త్రీలకు, వయస్సు చెల్లినవారికి, ఆటగాళ్ళకు కాంప్లాన్ చాల అవసరము.

కాంప్లాన్‌లో ఉన్న 23 పోషక పదార్థములు. అవి మీకు ఏవిధంగా సహాయపడతాయి

ప్రోటీన్ జీవాణువులను తయారు చేయుటకు, మరమ్మతు చేయుటకు.

లిపిడ్స్ శక్తికి ఏకాగ్ర మూలము.

కార్బోహైడ్రేట్స్ శరీరము చురుకుగ పనిచేయు నిమిత్తము.

కాల్షియమ్ ఆరోగ్యమైన పళ్ళ, ఎముకల వృద్ధికి.

ఫాస్ఫరస్ శరీరములో ద్రవములకు, ఎముకలకు, పళ్ళకు అవసరము.

సోడియమ్ సహజ రక్త ప్రతిక్రియ నిర్వహించుటకు.

క్లోరైడ్ (సిఎల్ రూపములో) కండరములు, పనిచేయుటకు ముఖ్యముగా తిమురులను అరికట్టును.

పొటాషియమ్ దీని లోపమువలన మానసిక ఉదాసీనత, కండరముల బలహీనత కలుగుతుంది.

ఐయర్న్ (ఇనుము) ఆరోగ్యకరమైన రక్తము కొరకు.

అయొడిన్ థైరాయిడ్ గ్రంథులు సరిగా పనిచేయుటకు అవసరము. దీని లోపమువలన బరువుకు సంబంధించిన సమస్యలు కలుగుతాయి, గొంతుమీద పెద్దకాయ లేస్తుంది (గాయిటర్)

విటమిన్ ఎ కళ్ళకు, ఇంకా పెదవులనుండి గర్భము వరకుగల అవయవములను కప్పిన పొరలు, ఆరోగ్యంగ ఉంచుతుంది.

విటమిన్ బి1 పెరుగుదలకు, బలమైన నరములకు, బెరిబెరి రాకుండా అరికడుతుంది.

రిబోఫ్లావిన్ నోరు, నాలుక; కళ్ళు—ఈ అవయవములను ఆరోగ్యంగ ఉంచుతుంది.

నికోటినమైడ్ చర్మమును ఆరోగ్యంగ, కళకళలాడుతూ ఉంచుతుంది.

కాల్షియమ్ పాంటోథినేట్ నరములను, కండరములను ఆరోగ్యంగ బలంగా ఉంచుతాయి.

కోలిన్ కార్యము ఆరోగ్యంగ పనిచేయుటకు ఇది అవసరము.

పైరిడాక్సిన్ మీ కండరములను నడిపిస్తుంది.

విటమిన్ బి12 అనీమియా (రక్తపు లేమి)ను అరికడుతుంది.

ఫోలిక్ ఆసిడ్ క్రొత్త రక్తకణములను తయారు చేయుటలో ఉపయోగపడుతుంది.

విటమిన్ సి శరీరములో రోగసంక్రమణను అరికట్టు శక్తిని పెంపొందిస్తుంది. స్కర్వి (అనగ రక్తవ్యాధి)ని అరికడుతుంది.

విటమిన్ డి బలమైన ఎముకలకు, పళ్ళకు.

విటమిన్ ఇ జనన సంబంధ కార్యములకు.

విటమిన్ కె సామాన్యంగా గడ్డలు కట్టుటకు తోడ్పడుతుంది.

ట్రేస్ ఎలిమెంట్స్ శరీరము విటమినులను గ్రహించుటకు, గ్రంథులు ఆరోగ్యంగ పనిచేయుటకు ఇవి ముఖ్యము.

గ్లాక్సో

రిసెర్చి యొక్క

ప్రపంచ-వ్యాప్త ఉత్పత్తి.



కాంప్లాన్® — అనగా సంపూర్ణ ఆహారము

ఆహార లోపములనుండి మిమ్ములను కాపాడుతుంది.

కాదా? దాలాగే ఆరంటి అనుభవానికి ప్రయాణానికి అడుగు ముందుకేసేసినవారు— బాలుగాపోతే ప్రవాహానికి ఎదురీదినవారు— ఇలాగే అడుగడుగునా పరీక్షలకి తట్టు కుంటూ కంటకావృతమైన జీవితం గడ పాలా? వారి జీవితం అంతా భయంకరమైన అనుభవాల పుట్టగా తయారవుతుందా...'

ఆలోచనలలోపడి కొట్టుకుంటూ కొమ్ము గమనించలేదు. మురళి ఇంటికి తిరిగిరావటంతో తలుపు తీసి కొమ్ము చూసింది. మధ్యాహ్నం రెండు గంట అయింది—

పాపకి పాలుపట్టి, తనుకీ టిఫీను తయారుచేసే ప్రయత్నంలోపడింది కళ్యాణి.

సాయంకాలం నాలుగవుతోంటే మురళి నిద్రలేచాడు. ఇద్దరూ మౌనంగానే టిఫిన్ కాఫీ ముగించారు.

ఆ తరువాత మురళి స్నానం చేసి బట్టలువేసుకుని 'నా ఫ్రెండూ నేనూ సినిమాకి వెళ్తున్నాం.' అని చెప్పి వెళ్ళి పోయాడు—తను పెళ్ళి జరిగిన తరువాత ఈ రెండు సంవత్సరాలలో మురళి తనని విడిచి సినిమాకివెళ్ళిన సందర్భం ఇదే— ఆ ఆలోచన, ఆ నిజం కళ్యాణికి ఒక్కసారి ఏలాగో అనిపించినా, ఎలాగో సరిపెట్టు కుని పాపకి స్నానం చేయించటానికి బాత్ రూంలోకి తీసుకువెళ్ళింది...

రాత్రి ఎనిమిదిగంటలు దాటింది—ఇంటి ముందు రిక్షాదిగి యథాలాపంగానే తలతిప్పి చూశాడు. చిక్కటిచీకటి పరుచుకునివుంది—

అచిరకాలలో...

ఆ వీధిలో ఆ కాంపౌండులో ఆ రెండన్నుల చిన్నమేడ చిక్కచిక్కమంటూ నిలబడి వున్నట్టుగావుంది— ఇల్లంతా యింతచీకటి గుయ్యారంలా వుందేమిటి అందరూ ఏమై పోయారు అనుకున్నాడు మురళి— మళ్ళి అంతలోనే గుర్తు వచ్చిందతనికి ఆ మేడలో వుంటూండే దేశ్‌పాండే మెహతా కుటుంబాలు రెండూ పదిరోజులక్రిందటే వాళ్ళవాళ్ళ స్వగ్రామాలకి వెళ్ళారు. నెల రోజులలో తిరిగి వస్తామనీ తమ యింటిని కూడ కాస్త కనిపెట్టి చూస్తూండమనీ అప్పజెప్పి వెళ్ళారు—మరయితే కళ్యాణి, ఆపైన గోపాలరావు పిల్లలూ అంతా ఎక్కడికి వెళ్ళినట్టు యింట్లో లైటయినా లేకుండా—అతని ఆలోచనలకి అనుమానాలకి సమాధానం చెప్పినట్టుగా ఎదురింటి కిటికీలోంచి కొవ్వువత్తి వెలుగుతూ కనిపించింది.

'సరే—నాకు బొత్తిగా మతిపోతోంది— ఇందాకటినుండి వీధిదీపాలు కూడ లేవుగా' అనుకున్నాడు—మురళి యిచ్చిన రూపాయి నోటులో తన కిరాయిపోను మిగిలిన చిల్లర రిక్షాదీపం వెలుగులో జాగ్రత్తగా లెక్క పెట్టి అప్పటికి తెమిలి మురళి చేతిలో పోశాడు రిక్షా అబ్బి.

చిల్లరడబ్బులు జేబులో వేసుకుంటూ గేటు తెరుచుకుని లోపలికి రాబోయాడు —హఠాత్తుగా అతని కళ్ళకేదో అప్రియ మైనదేదో కనిపించినట్టు కళ్ళు మిరుమిట్లు గొలిపి పోయాయి. ఒళ్ళంతా జలదరించినట్టు అయింది — ఏమిటది ? నిజమేనా ? నాకళ్ళు నన్ను మోసం చెయ్యటంలేదు కదా—మా యింటి తలుపులు తెరుచుకుని ఒకమనిషి బయటికి రావటం ఏమిటది ? అతను అలా సందిగ్ధంలో వుండగానే కరెంటు వచ్చింది ఒక్కసారిగా లైట్లన్నీ వెలిగాయి. ఆ వెలుగులో గబగబ అడు గులు వేసుకుంటు మేడమెట్లవేపు నడిచి అతరువాత మెట్లమీదుగా పైకి వెళ్ళిన వ్యక్తిని మురళి గుర్తుపట్టాడు. అతను గోపాలరావు.


'గోపాలరావు,' లోలోపలే అతనిపేరు వుచ్ఛరించు కున్నాడు మురళి. 'ఈవేళప్పుడు ఇతను మాయింటికి ఎందుకు వచ్చినట్టు?' మురళిలో అనుమానం తల ఎత్తింది. అర్థ మయింది అన్నట్టుగా తల వంకించాడు; గబగబ అడుగులు వేసుకుంటూ లోపలికి వెళ్ళి వీధితలుపు మళ్ళీ గడియపెట్టాడు. —సరిగ్గా అప్పుడే లోపలనుండి వీధి గదిలోకి వచ్చిన కళ్యాణి ఆ సమయంలో అక్కడ భర్తని చూసి తెల్లబోయి 'వచ్చారా?' అంది వెలకరింపుగా 'ఏం? ఇప్పుడిప్పుడే రాకూడదనుకున్నావా ?'

అతని కంఠస్వరం అతని ఆకారం కళ్యాణి కేమిటో భీతిగొలుపుతున్నాయి. అతనికళ్ళలో ఎర్రజీరలు కరడుకట్టి వున్నాయి—ముఖం జేవురించి వుంది— పిడికిళ్ళు బిగుసుకుని వున్నాయి. ఆ పాద మస్తకం నావిధమైన ఆవేశంతో విలాంటి దారుణకృత్యం అయినా చెయ్యటానికి వెనుకాడని రాక్షస ప్రవృత్తితో వూగి పోతోంది.

'ఏం జరిగింది—సినిమాకి వెళ్ళాను అని చెప్పి వెళ్ళిన మనిషి ఇంకా సినిమా విడిచేవేళ కాకుండా ఎందుకు వచ్చేసి నట్టు—అసలు సినిమాకి వెళ్ళలేదా— అయినా ఇలా వున్నారేమిటి ?' అనుకుం టోంది కళ్యాణి గుండెలు దడదడ లాడు తూండగా.

'ఇప్పుడు మన యింట్లోంచి వెళ్ళిన వాడెవడు.' మురళి కళ్ళు నిప్పులు కురి పిస్తుంటే గొంతు పిడుగులు గర్జిస్తు న్నాయి.

అసలే భయం భయంగా నిలబడిపోయిన



కళ్యాణి వెంటనే ఆ ప్రశ్నని అర్థం చేసుకోలేని దానిలా అప్రయత్నంగానే 'ఇప్పుడా!' అంది.

'ఆ—ఇప్పుడే — ఇంతకు ముందే— అంటే నేను వచ్చేముందే.' హఠాత్తుగా కళ్యాణి జబ్బ అంది పుచ్చుకుని, 'చెప్పు' అన్నాడు.

'అదా—ఆయన— మన గోపాలరావు గారు.' అంది బెదిరిన లేడిలా చూస్తూ.

'హు—మన, గోపాలరావుగారు—ఎందు కొచ్చారు.'

'వాళ్ళ బాబుకి జ్వరంగా వుందిట— మందుకోసం వచ్చారు.'

'వాడే ఎందుకు రావాలి? పిల్లల నెవరి నైనా పంపించకపోయాడా ?'

'వాళ్ళ పిల్లలంతా ఒక్క చంటివాడు తప్ప మిగిలిన వాళ్ళంతా సినీమాకి వెళ్ళారుట—సాయంత్రందాకా ఆడుకున్న బాబుకి అప్పటికప్పుడు జ్వరం వచ్చిందిట. అదీ బాగా ఎక్కువగా వుందిట—మన పాప కోసం అని ఎప్పుడూ ఏవో మందులు కొని యింట్లో వుంచుతాం కదా అని ఏమైనా వుంటే ఇమ్మని అడగటానికి వచ్చాడు...'

కళ్యాణి చెంప చెళ్ళుమంది.

'అలాంటి కట్టు కథలు చెప్పి నమ్మించలేవు నన్ను. నేను సినీమాకి వెడతానని చెప్పాను— మీకు అడ్డు లేకుండా వాడూ పెద్ద పిల్లలందర్నీ సినీమాకి పంపించాడు. చంటి వెధవ దేముంది చీకటి పడగానే నాలుగు మెతుకులు తిని నిద్రపోతాడు... టిక్కెట్టు దొరక్క నేను త్వరగా ఇంటికి రావటంవల్ల నా కంట పడ్డారు...'

'ఏమిటి మీరంటున్నది.' అప్పటిదాకా భయంతో దుఃఖంతో బిగుసుకుపోయిన కళ్యాణి ఒక్కసారి ఒంట్లో శక్తినంతటినీ కూడగట్టుకుని కాస్త పెద్ద గొంతుతో అంది నిలదీస్తున్నట్టే.

'నీ అరుపులకి నేను బెదిరిపోతానను కున్నావా...ఇంకా ఎన్నాళ్ళు కప్పుదామను కున్నావు ?' మురళి గొంతులో కోపంతో పాటు వ్యంగ్యం ధ్వనించింది.

'మీ కళ్ళు కప్పానా? నన్నూ బావగారిని గురించి ఇంత నీచంగా వూహించటానికి మీ మనస్సెలా ఒప్పింది...వాళ్ళ పిల్లలు సినీమాకి వెళ్ళిన సంగతి కూడ నాకు తెలియదు—ఎనిమిది గంటలవేళ ఆయన వచ్చి చెప్పి పిల్లవాడికి మందేదయినా ఇమ్మన్నాడు. అసలు మీరు ఇంట్లో వున్నా రనే అనుకున్నారుట—మీరు లేరనీ, మందు ఇస్తాను కూర్చోమనీ చెప్పాను. కొవ్వు వత్తి వెలుగులో ఆ అలమారులో మందులు నేను వెతుకుతూంటే గాలికి అది ఆరిపోతుందని వీధి తలుపులు కొంచెం దగ్గరగా వేశాను. మందు కనిపించింది. అది తీసుకుని హడావిడిగా వెళ్ళిపోయాడు

పైన బాబు పక్కనే వున్నాడని...పిల్ల వాడికి మందు కావాలని వచ్చిన మనిషికి అది ఇవ్వకుండా ఎలా వుండగలను ? ఈ మాత్రం సహాయం ఒకరికొకరు చేసుకో లేకపోతే ఎలా—ఆయన మన యింటికి వచ్చినందుకే మమ్మల్ని అనుమానిస్తారా.' కళ్యాణి ఆడపులిలా ఆగ్రహంతో వూగి పోతోంది.

'అన్నింటికి తెగించివదానివి కనకనే ఎదురుతిరిగి మొగుణ్ని ఇన్ని మాటలు అనగలుగుతున్నావు. నీలో నిజంగా ఏపాపమూ లేకపోతే ఇలాంటి అపవాదు వచ్చిందేమిటా అని దుఃఖంతో కుమిలిపోయేదానివి— ఇలాంటి అభాండాలు వెయ్యటం న్యాయం కాదు అంటూ నా కాళ్లకి చుట్టుకొని గిల గిల్లాడిపోయేదానివి — అంతే కాని, ఇంత ధైర్యంగా ఇన్ని కల్లబొల్లి కబుర్లు చెప్పి నన్నే ఎదురు ప్రశ్నిస్తూ కూర్చోవు—సరే—ఏదయినా నా మంచికే వచ్చింది—ఈ రెండేళ్లు నేను మానసికంగా అనుభవించిన నరకానికి ఈనాడు విముక్తి కలిగింది — ఇది నీకూ సంతోషంగానే వుంటుంది. వస్తా.' అంటూనే గబ గబ లోపలికి వెళ్లి బీరువా తెరచి నాలుగు జతల బట్టలూ కొంత డబ్బు, బ్యాంకి చెక్కుబుక్కూ అన్నీ చిన్న సూటుకేసులో సర్దుకుని ఇవతలకి వచ్చాడు.

'ఈ రెండేళ్లూ ఎన్నో సందర్భాలలో ఎన్నో విధాల నిన్ను అనుమానించటానికి ఆస్కారం వచ్చినా నేనే భ్రమ పడుతున్నా నేమోనని నన్ను నేనే మందలించుకుని పశ్చాత్తాపపడి నీ ముందు నా బలహీనత వెల్లడించుకుంటూండేవాడిని—అంతే కాని నువ్వు నటనలో ఆరితేరిన దానవని నేను గ్రహించలేకపోయాను.'

'నటించానా నేను?' నిర్ఘాంతపోయింది కళ్యాణి.

'నువ్వు ఆనాడు చెప్పావే గుండెలలో కోలాహలం మండిపోతున్నా మోహంలో అమృతంలాంటి చిరునవ్వు నింపుకుని మీ వాళ్లముందు నటించానని ... అలాంటి నటనతోనే నా కళ్లూ కప్పావు ఇన్నాళ్లూ.'

'నా మాట కొంచెం వినండి.'

'అఖర్లేదు. ఇంక నీ మాటలతోనూ కల్లబొల్లి ఏడ్పులతోనూ నన్ను నమ్మించ లేవు.' అంటూ తలుపులు తెరుచుకుని వెళ్లిపోయాడు.

కళ్యాణి ప్రాన్పడిపోయింది — అంతా ఏదో ఇంద్రజాలం జరిగినట్లుగా వుంది. అప్పు మురళీ రావటం తనని అనరాని మాటలనటం, తిరిగి వెళ్లిపోవటం అంతా నిజంగా జరిగింది అని నమ్మశక్యం కావటంలేదు. అలా ఎంతసేపో ఆలోచిస్తూ చివరికి, ఆ రాత్రి జరిగిందంతా ఒక్కొక్కటే గుర్తు చేసుకుంటూంటే హఠాత్తుగా తనలో శక్తి అంతా నీరయిపోయి నట్లు అలా నిలబడటానికి కూడ సత్తువ లేనట్లు అక్కడే గోడవార కూలబడి పోయింది. 'ఇంక నీకూ నాకూ ఎలాంటి సంబంధమూ లేదు.' అన్న మురళీ మాటలే చెవుల్లో గింగురుమంటూంటే రెండు చేతుల్లో మొహం దాచుకుని వెక్కి వెక్కి ఏడుస్తూ వుండిపోయింది. అలా ఎంతసేపు గడిచిందో గుర్తు లేదు కాని గదిలో పడుకున్న పాప లేచి ఏడుస్తున్న ఏడుపు వినిపించి—

'వస్తున్నా తల్లీ వస్తున్నా. ఏడవకు.' అంటూ ఒక్క వుదుటున లేచింది— ఎదురుగా బార్లా తెరిచివున్న తలుపులు చూసి ఒక్కసారి భయపడిపోయి గబుక్కున వాటిని మూసి గడియపెట్టి పాప దగ్గరికి వచ్చింది. (ఇంకా వుంది)



కొత్తరకం స్విమ్‌స్యూట్‌లో మిస్ రాచెల్ [నాఫెన్]

వారఫలం

20-11-1970 శుక్రవారం మొదలు 26-11-1970 గురువారం వరకు

మేషం : వృత్తితో ఆదాయం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందకపోవడం వలన యిబ్బంది కలుగుతుంది. పోటి వారితో వాద ప్రతి వాదాలు తగవు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృషభం : మీ మంచితనమే మీకు కొన్ని వ్యవహారాల్లో యిబ్బందిని కలిగిస్తుంది. పోటి వారిలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు—బంధు మిత్రులను కల్సుకొంటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిధునం : వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. పుణ్య కార్యాలు చేస్తారు.

కర్కాటకం : భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

సింహం : వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. పోటివారిలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. నూతన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాలు విషయంలో అభివృద్ధిని సాధించగలదు.

కన్య : కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన శ్రమ కలుగుతుంది. వ్యతిరేకమైన వార్తలను వింటారు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. బంధు మిత్రులను కల్సుకొంటారు.

తుల : వృత్తిలో మీ ఆలోచనలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

వృశ్చికం : వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు—దైవ కార్యాలు నెరవేరతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

ధనుస్సు : అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది.

స్త్రీలకు — సంతోషకరమైన వార్తలను వింటారు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మకరం : కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. ఆందోళనకు గురి కాగలరు. వారం మధ్యలో వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు— అధిక వ్యయం జరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం : ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరగలదు. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. వారం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వృత్తిలో శ్రమ కలుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

మీనం : వృత్తిలో శ్రమవిూద అనుకూలత లభిస్తుంది. పోటివారితో వాద ప్రతివాదాలు తగవు. దైవకార్యాలు నెరవేరతాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. వ్యాపారంలో ప్రయోజనంకల సంభాషణలను జరుపగలరు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

—మహేష్



లిప్టన్

హిమాలయన్ గోల్డెన్ డస్ట్

ఎందుచేతనంటే, లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ సామాన్యమైన టీ కాదు. ప్రపంచ ప్రేమికులని మురిపించే నాణ్యతలు అందులో సమృద్ధిగా ఉన్నాయి.

సరియైన చిక్కదనం. ప్రత్యేకమైన రుచితో కూడిన మేలైన వాసనయు, అంతేగాదు. ప్రతి కొల్లుమునుండి ఎన్నో కప్పుల టీ లభిస్తుంది. సేవించుటకు అయ్యేది కూడా చాలా సంతోషదాయకము.

అందుకే ప్రజల అభిమానమును పొందినది. లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ.

లిప్టన్స్ అంటె మంచి టీ

కొత్తతార విజయ



నటిగా రాణించేందుకు అందమూ, ఆకర్షణా మాత్రమే చాలవు. వాటికి తోడు అభినయం. వాచికం కూడా బాగుండాలి. అప్పుడే పరిశ్రమలోను, ప్రేక్షకుల లోను పదికాలాలపాటు చక్కని నటిగా నిలదొక్కుకో గలుగుతుందన్నది, కొత్త నటి విజయ విషయంలో నిజమయింది రామవిజేతా ఫిలింస్‌వారి 'తల్లితండ్రులు' చిత్రం అలాగని విజయపట్ల రుజూ చేసింది.

'తల్లితండ్రులు' చిత్రంలో ఈ అమ్మాయి శోభన్‌బాబు పక్కన కథానాయికగా నటించి తొలి చిత్రంలోనే నటిగా చక్కని పేరు తెచ్చుకున్నది. ఆమె లోని ప్రతిభను గుర్తించి కన్నడ, మళయాళ చిత్ర నిర్మాతలు తమ చిత్రాల లోకి తీసుకున్నారు. ఇప్పుడు విజయ ఒక కన్నడ చిత్రంలోను, ఒక మళయాళ చిత్రంలోను నటిస్తున్నది.

సహజమయిన అందచందాలు

ఫిబ్రవరి 8 వ తేదిన కర్నూలులో జన్మించిన విజయ స్వస్థలం కడప. ఇప్పుడీ అమ్మాయికి పదిహేనోఏడు నడుస్తున్నది. మెట్రిక్యులేషన్ పరీక్షకు కడుతూ, సినిమాలలో నటిస్తున్న ఈ అమ్మాయికి సహజమయిన అందచందాలు వరప్రసాదాలు. పరువంలోకి అడుగు పెట్టిన వయసులో, ఆకర్షణ కలిగించే అంగసౌష్టవంతో, పసిడికాంతులీనే శరీర ఛాయతో, అందమైన పెద్దకళ్లతో— చూపరులను ఇట్టే ఆకట్టుకోగల ఆకర్షణశక్తి కుమారి విజయలో ఉంది.

చిన్నప్పట్నుంచీ సినిమాలలో నటించాలనే కుతూహలం ఈమెలో పాదుకొన్నది. చిన్ననాటి మనసులోని ఆ కోరిక వయసుతోపాటు ఎదుగుతూ వచ్చింది. ఆ పట్టుదల, కృషీ ఆమెను సినిమా తారను చేశాయి. నటనలోనే కాదు, నాట్యంలో కూడా విజయకు మంచి ప్రవేశం ఉన్నది. శ్రీ వెంపటి చినసత్యం వద్ద కూచిపూడి నాట్యం, నాట్యాచార్య శ్రీ ఎం. ఎస్. [illegible]దగ్గర భరత నాట్యం, ఓరియంటల్ నృత్యాలు నేర్చుకున్నది.

స్నేహశీలి, సంస్కారి

స్నేహశీలి, సంస్కారి అయిన కుమారి విజయకు హిందీ, తమిళ భాషలు కూడా ధారాళంగా వచ్చును. తీరిక వేళల్లో నృత్యాలు ప్రాక్టీస్ చేయటం, పుస్తకాలు చదువుకోవటం, రింగ్‌టెన్నిస్, క్రోకెట్ ఆడటం ఈమె సరదాలు.

'సాత్వికమైన పాత్రలు, శాంత స్వభావంగల పాత్రలు ధరించటమంటే నాకు ఎంతో యిష్టం. ఎటువంటి పాత్రనయినా నా శక్తి మేరకు కృషిచేసి ఆ పాత్రలో రాణించడానికి కృషి చేస్తాను' అంటుంది విజయ.

ఉత్సాహంతో ముందుకి వస్తున్న ఇటు వంటి కొత్త తారల్ని ప్రోత్సహించడం నిర్మాతల కర్తవ్యం.

— మోహన్ కుమార్

అస్వతంత్రుడైన మానవుడు తన సుఖజీవనానికి అవసరమైన వాటిని అన్నింటినీ స్వయంగా సంపాదించుకోలేడు. ఇతరులమీద ఆధారపడి ఉండవలసే ఉంటుంది. అలా—ఆధారపడేటప్పుడు—'వారివల్ల పని జరుగుతుందా? జరగదా?' అని ప్రతీ విషయంలోనూ సందేహపడుతూ ఉండకూడదు. ఆ పని వాళ్ళవల్ల జరుగుతుందనే గట్టి నమ్మకం ఉండాలి. అయితే—నమ్మదగినవారెవరు? నమ్మదగనివారెవరు?— అనే ప్రశ్నకు కూడా అవకాశం లేకపోలేదు.

ఈ విషయంలో మానవుల అవస్థ పక్షులకంటెనూ కూడా దయనీయమైనదే!

ఒక పక్షి ఎక్కడినుంచో వచ్చి ఒక చెట్టుచివర — ఒక కొమ్మమీద వాలిందని అనుకుందాం. ఆ కొమ్మ కదులుతూనే ఉంటుంది. కొమ్మ అయితే కదలకపోవచ్చు. కొమ్మ మిక్కిలి సన్నగా ఉండడంవల్ల ఏమాత్రం బరువుకయినా కదులుతూ వుండడం స్వభావం! అలా కదులుతూ ఉన్నప్పటికీ, దానిమీద వాలి ఉన్న పక్షికి — తాను పడిపోతానేమో అనే భయం ఏమాత్రమూ ఉండదు, అది నిర్విచారంగానే ఉంటుంది. కారణం? అది తన రెక్కలను నమ్ముకొని వుండడమే! ఒకవేళ ఆ కొమ్మ విరిగిపోయినా— దానికి అపాయం లేదు ఆ పక్షి క్రిందపడిపో నక్కరలేదు. అది ఏమాత్రమూ శ్రమపడకుండానే ఎగిరి మరొకచోటకు వెళ్ళిపోగలదు. దానికి ఆత్మవిశ్వాసం ఉన్నది అదే దానికి నిర్భయత్వాన్నీ, నిర్విచారాన్నీ కలిగిస్తుంది.

మనుష్యుడి సంగతి అట్టిది కాదు.



ఎవరిని నమ్ముకోవాలి?

బులుసు వేంకటరమణయ్య


ఇతరులను నమ్ముకోకుండా ఆత్మశక్తి మీదనే ఆధారపడి ఉండడం అతనికి సాధ్యంకాదు. భగవంతుని లీలల్లోనిదిన్నీ, మాయారూపమయినదిన్నీ అయిన యీ ప్రపంచంలో— శక్తిహీనుడయిన మానవుడు 'అంధేనైవనీయమానా యథాంధాః' అనే సామెత చొప్పున శక్తిహీనుడైన మరొక మానవుణ్ణి విశ్వసించడం సముచితమైంది కాదు. మానవులకు ప్రధానలక్ష్యం దుఃఖపూరితమైన యీ సంసారంనుంచి తరించడం! దానికి విశ్వసనీయుడైనవాడు భగవంతుడే తప్ప మరొకడు లేడు. సంసార తరణం మాత్రమే కాదు. ధర్మాన్ని అతిక్రమించకుండా తాను సంకల్పించిన ఏకార్యం నెరవేరవాలి అయినా భగవంతుణ్ణే నమ్ముకోవాలి. అలా నమ్ముకుంటే తప్పక కృతార్థత కలుగుతుంది

"అనన్యాశ్చింతయంతో మాం
యే జనాః పర్యుపాసతే.
తేషాం నిత్యాభియుక్తానాం
యోగక్షేమం వహామ్యహమ్"

అని—అర్జునుడికి తత్త్వోపదేశం చేస్తూఉన్న సందర్భంలో భగవానుడు తెలియజేశాడు.

ఇతరమైన ఆలోచన ఏదీ లేకుండా నన్నే చింతిస్తూ నన్నే ఉపాసనచేస్తూ ఉంటారో, వాళ్ళకు నేను యోగక్షేమాలను కలుగజేస్తూ ఉంటాను — అని దీని అభిప్రాయం.

విశ్వసించదగినవాడు సర్వాతిశాయి శక్తిగల భగవంతుడే! ●





స్త్రీ ఎందుకు సాధిస్తుంది?

జాన్ కోర్ట్ వివాహజీవితం హాయిగానే నడుస్తోంది కాని ఆయన ఒక చాలా పాత సమస్య నొకదానిని పరిశీలించి చూసి ఈ వ్యాసం రాశారు. సమస్య ఏమిటి? భార్యల సాధింపు! ఆయన మొగవాడే అయినా ఆడవారి వయిపు వాదాలని మరిచిపోవటం లేదు. ఎలా మరిచిపోతారు. వాళ్లు అంత తరుచుగా (ట) చెప్తూనే ఉంటేను......

కొంతకాలంక్రిందట ఒక ఫ్రెంచి వ్యక్తి వెర్సయిల్స్‌లోని తన యింట్లో భోజనం చేస్తున్నప్పుడు — అతని భార్య తననెప్పుడూ బయటకు తీసుకు వెళ్ళటంలేదని సాధింపు మొదలుపెట్టింది. అక్కడితో అలా వదిలేస్తే బాగానే వుండేది. కిటికీగుండా వీధిలోకి కూడా అరవడం ప్రారంభించింది అందరికీ వినపడేలా... అతను పైకి లేచి భార్య వెనకాలే వెళ్ళి, ఆమె రెండుకాళ్ళూ పట్టుకుని పైకెత్తి గిరాగిరా తిప్పుతూ 'మళ్ళీ [illegible] వెళ్ళి అనుభవించు' అంటూ అరిచాడు. తర్వాత మామూలుగ కూర్చుని భోజనం పూర్తి చేశాడు. అటు పిమ్మట అతన్ని అరెస్టు చేశారు, మానవవధ నేరానికి అయిదేళ్ళ శిక్ష విధించారు.

విషాదాంతమైన వివాహాల్లో ఇదొక సత్యకమైన కేసుగా పరిగణించబడింది. కాని, సాధింపు బయటపడనే లేదు. డబ్బు, [illegible], పిల్లలు మూడోపార్టీ (బంధువులు) దాన్ని బయటకురానివ్వలేదు. సాధింపు వల్లగాని, ఏకీభావం లేకుండటం వల్లనని గాని వారు తేల్చి చెప్పలేదు. స్త్రీ — శారీరకంగా పురుషునికన్న తక్కువశక్తి కలిగి వున్నప్పటికీ, అంత శక్తివంతుడైనా పురుషుణ్ణి — సాధించే నాలికను కలిగి వున్నదని జీవితంమీది విరక్తితోనే ఒకరు చెప్పారు.

"...చచ్చినా మళ్లీ చేసుకోను"

వివాహవ్యవస్థ సంసారాల సంఘసభ్యులు కొందరు, ఇటీవల తొమ్మిదివేలమంది బ్రిటిష్ భర్తల్ని విచారించారు: 'ఒకవేళ కాలము వెనక్కి తిరిగితే, మళ్ళీ మీరు యిప్పుడు మీకు భార్యగా ఉన్నామెను వివాహం చేసుకుంటారా?' అని అడిగితే 'చచ్చినా చేసుకోము!' అని దాదాపు రెండు వేలమంది సమాధానం యిచ్చారు. పైగా వారిలో అధికసంఖ్యాకులు 'శాంతియుత సహజీవనానికి 'సాధింపు' అనేది పెద్ద బెదిరింపుగా ఉన్నద'ని ఆరోపించారు.


'(స్త్రీ విశ్వాసపాత్రంగా ఉండవచ్చు; రోజూ బజారుకివెళ్లి ఆహారసామగ్రి తీసుకొచ్చి, వంటచేసిపెడుతూండవచ్చు. సోఫియా లారెన్ అందచందాలు, వంపుసొంపులు కలిగి ఉండచ్చు. కాని, ఆమె మూర్ఖంగాను పొధిస్తూను, ఎత్తిపొడుపు మాటలంటూను, అరుస్తూను, పిచ్చి ప్రశ్నలతోను మిమ్మల్ని వేధిస్తుంటే; ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా మీరు విడాకుల లాయర్ దగ్గరికి పరుగెత్తడం 'ఖాయం' అన్నారొకాయన.

సాధింపు బాధితులు :

విడాకుల కోర్టులు

విడాకులకోర్టులు 'సాధింపు బాధితు ల'తో నిండి ఉంటాయి. ఒక లండన్ కేసులో ఒక భర్తను 15 ఏళ్ళుగా సాధిస్తోంది భార్య. ఈ సాధింపు ఇక సహించలేక ఎంతో ఓర్పు కలిగిన అతనూ కోర్టుకి రాక తప్పలేదు. ఆవిడ సాధింపు ప్రారంభిస్తే—ఉదయం లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకోబోయేదాకా అలా వరుసగా రెండు రోజులపాటు సాధిస్తూనే వుంటుందిట !

ఒక లండన్ యువకుడు చాలా పెద్దదయిన ఒక మంచి ఉద్యోగాన్ని చేపట్టి, ఎదురు తిరిగి ఎక్కువ సాధించే స్వభావం



గల యువతిని వివాహం చేసుకున్నాడు. అతని ఆత్మశక్తిని ఆమె బలహీనపర చింది. తత్ఫలితంగా మనసంతా పాడై తడబడుతూండేవాడు. దానితో ఆ ఉద్యోగం కాస్తా ఊడింది.

ఇలా ఉద్యోగం పోగొట్టుకున్నమనిషితో కాపురం చేయలేనని ఆమె విడాకుల కోర్టుకి వెళ్లింది.

ఉరుములతర్వాత వర్షం . . .

ఇంకో తమాషా అయిన కేసు...ఒకావిడ భర్తను నానామాటలూ అన్నది. ఎంతకీ ఆయన మాట్లాడక పోయేసరికి ఆమెకి



వళ్లుమండి, ఒకబకెట్‌లో మురికినీళ్లను తీసుకొచ్చి ఆయనమీద పోసింది. దీనిని ఆయన వేదాంతధోరణిలో తీసుకున్నాడు. చిన్న చిరునవ్వొకటి విసిరి 'ఉరుముల తర్వాత మనం వర్షంకోసం ఎదురు చూడటం సహజం!' అన్నాడు.

ఆడవాళ్లు ఎందుకు సాధిస్తారు ?

'స్త్రీలు తమ భర్తల్ని ఎందుకు సాధిస్తారు?' అని ప్రశ్నిస్తే— కొన్ని శారీరకమైన కలతలవల్ల అని చెప్ప వలసి ఉంటుంది. చాలాకాలంగా అలసి పోయిన వారిలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. అంటే శారీరకమైన సంతృప్తి



లేకపోవటం, ప్రేమ లోపించటంవల్ల అశాంతి, నిరాశ ఏర్పడి వాళ్లను సాధించే వాళ్లనుగా చేస్తాయన్నమాట !

ఆడది—తనను సుఖపెట్టగలిగేవాడిని, తన అంచనాలకు మించిన వాడిని భర్తగా పొందాలని కోరుకుంటుంది. తన మనస్థితికి భయపడేవాడినీ, తన దయకోసం ప్రాకులాడేవాడినీ, తన సానుభూతి కోరే వాడినీ, ఆమె మెచ్చుకోదు. ఆమె అంచనాలు వంచనలైనపుడే ఎక్కువగా ఆరంభమవుతుంది 'సాధింపు'. తాను ఆదర్శ గృహిణిలా ఉండాలని, ఉంటున్నానని సాధారణంగా ప్రతిస్త్రీ అనుకుంటుంది. భర్తను సాధిస్తూనే, తను సాధిస్తున్నదని అంటే ఏస్త్రీ ఒప్పుకోదు సరిగదా, దీనిగురించి మళ్ళీ సాధించి వదిలిపెడుతుంది.

సాధింపుకు నివారణ !

అయితే ఈ సాధింపుకు ఏదైనా నివారణ ఉన్నదా ? ఉంది తమ సాధిస్తున్నట్టు ఆమె తెలుసుకునేట్టు చేయగలగటం ఒకటీ, ఆమెలో కొరవడిన 'వాటిని' తెలుసుకుని మగవాళ్ళు నివరించ గలగటం మరొకటీ—ఈ రెంటినీ అర్థం చేసుకొని మెలిగిననాడు సాధింపు తొలగిపోయి సంసారం స్వర్గతుల్యం అవుతుంది.

(ఫో. వ. శ.) ●



అసతోమా..

బి.వి.రమణారావు

బొమ్మ: బాపు

బయిట హోరుమని ప్రళయగర్జన చేస్తూ వర్షం కురుస్తుంటే, నిశ్చలంగా, తదేక ధ్యానంతో పేకాటలో నిమగ్నులై వున్నాం క్లబ్బులో. తపోభంగానికే అవతరించిన మేనకలాగ, బిలియర్డ్స్ రూంలోంచి ఊడిపడి సరాసరి మా టేబుల్ దగ్గర కుర్చీలో కూలబడి 'ఇంకా మూర్తిగాడు రాలేదురా?' అంటూ వో ఉరుం ఉరిమేడు పాపారావు.

ఎవరూ పలక్క పోయేటప్పటికి 'పావు గంటలో వస్తానని కారు తీసుకుపోయి గంటయింది. ఎక్కడ చచ్చేడో!' అంటూ గొంతుక చించుకున్నాడు.

'ఈ వర్షంలో ఎక్కడ చచ్చినా చావొచ్చు' అన్నాడు ఆచారి అసలు వాడి పేరే ఆల్‌కాంట్ ఆచారి. పైగా ఆరోజు చెయ్యి మరీ భస్మాసుర హస్తంలా గుంది.

'అయినా యింత అర్ధరాత్రి కళ్ళజోడుకోసం వెళ్ళకపోతే యేం!' అన్నాడు సుబ్బారావు.

'కళ్ళజోడేమిటి!' అన్నాడు పాపారావు ఆచారి పేకట్లోంచి సిగరెట్ తీసి విసుగ్గా వెలిగిస్తూ.

'వాడి కళ్ళజోడు మధ్యాన్నం బద్దయిపోతే, కొత్తదానికి ఆర్డరిచ్చాడుట. ఇప్పుడు దాన్ని తెచ్చుకోడానికి పోయేడు' అన్నాడు రంగనాథం.

'కళ్ళజోడున్నా వాడికి కళ్ళు కనబడవు. ఎలా డ్రైవ్ చేస్తున్నాడో ఏమిటో!' అన్నాడు శంకరం, కీడు శంకిస్తూ.

'వాడు చస్తే నాకేం! కారు పట్టుకుపోయి చచ్చేడు కదా!' వాపోయాడు పాపారావు.

'వాడికి డ్రైవింగ్ లైసెన్స్ లేదు. ఏ పోలీసు చేతుల్లోనో యిరుక్కుని వుంటాడు. అసలంటూ బతికుంటే కాస్త ఆలస్యంగా వాడే తిరిగొస్తాడు' అంటూ సముదాయించేడు పద్మనాభం.

'అసలు నువ్వు కారు యివ్వడం వాడి చావుకొచ్చింది' అంటూ యెగదోశాడు సుబ్బారావు.

'ఆ గుడ్డిపీనుగ డ్రైవు చేస్తాడని నాకేం తెలుసు! మీ రెవరైనా కూడా తగులడ్డారేమో ననుకున్నాను' గర్జించేడు పాపారావు.

'ఇంతలోకే ఇంత అర్ధాంతరంగా వాడి చావు ముంచుకొస్తుందను కున్నామా!'

అన్నాడు రాంభద్రం మూర్తి చావు స్మరపరుస్తూ.

'బుద్ధిః కర్మానుసారే! పిల్లికి బిచ్చం పెట్టని పాపారావు తన కొత్త కారివ్వడం ఆ కారెక్సిడెంట్‌లోనే మూర్తి చచ్చిపోడం — హుం...ఇదంతా ఘటన' అన్నాడు పద్మనాభం.

'వాడి కాలం తీరిపోయింది. వాడు చచ్చిపోయేడు. ఇంతవరకూ మనం ఏడ్చింది వాడి ఆత్మశాంతికి చాలు. పాపారావుబాబ్జీ! పోయిన కారూ మూర్తీ ఎలాగా పోయారు. కాస్సేపు మాతో పేకాడు. నీ ఆత్మకూడా శాంతిస్తుంది' అని నేను సలహా యిచ్చేను.

'సరే కానివ్వండి. ఇంతకంటే చెడిపోయిందేముంది!' అన్నాడు పాపారావు కుర్చీ, టేబుల్ ముందుకు లాక్కుని ఆచారి పేకట్లోంచి మరో సిగరెట్ విచారంగా తీసి వెలిగిస్తూ.

నిజం చెప్పొద్దూ, అందరి మొహాలూ ఒక్కసారి మతాబాల్లాగ వెలిగిపోయాయి. చాలా కాలంగా వీడిచేత పేకాడించి, డబ్బు లాక్కోవాలన్న మా అందరి కోరికా నేటికి ఫలించే అవకాశం చిక్కిందని. చచ్చి స్వర్గాన్నున్న వాడి తల్లి తండ్రులు ఎంతో దూరదృష్టితో వాడికా పేరెట్టి వుంటారు. ఎప్పుడూ పుణ్యానికి ఆమడ దూరంలో వుంటూ సార్థకనాముడనిపించుకున్నాడు పాపారావు.

పాపారావంటే మా అందరికీ యింత ప్రత్యేకమైన అనురాగం ఎందుకయ్యా అంటే మొదటిది— డబ్బెట్టి పేకాడనని భీష్మించడం, రెండోది — పేకాడుకుంటుంటే వెనక్కాల కూర్చుని వొద్దన్నా వినకుండా సలహా లివ్వడం, మూడోది — స్వంత డబ్బెట్టి సిగరెట్లు కొని కాలిస్తే అది దురలవాటైపోతుందన్న సద్బుద్ధితో నియమబద్ధంగా, ఇతరులనే పీడించి కాల్చడం, నాలుగోది — లక్షలు లక్షలు వ్యాపారంలో గడిస్తున్నా, దానధర్మాల సంగతటుంచి, కనీసం చేబదులుకైనా చెయ్యి విదల్చకపోడం—ఇత్యాది శతకోటి కారణాలున్నాయి.

నేను పేక ముక్కలు పంచేను. అందరూ ఉత్సాహంగా ముక్కలు అందుకున్నారు. బిక్కు బిక్కుమంటూ పాపారావు కూడా తీసుకున్నాడు. ముక్కలొకసారి సర్దుకు చూసుకుని ఆచారి పేకట్లోంచి సిగరెట్ తీసి సాలోచనగా అంటిస్తుంటే, ఆచారి 'అలవాటు లేనప్పుడు అలాగ సిగరెట్‌మీద సిగరెట్ కాలిస్తే టి. బి. వస్తుంది' అని బెదిరించి, 'జై పరమేశ్వరా' అంటూ రంగంలోకి దిగి పేకలోంచి ముక్క లాగి చూసీ చూడగానే తేలు కుట్టినట్టు 'ఛీ' అని పడేశాడు. పాపారావు ఆ ముక్క అందుకుని కళ్లకద్దుకుని, ముక్కలటు సర్ది యిటు సర్ది 'డీల్ షో' చేశాడు. తర్వాత ఆచారిగాడెంత మొత్తుకుంటే ఏం లాభం! అందరం వెర్రిమొహాలేసుకుని అల్‌కౌంట్ లిచ్చేం.

చూస్తూండగా రౌండ్ తిరక్కుండా మరో డీల్ షో కొట్టేడు పాపారావు. మాలో సగం మందికి కళ్ళ నీళ్ళపర్యంతం వొచ్చేయి. భగవంతుడు ఎంత నిర్దయుడు! ఇలాంటి కటిక రాక్షసుడికా డీల్ షోలు! ఆచారి సంగతి తల్చుకుంటేనే గుండె తరుక్కుపోతుంది. రోజూ ముక్తసరిగా ఒకటో రెండో బ్యాంకులు పోవడంతో సరిపెట్టుకుంటుంటే ఇప్పటికే నాలుగు బ్యాంకులు పోయాయి. వాడి ధైర్య సాహసాలకీ సహనానికీ మెచ్చయినా భగవంతుడు పాపారావుచేత ముచ్చటకి కనీసం ఒక్కటంటే ఒక్క అల్‌కౌంటయినా యిప్పించక పోతాడా అని అనుకుంటుంటే, ఆచారి వేసిన ముక్కతోటే శకీమని ముచ్చటగా మూడో డీల్ షో కొట్టేడు పాపారావు. వాటికే చేతులెత్తి అందరూ పోయింట్లు లెఖ్ఖపెడుతూండగా పాపారావు నిరసంగా ఆచారి పేకట్లోంచి సిగరెట్టు తీసి అంటించబోతుంటే ఆచారి వాడి చెయ్యి పట్టుకుని 'కేన్సరొచ్చి చస్తావు' అంటూ మనసారా శపించేడు.

మొహంలో శాంతం తొణికిసలాడుతూండగా భక్తపోతన ఫక్కీలో 'నాయినా ఆచారీ, తనువులు అశాశ్వతం' అంటూ చిరునవ్వుతో సిగరెట్టు వెలిగించేడు పాపారావు.

'ఒరేయ్! పరమ పాపారావు! ఇలాగ మా సిగరెట్లు పీల్చేసి, మా డబ్బు కాల్చేసి, మా హృదయాల్ని చీల్చేసిన ఈ ఘోరానికి భగవంతుడు క్షమించడు' అని బెదిరించేడు ఆచారి.

'పాపోహం, పాపోహం! నా పాపానికి నిష్కృతి లేదు, నిష్కృతి లేదు. నిష్కృతి లేదు! ఇంక ఈ వెధవ పేకాట మానేస్తాను, సిగరెట్లు ముట్టను' అంటూ పశ్చాత్తాపంతో డబ్బు జాగ్రత్తగా లెఖ్ఖపెట్టుకుని జేబులో వేసుకుని లేచేడు.

దీనికి సాయం అదే సమయానికి మూర్తిగాడు ప్రత్యక్షమై కారు తాళాలు పాపారావు చేతులో పెడుతూ 'పెట్రోలు లేదని చెప్పొద్దూ! రెండు ఫర్లాంగులు దాటకుండా పెట్రోలయిపోయింది. మూడు రూపాయిలిచ్చి కారు తోయించేను. ఐదు లీటర్ల పెట్రోలు కొట్టించేను' అన్నాడు.

'సంతోషం. కృతజ్ఞుణ్ణి' అన్నాడు పాపారావు, మనస్సులోనే మూర్తిని దీవిస్తూ.

'పది రూపాయిలయింది, ఇలా పడెయ్యి' అన్నాడు మూర్తి.

'మంచి పని చెయ్యడమే మన ధర్మం. ప్రతిఫలాపేక్ష వుండ కూడదు. అదే నిష్కామ కర్మమంటే' అంటూ తన దివ్య సందేశాన్నందిస్తూ మమ్మల్నందర్నీ శిలలుగా మార్చి అదృశ్యమయ్యేడు పాపారావు.

సారథి స్పర్శతో మాలో చైతన్యం కలిగింది. బోయ్ తెచ్చిన టీ తాగేక స్పృహొచ్చింది. సారథి లక్షాధికారయినప్పటికీ పెద్దమనిషి బుద్ధిమంతుడూను. వచ్చినప్పుడల్లా స్టేటెక్స్ప్రెస్ సిగరెట్ టిన్‌తో ఠీవిగా మా టేబుల్ ముందర కూర్చుని మోతాదుగా ఒకటో రెండో బ్యాంకులు పంచి పెట్టేసి దర్జాగా వెళ్ళిపోతూంటాడు. మొత్తంమీద దేవతలాంటి మనిషి. జరిగిందంతా విని ఇలాంటి ఘోరానికి ఒడిగట్టిన పాపారావు వొచ్చేజన్మలో—అయి పుడతాడనిచెప్పి మమ్మల్ని ఓదార్చేడు.

'వొచ్చే జన్మవరకూ ఆగవల్సిందే! ఈ జన్మలో వాడు నాశనమయ్యే అదృష్టం మాకు దక్కదంటావు!' అన్నాడు ఆచారి దుఃఖం వరదలై ప్రవహిస్తూండగా.

'వచ్చేజన్మంటే జ్ఞాపకం వొచ్చింది. ఆ జపాన్‌గర్ల్ శుక్రవారం భద్రాపూర్ వొస్తుంది' అన్నాడు మూర్తి.

'ఏ జపాన్? ఏ గర్ల్?' అడిగేడు రాంభద్రం.

'మొన్న సామర్థ్య పేపర్లో చదవలేదూ! పేరు సీమ్యాట. టోకియో

[illegible] ఆ అమ్మాయి కిప్పుడు పదకొండేళ్లు. పన్నెండేళ్ల క్రితం భద్రపూర్ కరణంగారి భార్య కార్ ఏక్సిడెంట్‌లో చచ్చిపోయిందిట. ఆవిడే యిప్పుడు సీన్యాగా పుట్టిందిట. ఈ మధ్యనే పూర్వ జన్మస్మృతి వొచ్చి భద్రపూర్‌ని ఆ కరణంగారిని వాళ్ల చుట్టాలని, పన్నెండేళ్ల క్రితం ఏలావుంటే అలాగ కళ్లకి కట్టినట్టు వర్ణించిందట. ఇప్పుడు ఆ అమ్మాయితో టోక్యోనుంచీ ఢిల్లీనుంచీకూడా సైంటిస్టులొస్తున్నారు. నేను బయల్దేరి వెడుతున్నాను.' అన్నాడు మూర్తి.

'భద్రపూర్ అంటే...?'

'బెంగుళూర్‌కి డెబ్భై మైళ్ళట' మూర్తి విశదీకరించాడు.

'పోదామంటే పోదాం పదండి. నా పెద్ద కారు తీసుగొస్తాను' అన్నాడు సారధి.

'దార్లోనే కవక స్వాములవారి దర్శనం కూడా చేసుగోవచ్చు. ఎల్లుండి తెల్లారగట్ల బయల్దేరెడదాం' ముహూర్తం కూడా నిర్ణయించేడు మూర్తి.

మేమందరం ఇలా వూరెళ్లదల్చుకున్నామని, మెటర్నిటీ హోంలో వున్న మా ఆవిడకి చెప్పేను. నేను ఈ పరిస్థితుల్లో యిల్లు విడిచివెడితే ఆ నాలుగు రోజుల్లోనూ పంభవించడానికి అవకాశముండే మా ఆవిడకి పురుడూ,

అసతోమా...

మా అబ్బాయికి రోగం తిరగబెట్టడం, మాతమ్ముడికి ఉద్యోగం పోవడం, మాబావమరిదికి ట్రాన్స్‌ఫర్ జరగడం, మాచెల్లెలికి పెళ్లివారు రావడం, మా వంటవాడు దాసీ దాన్తో లేచిపోవడం మొదలయిన తొంభయ్యేడు ప్రమాదాలూ ఏకరవు పెట్టింది. వెళ్లనని మాట యిచ్చేను కాని మనస్సులో వెళ్లడానికే నిశ్చయించుకున్నాను. వైర్‌లెస్ మెసేజ్ అందినట్టుంది — మా అబ్బాయి కూడా రాత్రి నా పక్కలో పడుకుని వూరెళ్లొద్దని ఒకటే రాగం. వెళ్లననీ, ఆడినమాట తప్పనని, హరిశ్చంద్రుడంతవాణ్ణనీ అబద్ధమాడి వాణ్ణి జోకొట్టేను.

ఆశ్రమంలో వాతావరణం అంతా ప్రశాంతంగా వుంది. చుట్టూవున్న ఆవరణలో దట్టంగా పెరిగిన మామిడి, వేప, నేరేడు, యూకలిప్టస్ చెట్లున్నాయి. వాటి నీడలో వేలాదిమంది కూర్చున్నారు. నిశ్శబ్దంగా కొందరు పుస్తకాలు చదువుకుంటున్నారు. కొందరు వేదాంత చర్చల్లోనూ, కొందరు స్వామి మహిమలను గురించి సంభాషణల్లోనూ నిమగ్నులై వున్నారు. ఆశ్రమం మధ్యలో నాలుగెకరాల మేరకు పూలతోట వుంది. వాటికి భక్తులు బిందెలతో నీళ్లు పోస్తున్నారు. పూలతోట మధ్యవున్న భవనమే ప్రశాంతి నిలయం. అందులోనే స్వామి వుంటారు.

మా కదే ఆశ్రమం చూడటం మొదటిసారి. తోటలో ఓ చెట్టు కింద చేరేం. చల్లగా హాయిగా వుంది. వడుం వాల్చేం. సాయంత్రం నాలుగు గంటలయింది. ఒక్కొక్కళ్లే లేచి మందిరంవైపు వెడుతున్నారు. మా కో వలంటీరుతో పరిచయమయింది. ఆయనో డాక్టరు: సారధి స్నేహితుడి తమ్ముడుట. ఆయనే సారధిని ఆనవాలుపట్టి పలకరించేడు. స్వామి మహిమలను గురించి మాకు చాలా విషయాలు చెప్పేడు. తరచు ఆశ్రమాని కొచ్చి పది పదిహేను రోజులుండి అక్కడ భక్తులకు చెయ్యకలిగిన వైద్య సహాయం ఏమయినా వుంటేచేసి, స్వామిదర్శనం చేసుకుని వెడుతూవుంటాడుట.

'మాకేమయినా, మీ పలుకుబడితో ప్రత్యేక దర్శనం యిప్పించగలరా?' అంటూ అడిగేడు మూర్తి.

'ఇక్కడలాంటి రికమండేషన్లు లేవు. ఎవళ్ల దృష్టం వాళ్లది. స్వామి బయిట కొచ్చేటప్పడికి అందరూ బారులు తీరి కూర్చుంటారు. అందులో స్వామే స్వయంగా కొందరిని ఏరి వాళ్లకి ప్రత్యేక దర్శన మిస్తారు. ఇన్నివేల మందిలోనూ రోజూ అలాంటి అదృష్టం ఏ డెభ్భయి ఎనభైమందికో కలుగుతుంది.' అన్నాడతను ఎన్నో తన అనుభవాల్ని కూడా చెప్పి.


'స్వామి పిలిస్తే, మన కేమయినా కోరికలూ సందేహాలూ వుంటే అడగొచ్చునా?' అడిగేను నేను.

'మీ కలాంటి శ్రమ వుండదు. మీ మనస్సులోవున్న వాటి కన్నిటికీ వారే సమాధానిచ్చేస్తారు' అన్నాడతను.

'నాకీ ఆల్‌కౌంట్ శాపం పోయేలాగ రక్షరేకడగాలని వుంది' అన్నాడు ఆచారి.

'ఈ జపాన్ గర్ల్ సంగతికేంగాని, నా పూర్వజన్మ వృత్తాంతం చెప్పమని అడుగుతాను' అన్నాను నేను.

'మన కెవళ్ల కవకాశమొచ్చినా పాపారావు పూర్వ జన్మ వృత్తాంతం తెలుసుకోవాలి. ఆ కీలక మేమిటో తెలుసుకోడం మనందరికీ అవసరం' వ [illegible] హో యిచ్చేడు రాంభద్రం.




ప్రతివారికీ
రక్షణ
కావాలి
CINTHOL
DEODORANT
LUXURY
TOILET POWDER
WITH G-11
(Hexachlorophene)
BY
ఈ రక్షణ బాక్టీరియా నుండి, చెమట
వాసననుండి—మీరు, ఇతరులు
సంకోచపడే అవస్థనుండి—
జి–11 (హెక్సాక్లోరోఫిన్)తో
కూడిన
సింథాల్ టాయిలెట్ పౌడరు
మీకీ రక్షణలన్నీ ఇస్తుంది.
ఇవేకాదు—సువాసన...!
కుసుమగంధము.
సింథాల్—
దుర్గంధములనుంచి
సంపూర్ణ రక్షణనిచ్చు
టాయిలెట్ పౌడరు

మేమందరం ఓ వరసగా కూర్చున్నాం. అందరిదృష్టి వరండాలోవున్న తలుపు మీదేవుంది. అనిర్వచనీయమైన పవిత్రత యేదో పరిమళంలాగ ఆ వాతావరణంలో సమ్మిళితమైవుంది. ఆ ప్రశాంత నిశ్శబ్దతలో భక్తి విశ్వాసాల పదధ్వని స్పష్టంగా వినబడుతుంది.

నెమ్మదిగా తలుపులు తెరుచుకున్నాయి. ఎదురుకుండా స్వామి. అందం, ఆనందం, శాంతం, ప్రేమ అనే పదార్థాలతో పోత పోసి బ్రహ్మ సృష్టించిన ఆ మూర్తి, అడుగులో అడుగు వేసుకుంటూ అందరి మధ్యనా నడుస్తూంటే, అందరూ పాద నమస్కారాలు చేసుకుంటున్నారు. నేను ఎప్పుడు చేతులు జోడించేనో నాకే తెలీదు, మావాళ్ళు అదే తన్మయావస్థలో వుండటం చూసి, ఏదో ప్రబలమైన దివ్యశక్తి అధీనంలో వున్నామని గ్రహించేను.

స్వామి మధ్యమధ్య కొందరిని వేలుతో చూపెడుతున్నారు. వాళ్ళు లేచి వరండాలో కూర్చుంటున్నారు. వాళ్ళకే ప్రత్యేక దర్శనమన్న మాట. అప్పుడే నూటపాతిక మందిని ఏరేరు. అందులో వికలాంగులూ, దరిద్రులూ, ఐశ్వర్యవంతులూ, వయోవృద్ధులూ, యువతీయువకులూ, సనాతనులూ, అధునాతనులూ అందరూ వున్నారు. మా వరసలోకి పాదాలు మళ్ళ

అసతోమా...

గాన నా గుండెలు వేగంగా కొట్టుకోడం మొదలెట్టేయి. ఎటువంటి ఆధ్యాత్మిక జిజ్ఞాస లేకుండా ఏదో వినోదం కోసం వచ్చిన వాళ్ళం, దూరంగా నిలబడి ఓ నమస్కారం చేసి వెళ్ళిపోక ఇక్కడ చతికిలబడ్డాం. తీరా నన్ను పిలిచి ఈ పేకాటా సిగరెట్లూ మొదలయినవి మానేసి ఏ భజనో పూజో చేసుకోమని ఆదేశిస్తే, పదిమందిలోనూ నా బ్రతుకేం గాను! ఏమిటో చూసి చూసి యిలాంటి యిరుకులో పడ్డాను అనుకుని ఏదో పది మందితో బాటూ పాదనమస్కారం చేసుకుని భాగ్యంతో సరిపెట్టి ఎటువంటి ప్రత్యేకమైన అనుగ్రహం నా మీద ఆయన చూపెట్టకుండా వుండాలని తలకోటి దేవతలకి ఆక్షణంలో అనంత కోటి ప్రార్థనలు చేశాను. పాదాలు నాదగ్గిర కొచ్చే కొద్దీ నాకు ముచ్చెమటలు పోస్తున్నాయి. వొచ్చేయి. ఆగేయి. విధి బలీయం. నా శిరస్సుమీద స్వామి దివ్య హస్తం క్షణం నిలిచింది. లేచేను వరండా మీదకి వెళ్ళమన్నాడు వలంటీరు. మా వాళ్ళందరూ నాకేసి జాలిగా 'పాపం! ఇక వీడు మనకి దక్కడు' అన్న భావంతో చూస్తున్నారు. విధి నిర్ణయానికి తలవొగ్గి వరండా మీదకి నడిచేను.

నా వంతు రాగానే భయం భయంగా లోపలికెళ్ళేను. స్వామి ముఖంలోకి చూడగానే భయం పోయింది. వెయ్యి తల్లుల ప్రేమను మాటల్లో నింపుతూ బుజాలు నిమురుతూ 'నువ్వు రావడం చాలా సంతోషం బంగారూ. జనన మరణాల గురించి ఆలోచించడమే ఆధ్యాత్మిక జిజ్ఞాసకు ప్రథమ సోపానం. ఇప్పుడా జపాన్ బాలిక పూర్వజన్మ వృత్తాంతం గురించి తెలుసుకోవాలన్న కుతూహలంతో బయలుదేరేరు మీరంతా. అజ్ఞాతంగా మిమ్మల్ని వేధించే సందేహాలను నివృత్తి చేసుకోడానికి ఇది మంచి సదవకాశం. అయితే పునర్జన్మ వున్నట్లు మీకు నమ్మకం కలిగిన తర్వాత మీ ప్రవర్తనలో రావల్సిన పరివర్తనను గురించి ఆలోచించేరా?' అన్నారు మందహాసంతో స్వామి.

'నా పూర్వజన్మను గురించి తెలుసుకోవాలని వుంది స్వామీ' అన్నాను ధైర్యం చేసి.

'ఉన్న ఈ సంసార ఝంఝాటం చాలకనా, నీ పూర్వజన్మ బంధువులతో ఇప్పుడు సంపర్కం!' అన్నారు మృదువుగా.

'నా పూర్వజన్మ విశేషాలు తెలుసుకుని, జీవుల జన్మాంతర సంబంధాలు లోకం అంతా చాటుతాను. నేనో పత్రికా సంపాదకుణ్ని.' అన్నాను.


'నీ తరం కాదు. నీ మాటలు నమ్మరు. నిన్ను కూడా ఆ జపాన్ గర్ల్‌లాగే వింత జంతువులాగ చూస్తారు. నీ ముక్కూ, చెవులూ, మెదడూ సైంటిస్టులు పరీక్ష చేస్తానంటారు.'

'సహేతుకంగా, నిదర్శనలతో రుజువు చేస్తాను.'

'ఇదివరకూ చేశారు. ప్రయోజనంలేదు. అసలు కారణం వాళ్ళకి నమ్మకం లేక పోవడం కాదు. నమ్ముతున్నామని ఒప్పుకునే ధైర్యంలేక, నమ్మకుండా వుండే అవకాశం ఎప్పటికైనా లభిస్తుందేమోనన్న భ్రమ చేతా.'

'పోనీ నా అనుభవంకోసమైనా నా కోర్కె తీర్చలేరా?'

'అది నువ్వనుకున్నంత సులభం కాదు. మహాజ్ఞానులు కూడా సులభంగా తాకజాలని అనుభవం. పూర్వజన్మస్మృతి లేకపోడమనేది భగవంతుడు మానవునికిచ్చిన వరం.



కాళ్ళూ చేతులూ ముక్కూ చెవులూ కళ్ళూ మేధస్సు మొదలయిన పరికరాలతో అద్భుతమైన శరీరాన్ని ప్రసాదించిన భగవంతుడికి మానవుడికి జ్ఞాపకశక్తి ఎంత వరకూ అవసరమో తెలుసు' అన్నారు స్వామి నా బుజాలు ప్రేమతో ఊపుతూ.

'మరి ఆ జపాన్ గర్ల్‌కెలా వొచ్చిందా పూర్వజన్మ స్మృతి?'

'పూర్వజన్మలో సంస్కారం యొక్క తీవ్రమైన ప్రభావంవల్ల.'

'పూర్వజన్మ సుకృతంవల్ల స్వామి దర్శనం.అనుగ్రహం లభించేయి. కష్టమో నష్టమో నాకై నేను కోరుకుంటున్నాను. మీరు పూర్వజన్మ స్మృతి ప్రసాదించండి.' అన్నాను ప్రాధేయపూర్వకంగా.

'కోరి కోరి జీవితంలో సుఖశాంతులకు దూరమవుతానంటున్నావు.'

'పోనీ కనీసం క్రిందటి జన్మలో నేనెవర్నో చెప్పండి స్వామి.'

'సరే. విను. రహస్యంగా వుంచుకో. ఎల్లుండి రాత్రి, అంటే శుక్రవారం రాత్రి ఏ యింట్లో వుంటావో అదే క్రిందటి జన్మలో నువ్వు పుట్టి పెరిగిన యిల్లు. క్రిందటి జన్మలో నీ మొదటి భార్య పేరు లక్ష్మి. ఆమె నీమీద మమకారంతో చనిపోయి ఈ జన్మలో నీకు అన్నగా పుట్టి నిన్ను పెంచి పెద్దవాణ్ని చేశాడు...'

'ఈ మధ్యనే చనిపోయాడు స్వామీ.' అన్నాను.

'అవును. అతనే నీకు మళ్ళీ కుమారుడిగా పుట్టబోతున్నాడు. ఎల్లుండి నువ్వు నీకు వంటబట్టిన విద్యలు మర్చిపోయేటట్లు విషంపెట్టి చంపిన నీ రెండో భార్యని కూడా చూస్తావు. అప్పట్లో మీ కుటుంబానికి గర్భశత్రువయిన రాఘవులు చావు నీ కళ్ళతో నువ్వే చూస్తావు. ఈ జన్మలో ఆ రాఘవుల పేరు రాజా. మరింక లాభంగా వెళ్ళి క్షేమంగా రా' అంటూ దీవించి పంపించేరు.

వచ్చుకున్నది వరమో శాపమో అర్థం కాని అయోమయ స్థితిలో బయట పడ్డాను. నన్ను ఎక్కడికి వెళ్ళమన్నదీ ఎందుకు బయలుదేరమన్నదీ చెప్పకుండా వెళ్ళిరమ్మన్నారు. మా వాళ్ళందరూ నన్ను చుట్టుముట్టి ఆశ్రమంలో దూరంగా తీసుకుపోయి ప్రశ్నల వర్షం కురిపించేరు.

పేకాటకి పనికొచ్చే వరం పుచ్చుకున్నావా అని ఒకడూ, పాపారావు మరణ రహస్యం తెలిసిందా అని ఒకడూ ఇలా రకరకాల ప్రశ్నలతో వేధించేరు. నేను నోరు విప్పలేదు. దీనికి సాయంత్రం నా తిరుగు ప్రయాణం గురించి నిర్ధారణ చేసుకోలేను. వానా దీనా 'వైకుంఠానికి మా వూరుమీదుగానే వెళుతూంటే వుత్తరం రాయి. కనబడి పలకరిస్తాం. నువ్వు తిరిగొచ్చేక చచ్చినా నీతో పేచీ వుండదు. ఏమయినా యిదే మా శ్రద్ధాంజలి' అంటూ నా హోల్డాల్ బయటికి గిరవాటెట్టి వాళ్ళు వెళ్ళిపోయారు.

ఆ రాత్రి ఆశ్రమంలోనే గడిపేను. ఉదయం ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తనం అయ్యేక నా సమస్య ను గురించి ఆలోచిస్తూ ప్రార్థనామందిరం నుంచి తిరిగి వొస్తూంటే నిన్నటి కలం టీరు ఎదురయ్యేడు. 'ఎల్లుండి రాత్రి ఏ యింట్లో వుంటానో ఆ యింట్లో నో

కూరలూ గుణాలూ :

గజ్జేరు ఆకు కూర

గజ్జేరు ఆకు కూర వండి, నేతితో వేగించి కొన్నాళ్ళు తిన్నట్లయితే — ఉబ్బసం, కఫం, శ్వాస, గుల్మం, వాతం, అష్ఠీలాలు కడుపుబ్బు గల వారికి ఎంతో మేలు చేకూరుతుంది.

దీని వేళ్ళు లేక ఆకుల రసం లేదా కషాయం తగు మోతాదులో వాతం, అతిమూత్రం, కాస, శ్వాస, ఉదర రోగం, మూలవ్యాధి, కడుపు పొంగు, గుల్మం, పాండువు, క్షయ, లివర్, లంగ్సు వీనిలో పుండు రోగము గలవారు పుచ్చుకున్నట్లయితే ఆయా రోగాలు తగ్గుతాయి.

ఈ కూర ఎక్కువ దినాలు అమితంగా తిన్నట్లయితే గొంతుక నొప్పి వస్తుంది. దీనికి విరుగుడు కాఫీ.

చింత చిగురు

సాధారణంగా చింత చిగురు పచ్చడి చేస్తూ వుంటారు. లేదా పులుసులో వేసి వండుతారు.

పది మేహశాంతి చేస్తుంది. పిత్తి కఫపున శుభ్రపరుస్తుంది. వాతం, మొలకలు గల మూలవ్యాధి, గుల్మం, క్రిమి, దురద, కఫం, వీనిని అణచి వేస్తుంది. వీర్యానికి వేడి పుట్టిస్తుంది. నీరసాన్ని పోగొడుతుంది.

గురుత్వంగా వుంటుంది. అగ్నిమాంద్యం చేస్తుంది. నేత్ర రోగన్ని కలుగజేస్తుంది. కొంచెం శ్లేష్మం, పైత్యం చేస్తుంది.

దీని దుర్గుణాలకు విరుగుళ్ళు : 1. అల్లం 2. మిరియాలు.

బలుసు ఆకుకూర

బలుసు ఆకు కూర చలవ చేస్తుంది. గ్రహణి రోగాన్ని, విరేచనాలు, మేహాన్ని, పైత్యాన్ని జయిస్తుంది. జ్వరాన్ని తగ్గిస్తుంది. ఈ ఆకులు వేసి వండిన పులుసు గ్రహణి, రక్త గ్రహణి గల రోగులకు మిక్కిలి పథ్యమయినది. పచ్చడి పైత్యాన్ని తగ్గిస్తుంది.

సేకరణ:- ఆకుండి నారాయణమూర్తి

అపూర్వ సంఘటన జరుగుతుంది వెళ్ళండి అన్నారు స్వామి. మరి ఎక్కడికి వెళ్ళాలో చెప్పలేదు' అన్నాను.

'ఇంక దీన్ని గురించి మీరాలోచించవలసిందేమీ లేదు స్వామి వెళ్ళమన్నారంటే వెంటనే వెళ్ళడమే కర్తవ్యం. ఇప్పుడైనా వెంటనే బయల్దేరండి' అని ఆయన సలహా యిచ్చేడు.

బెంగుళూరెళ్ళి అక్కణ్ణుంచి బస్‌మీద భద్రపూర్‌వెళ్ళి మన వాళ్ళను కలుసుకుని ఆ హెవెన్ గర్ల్ సంగతి తెలుసుకోవచ్చునన్న ఉద్దేశంతో, రైలు కందిస్తానని భీష్మ ప్రతిజ్ఞ చేసిన బస్ ఎక్కేను. స్టేషన్‌లో కాలెట్టగానే రైలు వెళ్ళిపోయిందన్న సమాచారం ఎదురయింది. సరాసరి బెంగుళూరు కేసయినా టేక్సీ దొరుకుతుందేమోనని ప్రయత్నించేను. విఫలమయింది. గత్యంతరం లేక లారీమీదనైనా వెడదామని హిందూపూర్‌వరకూ వెడుతున్న లారీ ఎక్కేము. డ్రైవరు బహు బుద్ధిమంతుడు. అయితే యేం లారీ మహా పెంకిఘటం. పదేసిమైళ్ళకోసారి పేచీ పెట్టడం తర్వాత రాజీ పడటంతో అలా అలా రాత్రికి - హిందూపూరు చేరుకున్నాము.

బెంగుళూరులో సమ్మెలూ గొడవలూ గందరగోళంగా వుందని తాత్కాలికంగా రవాణా రద్దు చెయ్యడంవల్ల ఆ రాత్రి హిందూపూర్‌లోనే గడిపేను. మర్నాడు ఆ

అసతో మా...

హాల్లో వున్న మా పత్రిక స్టాకిస్టు వో ప్రయివేట్ కారులో మధ్యాహ్నానికి బెంగుళూరు చేర్చేడు. కాని ఏం లాభం! కొందరు దేశభక్తులయిన యువకులు వో టేక్సీ డ్రైవరు ముసుగు పెట్టుకుని పడుకుని వుండగా శవం అనుకుని పొరపాటున కాళ్ళవైపు పెట్రోలుపోసి అంటించేరుట. దానికి వాడు లేచిపోయి టేక్సీలన్నిటినీ సమ్మెలోకి దింపేడుట. ఇంత చిన్న విషయంలో ఇంత రాద్ధాంతం చేస్తే యిక మనం రాజకీయంగా ఎలా పురోగమిస్తాం.

ఒక చోట యూనిఫారంలో వున్న కండక్టర్ని ముచ్చటపడి బాలికలు పచ్చడి కింద తన్నేరుట. అక్కడ బాలురు లేక పోవడం వల్ల బాలికలు కలగజేసుకోవలసి వచ్చిందనీ, ఉద్యమం అన్న తర్వాత ఇలాంటి పట్టింపులు తప్పవు తప్పవని నాయకులు ఎంత చెప్పినా వినకుండా బస్సు సారథులందరూ సమ్మెట!


భావి పౌరులైన విద్యార్థులు కార్యార్థులై వచ్చిన వాటిని మచ్చుకొకటి చొప్పున పుచ్చుకుని మిగిలిన ఫలహారాలు 'రిలే హంగర్ స్ట్రైకర్స్'కి సకాలంలో అందించాలన్న సత్సంకల్పంతో కార్యరంగంలో నిమగ్నులై వుండగా, ప్రజల కళ్ళుండరే హోటల్ ప్రొప్రయిటర్ తిరగబడ్డాడంటే ఇంతకంటే అరాచకం

ఏముంది! దీని మూలాన్ని పోలీసుల్ని సమ్మెట! ఇదంతా చూసి 'జగమే మాయా' పాట పాడుకుంటూ అలా బెంగుళూరు రోడ్డంట ఫుట్‌పాత్ అయిపోదామనిపించింది.

ఇంతలోకే వో లారీ డ్రైవరు నా భుజం తట్టి 'కష్టసుఖాలు, కావడి కుండలు. భయపడకండి. వేప పాయింట్రా లోడ్ వేసుకు వస్తాను. మిమ్మల్ని భద్రాపూర్‌లో దింపుతాను. ప్రత్యేకంగా మీకే రిజర్వ్ చేస్తాను. బస్సుకో చిన్న వందరూపాయిలనోటు నా మొహాన్ని పారెయ్యండి' అంటూ సవినయంగా అభయ హస్తమిచ్చేడు. సరేనన్నాను. అతని పేరు ప్రహ్లాదుట. మనిషి కాస్త తండ్రి పోలికేమో హిరణ్యకశిపుడిలాగున్నాడు. ఆతని మాట తప్పకుండా సాయంత్రం ఆరింటికి లారీ తీసుకొచ్చేడు. ఎక్కి కూర్చున్నాను.

డ్రయివరు కూని రాగాలు తీస్తూ సిగరెట్లు కాలుస్తూ ఊరు దాటగానే స్పీడెక్కించాడు. డ్రయివరు తాలూకు ప్రొహిబిషన్ పనిముఖం వల్ల నయితేనేం, సిగరెట్టు పొగ తాలూకు మేఘాలవల్ల నయితేనేం, మధ్య మధ్య ఎదురయ్యే కార్ల లైట్లు ముఖంమీద పడి కళ్ళు చీకట్లు కమ్మడం వల్లనయితేనేం, రోడ్ మలుపుల్లో టర్న్లు చేసే ప్రణవ నాదం వల్లనయితేనేం మొదట్లో దార్లో రోడ్ పక్కనున్న చెట్లూ కల్యద్దులా ట్విస్ట్ డాన్స్ చేసినట్టు కనబడింది. స్పీడెక్కించాక అంతరిక్షయానమంటే ఏమిటో తెలిసింది. మొత్తం మీద భూమీ మీద ప్రయాణం చెయ్యటంలేదని గ్రహించి భగవంతుడిమీద భారంవేసి కళ్ళు మూసుకుని పంచాక్షరీ మంత్రం ప్రారంభించేను. మరి కైలాసం ఎప్పుడు చేరేమో తెలీదు కాని హరహరమంటూ గంగలోకి దొర్లిపోడం చూచాయగా గుర్తుంది.

ముక్కుకు అలవాటయిన వాసన తగలగానే మెళుకువొచ్చి కళ్ళు తెరిచాను. వరండా మీదలాగుంది మంచం మీద పడుకుని వున్నాను. తలవొంచి కిటికీలోంచి హాల్లోకి చూశాను. గుమ్మంమీద గోడని పెద్ద ఫోటో వుంది. వంటైయొన్నుండి



పురటూయా మరచి స్ఫురద్రూపి, బొద్దు కని బెడదది. తెలిసొచ్చిందా బాబూ నీకు తెలిసొచ్చిందా? కొంచెం పాలు వే
మీసాలు, ఉంగరాల జుట్టుతోనూ మంచి ఠీవిగా కూర్చుని వున్న విగ్రహం తాలూకు ఫొటో కేసి హరికేన్‌లాంతరు వెలుగులో చూస్తే ఎక్కడో చూసిన మొహంలాగ

అన్న పలకరింపు విని ఉలిక్కిపడి తల ఎత్తి పక్కకి చూశాను. పడక కుర్చీ మీద వో ఘటోత్కచుడు సావకాశంగా చుట్ట కాలుస్తున్నాడు. 'అమ్మా! ఈయ

అంటూ గర్జించింది పడకుర్చీ, నడుం వొంగిన డెబ్భయ్యేళ్ల ముసలావిడ వో కంచు గ్లాసుతో వేడి వేడి పాలు అందించింది. నెమ్మదిగా లేచి అందుకున్నాను.

'ఎంత గండం గడిచింది బాబూ! పై నుంచి సిమెంట్ బస్తాలు మీద పడ లేదు' అన్నాడు లారీ డ్రయివరు. ఇలాంటి గండపరంపరలు నిత్యం గడవడం, భక్త ప్రహ్లాదుడిలాగ, వీడికే పరిపాటే అను కుంటాను. 'శుక్రవారం పూట మంచి వర్జ్యంలో బయలుదేరేరు, మరి.' అంది ఆ ముసలావిడ సాగదీసుకుంటూ.

'శుక్రవారం' అన్నమాట వినగానే స్వామి చెప్పిన మాటలు జ్ఞాపకమొచ్చి దెబ్బమీద తన్నినట్లయ్యి పక్కమీద లేచి కూర్చుని పాలు గబగబ తాగేసి అందరి మొహాల్లోకీ కలియ చూశాను.

'ఖంగారు పడకండి. లారీ బురదలో యిరుక్కోవడం వల్ల పక్కకి జరిగింది. మీరు కునికిపాట్లు పడుతున్నట్టున్నారు, తలుపు గడియ సరిగ్గా లేదేమో తెరుచుకు బయటకి దొర్లిపడ్డారు. మరేమీ ప్రమాదం లేదు. స్పృహ వచ్చాక కొంచెం బట్టలు మార్చుకోండి' అని మరో చుట్ట వెలి గించేడు పడక్కుర్చీలో ఆకారం. వీడే క్రిందటి జన్మలో నా పెద్ద భార్య కొడు కనే ఆలోచన రాగానే వొళ్లు చల్లబడి వంత పనయింది. సుమారో అరవై యేళ్లుంటాయి. మంచి ఒడ్డూ పొడుగూ పెద్ద బొజ్జ — మనిషి పర్వతం లాగున్నాడు.

'ఇవిగో వేణ్ణీళ్లు. కాళ్లూ చేతులూ మొహం కడుక్కోండి.' వో రాగిబిందె, చెంబు అక్కడ పెట్టిన ఆ ముసలమ్మ

అసతోమా...

మొహంలోకి పరీక్షగా చూశాను. ఈవిడే క్రిందటి జన్మలో నాకు విషం పెట్టి చంపిన నా రెండో భార్యన్నమాట. డెబ్బ య్యేళ్లుంటాయి. నడుం కొంచెం వొంగింది. జవసత్త్వలు సన్నగిల్లినా ఆ మాటతీరులోనూ, ఆ కళ్లలోనూ అధికారం తొణికిసలాడుతుంది. ఇంకా కర్మ పరిపక్వం కాకపోవడం మూలాన్నిలాగుంది మృత్యువుతో పోరాడే దేహదారుఢ్యం మిగిలి వుంది.

ఆ ఫోటో కేసి మళ్లీ పరకాయించి చూసి క్రిందటి జన్మలో నాకున్న తీవికి మురిసిపోయాను. ఇలాంటి నాకు ఈ ముస లిది విషంపెట్టి చంపిందంటే ఆశ్చర్య మేసింది. ఈ విషయం తెలుసుకుందా మన్న కుతూహలంతో నెమ్మదిగా లేచి కాళ్లూ చేతులూ మొహం కడుక్కొని బట్టలు మార్చుకున్నాను.

'ఈ రాత్రి కిక్కడే విశ్రాంతి తీసు కోండి. ఉదయాన్నే భద్రపూర్ బస్‌మీద వెడుదురుగాని' అన్నాడు మా క్రిం. జ. కొడుకు. వయస్సులో పెద్దవాడు కాబట్టి కృతజ్ఞతతో నమస్కరించి 'మీకు చాలా శ్రమ యిస్తున్నాను' అన్నాను.

'ఎంతమాట ! మీలాంటి పెద్దవాళ్ల మా యింటికి రమ్మంటే మాత్రం వస్తారా! దైవికంగా యిలా వొచ్చేరు.'

'మీరు స్వంత వ్యవసాయం నడిపిస్తు న్నారా?' అడిగేను. అతను నిర్లిప్తంగా నవ్వి 'ముప్ఫైఅయిదు సంవత్సరాలుగా నేను చేసే ముఖ్యమైన పనులేమిటంటే భోంచెయ్యడం, పడక్కుర్చీలో పడుకోవడం చుట్టకాల్చడం' అన్నాడు.

'జరుగుబాటుంటే అంతకంటే ఏం కావాలి! చేతికందొచ్చిన పిల్లలకి సంసార బాధ్యతలు అప్పగించేసి వుంటారు' అన్నాను.

'అదంతా వో కథ నాయినా ! వాడికి సంసారం లేదు చట్టుబండలూ లేదు. వాడూ నేనూ చావలేక బతుకుతున్నాం' అంది నా క్రిం. జ. రెండో భార్య, వో పళ్లెంలో గారెలూ ఆవడలూ పట్టుకొచ్చి అందిస్తూ.

'ఇప్పుడివన్నీ తినలేనమ్మా ...' అన్నాను.

'మా యింటికి అతిధులు వొచ్చి ముప్ఫై య్యేళ్లయింది. ఈ రోజు మా నాన్న గారి తద్దినం. అందుకే ఈపాటి ఫల హారం యిచ్చే భాగ్యానికైనా నోచు కున్నాం' అన్నాడు.

వెన్నెలలో షికారుగా వెళ్లి కాలవ గటున కూర్చున్నాను. నాకూడా ఆ వూరి రైతొకతను సాయం వొచ్చేడు. వ్యవసాయం, రాజకీయాలు ఎలక్షన్లమీద సింహావలోకనం అయిన తర్వాత ఈ కుటుంబం గురించి అడిగేను.

'ఒకప్పుడు బాగా బతికిన కుటుంబం బాబూ. ఇప్పుడు చితికిపోయింది. దీని కంతకి కారణం ఆ ముసల్దేనంటారు. ఈవిడ పెనిమిటి చల్లని మారాజని చెప్పుకునేవోరు. మొదటి భార్య పోతే యీవిణ్ణి చేసుగున్నాడు. ఇప్పుడున్న కరణంగారి తండ్రి రాఘవులని వుండే వాడు. ఆయనే యీ సంబంధం ఈయ నికి అంటగట్టేడంట.'

'ఈవిడకి పిల్లలు లేరా?'

'పెళ్లయిన రెండేళ్లకే ఆయన పోయేడు. ఈ సవితి కొడుకొకడే మిగిలేడు.'

'పాపం!'

'పాపం పుణ్యం దేవుడికెరుక! అసలు ఆయన చావును గురించే రకరకాల పుకార్లున్నాయి.'

'ఏమని?'



'ఏ రోగం లేకుండా అర్ధాంతరంగా పోయాడంటండి. రాఘవులు యీవిడ కలిసి ఆయనకి యిషం పెట్టేరంటారు.'

'రాఘవులుకీ యీవిడకీ బంధుత్వం వుందా?'

'అసలు దూరం సుట్టరికమేదో వుందంట. ఆయన పోయిన తర్వాత ఈవిణ్ణి సవితి కొడుకునీ ఆ రాఘవులే సేరదీసి యింట్లో పెట్టుకున్నాడంట. తర్వాత అన్తంతా కాజేసి బయటకి గెంటేసేడంట.'

'మరి ఈ కొడుకేం చదువుకోలేదా?'

'తండ్రి పోయాక మందెట్టి సంపేద్దారని సూసేరంట. బగమంతుడి దయవల్ల బతికేడు కానండి పాతికేళ్ళొచ్చి వరకూ మతిలేక యెర్రి బాగులాడిలా తిరిగేవోడంట. రాఘవులు పోయాక ఈ కరణంగారు ఈళ్ళకింత ఆదరవు సూబెట్టి ఇంటికి వంపించేసేరు. ఏదో తిండిగింజలకి జరుగుబాటుకీ లోటులేదు.'

'మరిప్పుడు సవితి కొడుకుతోనే వుంటుందే!'

'రాఘవులు ఆన్తంతా కాజేసింతర్వాత బుద్దొచ్చి పిచ్చికుర్రోణ్ణి ఆదరించింది. తర్వాత మందూ మాకూ యిప్పించి దగ్గిరెట్టుకుంది. ఈయన దగ్గిరుండకపోతే ఏక్కడుంటాదండీ! ఊళ్లో వాళ్ళు ఆవిణ్ణి సూత్తే స్నానంచేసి మరీ అన్నం ముడతారు.'

మేమిలా మాట్లాడుకుంటూ వుండగా ఏదో లారీ స్పీడుగా వొచ్చి వెనకనుంచి రాసుకుపోయింది. నేను ముందుకు పడ్డాను.

'నాన్నా నాన్నా, నిద్దట్లో పలవరిస్తున్నావు' అంటూ మా అబ్బాయి లేపేడు.

'ఏదో లారీ చప్పుడు...' అంటూనే వున్నాను ఇంకా లారీ చప్పుడు స్పష్టంగా వినబడుతూనే వుంది.

'అవును. మన యింటిముందే ఆగినట్టుంది' అన్నాడు మావాడు. బయట ఏదో మాటల సందడి వినబడితే తలుపు తీసుకుని డాబామీదనుంచి కిందకి చూశాను. కాళ్ళు గిలగిల తన్నుకు పడివున్న కుక్క కనబడింది.

'ఏం జరిగింది ?' అడిగేను డ్రైవర్ని.

'ఏదో కుంటకుక్క బాబూ. లాభం లేదు. చచ్చిపోయింది' అన్నాడు డ్రైవరు పెదవి విరుస్తూ.

'నాన్నా అది 'రాజా.' పక్క వీధిలో కుక్క' అన్నాడు మా అబ్బాయి జాలిగా.

ఇంతలో టెలిఫోన్ మోగితే వెళ్ళి రిసీవర్ ఎత్తగానే హాస్పిటల్ నుంచి మా బావ గొంతు వినపడింది. 'బావా, కంగ్రాచులేషన్స్! ఆడపిల్ల పుట్టింది, అంటే మీ యింట్లో లక్ష్మి వెలిసింది.' ●



జరిగిన కథ

విశ్వనాథం అమలాపురం బాంక్‌లో గుమాస్తా. అతని భార్య మీనాక్షి. చెల్లెలు గోవింద. గోవిందకి విష్ణుమూర్తితో వివాహం నిర్ణయించ బడుతుంది. విష్ణుమూర్తి హైదరాబాదులో పెద్ద ఎలక్ట్రికల్ యింజనీరు. పెళ్ళిలో కట్నం అంతా యివ్వలేదనే కారణంతో రణరంగంగా మార్చివేస్తారు మగపెళ్ళివారు. విష్ణుమూర్తి కుంచితనంవల్ల పరిస్థితులు సానుకూలపడతాయి. విష్ణుమూర్తి ఎలక్ట్రిక్ స్తంభం మీదనుంచి పడి చనిపోతాడు. తరువాత కొన్నాళ్ళకి గోవింద శ్రీకాంత్‌ని ప్రసవిస్తుంది. తర్వాత గోవింద పీటర్జ్‌ని పెళ్ళి చేసుకుంది. అతనికి ఉమేష్ పుట్టాడు. పిల్లలు పెరిగి పెద్దవాళ్ళయ్యారు. పీటర్జ్‌కి విపరీతమైన జ్వరం వచ్చింది. అతను విల్లు ఏర్పాట్లు కూడా చెయ్యడం గోవిందని కంగారుపెట్టింది.

7

శివక్వార్ యింజనీరింగ్ కాలేజీలో ఫైనలు యియర్‌లో వున్నాడు శ్రీకాంత్. గురుదాస్ కాలేజీలో ఫైనలియర్ బి. యస్. సి. చదువుతున్నాడు వుమేష్. ఆ వుదయం అన్నగారిని అతను చాలాసేపు ప్రార్థించాడు. 'కాలేజీకి కృష్ణమోహిని ఎలాగూ వస్తుంది. తను క్రితం రోజు రాని కారణం కూడా అడుగుతుంది. కొంచెంసేపు బోటనీకల్ గార్డెన్‌లో కాలక్షేపంచేసి యింటికి వెడదాం' అని.

శ్రీకాంత్ తమ్ముడి కోరికని మన్నించాడు. అతనికి ఉమేష్‌ని చూస్తూంటే హృదయం జాలితో నిండిపోతోంది. సాయంత్రం కాలేజీ వదిలిపెట్టగానే కృష్ణమోహినితో కలిసి గార్డెన్‌కి వెళ్ళారు.

'మీ యిద్దరూ మాట్లాడుకుంటూ వుండండి. నేను యిప్పుడే వస్తాను', అన్నాడు శ్రీకాంత్ చీలిపోబోతూ.

కృష్ణమోహిని అభ్యంతరం పెట్టింది: 'అలా వీల్లేదు. ముగ్గురం కలిసే వెడదాం. నువ్వేదో ఛాన్సు యివ్వాలనుకుంటున్నట్లున్నావు. మేమేమీ పెళ్ళి చేసుకోకుండా తొందరపడేవాళ్ళం అనుకున్నావా బావా' అని నవ్వేసి ఉమేష్ వైపు తిరిగి 'అన్నట్లు నిన్న రాలేదేం ఉమేష్', అని అడిగింది.

శ్రీకాంత్ కూడా యిద్దరితోబాటు వచ్చి బెంచీమీద కూర్చున్నాడు. కృష్ణమోహిని ప్రశ్నకి సమాధానం యివ్వకుండా తల దించేసుకున్నాడు వుమేష్.

కృష్ణమోహిని కిల కిలా నవ్వింది: 'యిదీ వరస. యేదైనా అడుగుతే చాలు వెర్రిమొహం వేస్తాడు యిడ్లీలా నీ తమ్ముడు. యిలా వుంటే యెలాగో తెలియడంలేదు బావా.'

శ్రీకాంత్ కూడా నవ్వి 'అయితే యిడ్లీ వెర్రిమొహం వేస్తుందా,' అని అడిగాడు.

కృష్ణమోహిని కళ్ళు రెండూ పైకెత్తి 'చల్లారిపోయిన యిడ్లీ సంగతి నేను అనేది. ఉమేష్ చూడు. వాళ్ళ నాన్న ఒప్పుకోవంత మాత్రంలో సిరాబుడ్డిలా మొహం వేళ్ళాడేయాలేమిటి? పెళ్ళి చేసుకోదలుచుకుంటే మైనార్టీ తీరింది. కోర్టు వుంది. చాలదేమిటి? మనసేవుండాలి గానీ మార్గాలు లక్ష,' అన్నది.

శ్రీకాంత్ ఒక్కసారి గతుక్కుమని సర్దుకున్నాడు. 'వాళ్ళ నాన్న యేమిటి?' కృష్ణమోహిని మాట తూలింది అంతే. అతను అర్థం కానివాడిలా ఆ పిల్లవైపు చూస్తూ 'నాన్నగారేమిటి? పెళ్ళికి ఒప్పుకోకపోవడం యేమిటి? మా కసలు యేదీ తెలీదే,' అన్నాడు.

'హాస్! అన్నీ అబద్ధాలే. తెలియక పోతే నేనేమిటి నిన్న ఉమేష్ మా యింటికి రాలేదు.'

'నిజం కృష్ణా మాకసలు యిప్పుడు నువ్వు అనేవరకూ యే విషయం కూడా తెలీదు. ఒట్టు. నిన్న ప్రొద్దుటే నేను సుభాష్ సరోవర్‌కి వెళ్ళాను. తమ్ముడు టెన్నిస్ ఆడేందుకు వెళ్ళాను.'

'యెన్ని చేపలు పట్టావేమిటి?'

'పింగినాదంలా వుంది. చేపలుపడితే నీకు యిస్తానని వెర్రిభ్రమ పెట్టుకోకు మా ఫ్రెండ్‌కి యిచ్చాను. రామాయణంలో పిడకలవేటలా యిదేమిటి? నేనడిగేదేమిటి

ఈ నవ్వు చెబుతున్న దేమిటి?'

కృష్ణమోహిని నవ్వి 'ఫ్రెండ్ అంటు న్నావు. నాకు తెలియని ఫ్రెండ్స్ యెవ రున్నారు చెప్మా? ఆఁ ఆఁ అర్థం అయింది. నాకు చేవల్సి యివ్వలేదంటే... ఒక్కమాట నేనంటే నీకు వల్లమాలిన అపేక్ష. ఆ సంగతి అఫ్‌కోర్సు యిప్పుడు తప్పకుండా ఒప్పుకోవాలి. అచ్చా! నాకన్నా మించిన ఆత్మీయులు ఈవూళ్లో యెవ రున్నారు బావా?' అని అడిగింది.

శ్రీకాంత్ చురుకుగా చూశాడు: 'సీరియస్‌నెస్ బొత్తిగా లేదు. వాడు యిడ్లీ, సిరా బుడ్లీల మొహాలే వేశాడు. మనిష్ని పట్టి యిడియట్‌లా నవ్వావు చూడబోతే. జరిగింది చెప్పకుండా యేమిటీ న్యూసెన్సు' అన్నాడు చిరాకు పడుతూ.

కృష్ణమోహిని చప్పట్లు చరిచి గిర్లీగా 'పిల్ కాదు బావా! తప్పేంవుంది మరో పిల్లకి అన్నిచేవర్సి యిచ్చానని చెప్పుకుంటే' అన్నది.

ఉమేష్ తల దించుకుని గడ్డిపరకల మధ్య వేళ్లని పోనిస్తూ ఆలోచిస్తున్నాడు.

కృష్ణమోహిని నెత్తిన ఒక్కటి అంటించాడు శ్రీకాంత్. 'వాడికి సిద్ధాంత కోటి రాత్రంతా నిద్రలేదు. నిన్న యేం జరిగిందో చెప్పకుండా సిల్లీగా మాట్లా డకు. మాకేం తెలీదని ప్రమాణంచేస్తే నమ్మనేం'

కృష్ణమోహిని బుద్ధిగా కూర్చుంది. ఆ తరువాత తలయెత్తింది. అంతవరకూ ఆపిల్ల హాస్యంగా మాట్లాడిందంటే నమ్మేందుకే వీలులేనంత గంభీరంగా మారిపోయింది. రెపరెప లాడిస్తున్న కను రెప్పల మధ్య నీటిమీది చేపపిల్లలా తార ట్లాడుతున్నాయి కనుపాపలు. క్షణంలోనో అరక్షణంలోనూ తుఫాను వచ్చే సూచనలలో వున్న ఆకాశం మాదిరిగా ఆ పిల్ల మొహంలో విచారరేఖలు నీలిమేఘాలవలె ఆక్రమించు కున్నాయి. 'తల్లితండ్రులు చేసిన తప్పుకి పిల్లలు బాధ్యులౌతారా బావా? నిన్న అమ్మా నాన్నా మంచిరోజని ఉమేష్‌కి చిన్నప్పటినుంచీ అనుకుంటు న్నాం కదా అని మీ నాన్నగారి దగ్గరకి వచ్చారు. యెంతైనా లాయరుకద. కాలికి వేస్తే మెడకీ, మెడకి వేస్తే కాలికీ తగిలించి నాన్నగారిని మాటల్తో వోడించి పంపారు. మావయ్యకన్నా సీనియర్ అయినా నాన్న ముద్దాయిలా మాట్లాడలేక పోయారు.'


'ఉమేష్‌ని రాధిక కూతురికి యివ్వాలని చిన్నప్పటినుంచీ అనుకుంటున్నాం ఉపేంద్రా, అన్నారుట. యిది యెంత నిజమో మాకు తెలీదూ.'

'తండ్రి కులానికి ప్రాధాన్యత నిస్తారు కదా. అయినా అతని తమ్ముడు అమెరికన్‌ని చేసుకోలేదూ. ఆయనా మాత్రం' ... కృష్ణమోహిని చటుక్కున నాలిక కరుచుకుంది. శ్రీకాంత్ ఉమేష్ లకి అవగాహన కాలేదు.

కృష్ణమోహిని సంభాషణ పూర్తి కానివ్వకుండా చెప్పింది. నోరుజారిన మాటని తీసుకునేందుకు తటపటాయించింది. ఉమేష్ తనని చేసుకుంటానని ప్రమాణం చేయనే ముగ్గురూ బయలుదేరారు యింటిముఖం పడుతూ.

దారిలో సంభాషణ ముగిసి పోగలేదు. నార్కెల్ డాంగాదగ్గర కృష్ణమోహిని ఆగిపోయింది. ఆ వ్యధ ముగ్గురిద్దరూ రోజూ మాదిరిగానే సాయంత్రం శంఖా రావం అయిపోయినా జోడా మందిర్‌కి వెళ్లి శివుడినీ, కాళికాదేవినీ దర్శనం చేసుకుని కాళ్లు ఈడ్చుకుంటూ యింటి వైపు మళ్లారు.

కృష్ణమోహిని అన్న ఒక్క మాటా శూలంలా పొడుస్తోంది యిద్దరి గుండె ల్లోనూ. 'ఆయనమాత్రం...' అయనేం తప్పు చేశాడు? యిద్దరూ పదే పదే అను కుంటుండగానే యిల్లు వచ్చేసింది. యిల్లు



తప్పు

నిశ్శబ్దంగా వుంది. కొద్దిగా చీకటిపడడం వల్ల హాలులో దీపంలేని కారణంగా మరీ చీకటిగా వుంది. హాలులో దీపంవేసి మెట్లెక్కి తల్లివున్న గదిలోకి వెళ్ళారు. ఆవిడ అక్కడలేదు. పూజామందిరంలో దేవుడిదగ్గర నిశ్చలంగా కూర్చుని దైవ ప్రార్థన చేస్తున్నది.

తండ్రి గదిలోకి తొంగిచూశారు ఆయన గురకపెడుతూ గాఢనిద్రలో వున్నాడు.

వంట యింట్లోకి వెళ్ళి ఫ్లాస్కులో వున్న 'టీని' కప్పుల్లో వొంచుకుని యిద్దరూ తిరిగి తమగదిలోకి వచ్చేసి ఫాన్ క్రింద సోఫాల్లో కూర్చుండి పోయారు. క్రితంరోజు ఈ సమయం అప్పుడు వుమేష్‌తోబాటు అర్థంలేని తిరుగుడు తిరిగి చివరికి లైబ్రరీనుంచి యింటి మొహం పట్టారు. కానీ యివాళ ఉమేష్ చాలా ఉత్సాహంగా, హాయిగా కబుర్లు చెబుతున్నాడు. శ్రీకాంత్ బుర్రలో కృష్ణమోహిని అన్నమాట పదే పదే వినిపిస్తోంది. 'ఆయనమాత్రం ?'

నాన్నగారేం చేసివుంటారు? మేనమామా మేనత్తా యిద్దరూ వస్తూనే వున్నారు పోనీ కులంలేని పిల్లని చేసుకున్నారేమో అనుకుంటే. అయితే ఆయనకి వెనకాల యేదైనా చరిత్రవుందా? వుంటే అదేమిటి? శ్రీకాంత్ ఆలోచనలు కళ్ళెంలేని గుర్రంలా పరుగులు పెడుతున్నాయి మెదడులో. చెదలుపట్టి మెదడు పూర్తిగా దొలుచుకు పోతున్నంత బాధగా వుంది.

అతను నిశ్శబ్దంగా గంభీరంగా శూన్యంలోకి చూస్తున్నాడు గది కిటికీ గుండా. హాల్లో అడుగుల చప్పుడు స్పష్టంగా వినిపిస్తుంది. ఒకటి కాదు నాలుగైదు అడుగుల ధ్వని. వీధిలో టాక్సీ తలుపువేసిన శబ్దం. ఉమేష్ టీ కప్పు టేబిల్‌మీద పెట్టేసి క్రిందికి వచ్చేశాడు. శ్రీకాంత్ ఆలోచనల గొలుసు తెగిపోయింది. అతనూ తమ్ముడి వెనకే హాల్లోకి వచ్చేశాడు రెండేసిమెట్లు దాటేసి.

క్రిందిహాల్లో రాధిక సామాన్లన్నిటి తీసి హోమూలగా పెడుతోంది.

అన్నదమ్ముల సంతోషానికి అవధి లేదు. రాధిక చెప్పా పెట్టకుండా వచ్చేసింది. అకస్మాత్తుగా వచ్చేసి అందరి ఆశ్చర్యంలో ముంచేసింది. రాధిక వెంట వున్న నందగోపాల్ యిప్పుడు దాదాపు చాలా యేళ్ళకి చూసినవాళ్ళు గుర్తుపట్టడం కష్టం అయే విధంగా మారిపోయాడు. అతను యిదివరకటికన్నా చాలా లావు అయాడు. ఫారిన్ వెళ్ళి రెండేళ్ళు వున్నందువల్ల పక్వానికి వచ్చిన యాపిల్ పండు రంగులో వున్నాడు. అతను మీసాలు కొత్తగా పెంచాడు. యెదుటి వ్యక్తుల్ని సవాల్ చేస్తున్నాయి అవి అతని అందం తీప్ మీసాల టివల్ల రెండురెట్లు పెరిగింది.

రాధిక చిన్నప్పుడు యెలా వుంది యిప్పుడూ అలాగే వుంది. కొదిగా వయసు తెచ్చిన మార్పు తప్ప మరేమీ లేదు. పట్టు చీర కట్టుకుని మెడమీదికి కొంచెం యెత్తుగా బర్మాముడి వేసుకుంది. మెళ్ళో పుస్తెల గొలుసు తప్ప యింకే ఆభరణాలూ లేవు. ఒక చేతికి వాచీ, మరో చేతికి బంగారు కంకణం. నుదుట తిలకంతో అతి నాజూకుగా, ముట్టుకుంటే మాసిపోతుందేమోనన్న భ్రమ కలిగిస్తోంది.

తల్లీ తండ్రీ యిద్దరూ అందగాళ్ళే. తండ్రి తరపున శరీరసౌష్టవాన్నీ, తల్లి రక్తంనుంచి అందచందాలనీ కొగలించుకుని మరీ పుట్టింది గంగ. తండ్రి కోరిక ప్రకారం మెడిసన్ చదువుతున్నది. యిప్పుడు మూడో సంవత్సరంలో వుంది. ముక్కుకి పక్కగా పై పెదవికి కొద్దిగా పైభాగంలో పెసరగింజంత పుట్టుమచ్చ గంగ అందాన్ని రెట్టింపు చేస్తోంది. రెండు జడలు వేసుకుని మామూలు చీర కట్టుకుంది యెదురు వచ్చిన అన్నదమ్ములిద్దరూ మాట్లాడడం మరిచిపోయారు. ముగ్గుర్నీ మార్చి మార్చి చూస్తూ.

నందగోపాల్ పలకరింపుగా 'హలో అర్ యూ,' అని అడిగాడు. యిద్దరూ సమాధానం యిచ్చి 'రండి, రండి,' అన్నారు అప్పుడు తేరుకున్నట్టు.

చెల్లెలు యింత అకస్మాత్తుగా కనీసం వుత్తరం అయినా రాయకుండా రావడం చటర్జీకి ఆవిడ అంతరార్థం యేదో అంతు

పట్టలేదు. గోవిందకి రాధిక రాకే యేను గును యెక్కించినంత సంతోషాన్ని యిచ్చింది.

యిల్లు సందడిగా పెళ్లివారింటిని మరిపిస్తోంది. చటర్జీ రెండురోజుల తరువాత పథ్యం తిని కులాసాగా తిరుగుతున్నాడు.

ఆదివారంనాడు డైనింగ్ టేబిల్‌మీద అందరూ ఒక్కసారే భోజనాలకి కూర్చున్నారు. చటర్జీ కలుపుకున్న అన్నాన్ని చేతిలోకి తీసుకుని నోటికి అందించబోతూ ఆగి గంగవైపు చూసి 'యేమోయ్‌గంగా బావలిద్దరిలో యెవర్ని యెన్నుకుందామని వచ్చావేమిటి?' అని అడిగాడు.

గంగ కనుబొమ్మలు అతనా ప్రశ్న వేసి వేయడంతోనే ముడిపడి పోయాయి. దృష్టిని తల్లివైపుకి తిప్పింది. రాధిక నవ్వేసి 'చిన్నపిల్ల దానికేం తెలుస్తుందన్నయ్యా. నన్నడుగు నేను చెబుతాను' అన్నది.

'చిన్నపిల్లపాపం. పాలు తాగుతోందా యేమైనానా? మెడిసన్ చదువుతున్న కూతుర్ని నువ్వు పాపాయిలా చూడడం బాగులేదు రాధీ. ఛాయిస్ యిస్తున్నాను. ఆన్సర్ చెప్పిందుకేం?'

'నీ ధోరణి గమ్మత్తుగా వుందన్నయ్యా. ఛాన్స్ యివ్వడం యేమిటి? నా వాళ్ళ అది నాయెత్తున పెరిగి పోయిందని అభిప్రాయం మార్చుకుంటానని అనుకుంటున్నా వేమిటి? అదేంలేదు శ్రీకాంత్‌ని అది చేసుకుంటుంది. వాడి ఫోటోకి వెండి ఫ్రేమ్ కట్టించి టేబిల్ మీద పెట్టుకుంది. పొద్దుటే లేవగానే విలువైన్ శ్రీనివాసుడి ఫోటో చూసి ముందు నీకొడుకు మొహమే చూస్తుంది. దేవుడిని ఆరాధిస్తున్నట్లే ఆరాధిస్తోంది నా కూతురు' రాధిక మొహంలో గర్వపు రేఖలు దోబూచు లాడసాగాయి.

చటర్జీ తలెత్తి చూశాడు చుట్టూ. అందరూ చాలా కుతూహలంగా వింటున్నారు ఆ ధోరణి. అతను నెమ్మదిగ అన్నాడు: 'అఫ్‌కోర్స్ నువ్వన్నది రైటే కాదనను. కానీ దాన్ని అడిగి తెలుసుకుందాం అని.'

రాధిక మొహంలో రంగులు యేర్పడ్డాయి. అన్నం కలుపుకుని గంగ శ్రీకంగా తింటున్నదేకాని ఓచిని గ్రహించడం



ఒక బేతింగ్ డ్రస్ డిజైన్‌లో మిస్ బ్రిట్ [నాఫెన్]

తప్పు

[illegible]. ముద్దుపెడుతున్న పెదుల నోటికి అందిస్తున్నాయి. పళ్ళ నముల తున్నాయి. మెదడుమాత్రం స్తబ్దంగా వుండిపోయింది. నందగోపాల్ మొదటి నుంచి మితభాషి. యివాళే అతను ప్రప్రథమంగా సంభాషణలోకి తలదూర్చాడు.

'బావగారు యివాళ ప్రొత్తగా మాట్లాడుతున్నారు. కొడుకు యింజనీరు కాగానే ఫారిన్ పంపే సూచనలు యేమైనా చేస్తున్నారా యేమి? ఒకవేళ మీ వుద్దేశ్యం అదే అయితే మాకూ సంతోషమే. మీరు కష్టం యింత కావాలని చెల్లెలు కనుక రాధికని అడగలేక పోవచ్చును. గంగ నా కూతురు. నా దగ్గరనుంచి వనూలు చేసు కోవడానికేమండి? నేనెలాగూ పైవాడినే కదా'

చటర్జీ ఉలిక్కిపడ్డాడు. 'మీరు నన్ను అపార్థం చేసుకుంటున్నారు. డబ్బుకోసం కాదు బావగారూ. నాదగ్గర భగవంతుడి దయవల్ల డబ్బు పుష్కలంగానే వుంది. నేను డబ్బుకోసం కక్కుర్తి పడడంలేదు.'

'మరి? మీ వుద్దేశ్యం తెలుసుకోవాలి కదా మేము?'

గోవింద వద్దిస్తోంది మౌనంగా. విషాదం పూర్తిగా ఆవిడ మొహంలో స్పష్టంగా ద్యోతకమౌతోంది. రాధికకి యిన్నేళ్ల తరువాత అన్నగారి స్వభావం యేమిటో అంతు చిక్కడం లేదు.

రాధికకి వుద్రేకంతో మొహం యెరుపు రంగుకి మారిపోయింది. అన్నపట్ల అసహ్య భావం యేర్పడిందాక్షణంలో. కాని నిగ్రహంగా భర్తవైపు మాస్తూ అతనికే మాట్లాడేందుకు అవకాశం యిచ్చింది. నందగోపాల్ చాలా తెలివైనవాడు. అతను తక్కువగా మాట్లాడతాడు. అందుకే అతని తక్కువ మాటలు వృధా కావు.

'చూడండి బావగారూ మేము యిద్దరిమూ డాక్టర్లమే. దైవానుగ్రహంవల్ల మా కోరికకూడా గంగ తీరుస్తున్నది. యీ కాస్మొపాలిటన్ రోజుల్లో గంగ పెళ్ళి మాకేమీ పెద్ద తీరని సమస్య కాదు. కానీ మొదటినుంచీ మేము శ్రీకాంత్‌మీద ఆశలు పెట్టుకున్నాం. మా ఆశలు నిరాశలౌతాయనే అనుకోలేదు. మరో సంగతి... చిన్న తనంలో ఈ పెద్దవాళ్ళు కావాలని తెలిపి దేనికో తప్పులు చేస్తుంటారు. పిల్లలకి పుడుతూనే ని మొగుడు వీడు, నీ భార్య యిది అని దేనికో పాయింట్ అవుట్‌చేసి లేనిపోని ఆశలు క్రియేట్ చేస్తారు. తీరా పెద్దలయేక రాత లేనిధంగా తారుమారై పోతాయో గ్రహించరు. మనకేమండి నిక్షేపంలా వుంటాం. లేత హృదయాల్లో రగిలే జ్వాలల్ని ఆపేందుకు నిమిత్త మాత్రులం కనుక మాకేమీ తెలీదని తప్పించుకుంటాం. గాజుపాత్రలా పగిలిపోయే ఆ మనసుల్ని మనం అతకలేము. లెట్ యిట్ బి. మేము వచ్చిన కారణం యిప్పుడు చెప్పక తప్పదు' అన్నాడు గంభీరంగా.

చటర్జీ దొంగతనం చేశాక పట్టుబడిన వాడిలా అయిపోయి అక్కడికి యెవరూ గుర్తించకుండా జాగ్రత్తపడ్డాడు.

నందగోపాల్ ప్రారంభించాడు. 'మా అమ్మా నాన్నా పెద్దవాళ్ళయ్యారు. వాళ్ళు గంగకి పెళ్ళిచేయమని తొందర చేస్తున్నారు. యీ సంబంధం కాకపోతే మరో సంబంధం అనుకునేందుకు పైవాళ్ళం కారుకద మీరు. యింతకీ మీరు శ్రీకాంత్‌కి గంగను చేసుకుంటారో లేదో కనుక్కునేందుకు వచ్చాము.'

చటర్జీ మాట్లాడలేదు చాలాసేపటి వరకూ. శ్రీకాంత్ గుండెలు దడదడలాడుతున్నాయి. ఉమేష్‌కి తండ్రి ప్రవర్తన వింతగావుంది. గోవిందకి మనసులో యిన్నాళ్ళూ లీలగా మెదిలిన భావానికి యిప్పుడు సాదృశ్యం యేర్పడి పటిష్టంగా పాతుకు పోయింది. రాధిక చేతిని తువ్వాలుతో కడుక్కుని అన్నని వుద్దేశిస్తూ అంది. 'మేనత్తగా నాకు రైట్ వుంది. శ్రీకాంత్‌ని నేను చిన్నప్పటినుంచీ నా కూతురుకోసం నిర్ణయించిన వరుడనే అనుకున్నాను. యివాళ నువ్వూ, వదినా యిద్దరూ కలిసి అడ్డం వచ్చినా యీ పెళ్ళి జరిగి తీరుతుంది. చిన్నప్పుడు బజార్లో కీయిస్తే ఆడే బొమ్మని తీసుకురమ్మని నేను చెబితే జేబులో డబ్బులేకపోయినా తంటాలు పడి తెచ్చేవాడివి. అటువంటిది నా చిన్న కోరికని తల్లితండ్రీకన్నా గారాబంగా చూసిన నువ్వు కాదనవనే నమ్మకం వుంది. వున్నది కాబట్టి యింతదూరం పని కట్టుకుని వచ్చాను.' రాధిక యిన్నేడూ యేడవలేదు. విష్ణుమూర్తిని గాఢంగా ప్రేమించి ఆ ప్రేమ విఫలమై గోవిందని చేసుకు వచ్చినప్పుడు కూడా కన్నీరు కార్చలేదు. అతను పోయినప్పుడు ఆత్మీయుడిని పోగొట్టుకున్న దుర్భరమైన బాధని దిగమింగింది. విష్ణుమూర్తితో రాధిక నేనాడూ ప్రేమకలాపాలు సాగించలేదు. నంభనగా మనసులో అతని రూపానికి ఆరాధన చేయసాగింది. శ్రీకాంత్‌ని తన బిడ్డకి చేసుకుంటే చచ్చిపోయిన విష్ణుమూర్తిని యే తరంలోనూ మరిచిపోలేమనే వెర్రి భ్రమ పెట్టుకుంది. ఆ ఆశలు యిప్పుడు నెరవేరవేమోననే భీతితో డగ్గుత్తిక పడింది. గొంతు గాద్గదికం అయిపోయింది. నందగోపాల్ భార్యని గమనిస్తూనే వున్నాడు. అతనికి రాధికపట్ల గల అనురాగం అంతులేనిది ?

చటర్జీ మౌనంగానే వూరకున్నాడు అప్పటికీ.

గోవింద అన్నది : 'ఛ! రాధికా! కంట తడిపెట్టడం మంచిదికాదు. యిప్పుడు ఆయన అలా అన్నారు కానీ చిన్నప్పటి నుంచీ మీ మాటని యెన్నడైనా త్రోసివుచ్చడం జరిగిందా? మీకు నేను యిస్తున్నాను భరోసా'

రాధిక పేలవంగా నవ్వింది: 'భరోసా... యిప్పటిదికాదు వదినా అన్నయ్య యిచ్చిన భరోసా. దాదాపు యిరవైయేళ్ళు దాటి పోయింది. ఆ భరోసాతోటే నిశ్చింతగా వున్నాము యిన్నాళ్ళూ. కానీ యిప్పుడు చూడు ... నువ్వు యిస్తున్న భరోసా అన్నయ్య యిచ్చిన దానికన్నా దృఢం అయినదేమీ కాదు.'

గంగ నిశ్చలంగా శ్రీకాంత్ కళ్ళల్లోకి చూసింది. భోజనాల దగ్గర యేర్పడిన సంభాషణ యింటిని పూర్తిగా గాంభీర్యం అయిన వాతావరణంలోకి దింపేసింది.

చేతులు కడుక్కుని భారంగా లేచారు అందరూ.

సాయంత్రం కాఫీ టిఫిన్‌లు పూర్తయాక గంగ అన్నది: కలకత్తా పూర్తిగా చూడనిదే వెళ్ళద్దమ్మా. ఒ సారైనా కనీసం కలకత్తా చూశానని ఫ్రెండ్స్‌తో చెప్పడానికైనా వుంటుంది.'

చటర్జీ యీ మాట విన్నాడు. విని

'శ్రీకాంత్ ఉమేష్ యివాళ్టి నుంచీ దాన్ని తీసుకుని దక్షిణేశ్వర్, కాళీఘాట్ బొటానికల్‌గార్డెన్, నస్కర్ బాడీలో జోడామందిర్, గరియర్ మార్ట్ తీసుకు వెళ్ళి చూపించిరండి. శాంతినికేతన్‌కి కాలేజీ సెలవు పెట్టి మరీ తీసుకు వెళ్ళండి,' అన్నాడు.

అతని మాట పూర్తి కాలేదు కృష్ణమోహిని గుమ్మంలో నిలుచుని 'మరి నన్ను మావయ్యా,' అని అడిగింది.

కృష్ణమోహిని చిన్నతనంలో రబ్బరు బంతిలా చూడ ముచ్చటగా వుండేది. చటర్జీకి చంటిపిల్లలంటే యెనలేని మమకారం కారణంగా ఆ పిల్లని యెన్నడూ దింపేవాడు కాదు. అలా ఆ పిల్ల అతని వొడిలో పెరిగి పెద్దదైంది. కాలం తెచ్చిన మార్పో లేక మానసికమైన జాడ్యం ఆవరించడం వల్లనో చటర్జీ యివాళ మనసుకి బానిస అయిపోయి తను చేస్తున్న పనులు తనకే అంతు బట్టని విధంగా మారిపోయాడు. కృష్ణమోహినికి అతని దగ్గర చనువు కనీసం గోవింద యిన్నేళ్ళ సాహచర్యంలోనూ సంపాదించలేక పోయింది.

కృష్ణమోహిని ఆ విధంగా అడగగానే అతని గొంతులో పచ్చి వెలక్కాయ అడ్డంగా చిక్కుకున్నట్లయింది. చటర్జీ చివరికి యేదో నిశ్చయానికి వచ్చేసినవాడిలా 'మహారాణివి తల్లీ నువ్వు. నిన్ను తీసుకు వెళ్ళకుండా వాళ్ళనే పంపిస్తే నన్ను కలకత్తా మహానగరం నుంచి తేలికగా గెంటేస్తావని తెలీదూ', అన్నాడు.

శ్రీకాంత్ ఉమేష్‌ల ఆనందానికి అవధులు లేవు.

మర్నాటి నుంచి వరుసగా అన్ని ప్రదేశాలూ చూడడం ప్రారంభించారు వలుగురూ. కృష్ణమోహినీ, గంగా అప్తమిత్రుల మాదిరి అయిపోయారు.

గరియర్ మార్ట్‌కి వెళ్ళినప్పుడు గంగ వేరుశనక్కాయలు కొనుక్కుని తింటూంటే శ్రీకాంత్ నవ్వి 'వేరుశనక్కాయలు మీ వూళ్ళో వుండవా,' అని అడిగాడు.

కృష్ణమోహిని గంగ తరఫున వకాల్తా పుచ్చుకుంది! అబ్బే వుండవు. మీ కలకత్తాలోనే దొరుకుతాయి. ఒకటి తక్కువ యెక్కువా కాదు గారియల్ మార్కెట్‌లో మరి ఉమేష్ సోమ్పూరీలు తినటం దేనికోయ్.'

శ్రీకాంత్ మరోసారి నవ్వి సోమ్పూరీలు తినడంతో మునిగి పోయాడు.

కృష్ణమోహినిని ఉమేష్‌కి యిచ్చేరనే సంగతి గంగకి తెలుసు. ఉమేష్ దూరంగా నిలుచుంటే అతని వైపు చూస్తూ 'మిమ్మల్ని యెక్కడ వదిలేయమంటావా బావా. నోట్లోంచి మాటే రావడం లేదు నీకు. యిన్నాళ్ళయింది ఒక్కసారి కూడా పెదవి విప్పడం చూడలేదు. మేము యిద్దరం డిన్నర్ చేస్తున్నాం కదూ' అన్నది.

ఉమేష్ తలెత్తాడు! 'అంటే మమ్మల్ని వెళ్ళి పొమ్మనేగా? బాగుందీ వుంది యిద్దరం నేతాజీ సరోవర్‌కి వెళ్ళి వస్తాం మీరు యిక్కడే వుండండి.'

నలుగురూ చిన్నగా నవ్వుకున్నారు.

(ఇంకా ఉంది)

ఆస్తి పంపకాలు

సూర్యం



'అమ్మ దగ్గర్నుంచి కబురేమైనా వచ్చిందోయ్?' లోపలకు వస్తూనే ప్రశ్నించాడు సూర్యనారాయణ.

'కబురేమిటండీ! మీ తమ్ముడుగారు టెలిగ్రామిచ్చారు.' అంటూ కమల భర్త చేతిలో కాగితముంచింది.

'మదర్ సీరియస్. స్టార్ట్ యిమ్మీడియేట్లీ!'—చందు—అని మూడే మూడు మాటల టెలిగ్రాం చదువుకుని దానిపై పోస్టలు ముద్ర చూశాడు సూర్యనారాయణ. నిన్నటి తేదీ ముద్ర కనుపించింది. ఆఫీసు అడ్రసుకు చేశాడు.

'ఎవరిచ్చారిది?' ఆలోచిస్తూ ప్రశ్నించాడు.

'మీరిచ్చిన సెలవు కాగితం ప్యూనుకిచ్చి పంపాను. యిప్పుడే అతను, ఇది మీకు రాత్రి వచ్చిందట పట్టుకవచ్చి యిచ్చాడు.'

'రాస్కెల్స్! రాత్రనగా వచ్చిన టెలిగ్రాం యిప్పుడా యిచ్చేది? తొందరగా కండువా అందుకో ఆఫీసుకు వెళ్ళివస్తాను.'

ఆఫీసులో అడుగిడుతూనే 'ఎవరయ్యా నైట్ వాచ్‌మనూ?' అరిచాడు.

సెలవు పెట్టాడు—ఆఫీసుకు రాడు—యివాళన్నా సర్దాగా గడుపుదామని ఒకరి సీట్లో వొకరు కూచుని కబుర్లు చెప్పుకుంటూ, 'టీ'లు ఆర్డర్లపైన ఆర్డర్లిచ్చుకుంటూ—కూనిరాగాలతో కాలక్షేపం చేస్తున్న గుమాస్తా బృందం ఒక్కసారిగ 'పి.ఏ.గారొచ్చార్రోయ్' అనీ 'యీ అగ్గిపెట్టె దాయరా' అని ఒకడు, రైటింగ్ పాడ్‌ల క్రిందకు చేతిలోని శృంగారం మొదలుగాగల వివిధ వార, పక్ష, మాస పత్రికలు నెట్టూ మరికొందరూ, ఆయా భంగిమలు మొత్తం పదునెనిమిది రకాలనూ ఉపసంహరించుకొని, ఎక్కడి వాళ్లక్కడ సర్దుకునేలోగా—

'ఎవరయ్యా! వాచ్‌మనూ!' అంటూ రెండోసారి గుర్రుమన్నాడు సూర్యనారాయణ.

'సార్! రామయ్య, అహ నర్సయ్య... అబ్బె నిన్న శుక్రవారం కదా గోవిందులు సార్' అన్నాడు 'నేను ధైర్యం గలవాణ్ణి' అని భావించుకుంటున్న ఒక అప్పర్ తరహా క్లర్కు.

'పిలిపించు ముందు.'

'వాళ్ళిల్లు నాకు తెలీదే! ఎలా పిలవను సార్?'

'మిమ్మల్నెవడు పిలవమన్నాడండి! ప్యూన్ని పంపవయ్యా!' ముందు 'అండీ'తో మొదలిడి, 'అయ్యా'తో ముగించడంలో గట్టి పాండిత్యం వుంది సూర్యనారాయణకు.

వాచ్‌మన్ వచ్చేలోగా ఒక్కరొక్కరే 'ఏమిటి సార్? ఎందుకు సార్? ఏవన్నా సార్...పోయిందా?' అంటూ యిలాగల్లా మూగారు చుట్టూతా ఎక్కడలేని ధైర్యంతో!!

'అది కాదు! చూడండయ్యా! రాత్రనగా టెలిగ్రామొస్తే యిప్పుడటయ్యా నాకు పంపేది? రాత్రికి రాత్రి వచ్చి యివ్వద్దూ. మామూలు కార్డుముక్క పంపినట్లు పంపాడు.'

'ఏమనొచ్చిందనీ' అడుగుదామనుకుంటూనే 'అడగాలా వద్దా?' 'ఆయన ప్రస్తుతపు మూడ్ ఏమిటో?' అని ఆలోచించుకుంటూ 'యిక లాభం లేదు. అడిగితే గయ్యిమంటం ఖాయం,' అని నిశ్చయించుకునేలోగానే—సూర్యనారాయణే టెలిగ్రాం పై ముద్ర చూపుతున్న సమయంలో 'అందులో యేముందో చూడు' అన్నట్లు ఆ ముద్ర చూస్తున్నవాడి శరీరంలో అందిన చోటల్లా అందరూ గిల్లటం మొదలుపెట్టారు.

అతడప్పుడే అందులోని వార్తను చేరేశాడు అందరికీ.

'అమ్మయ్య, సెలవుపెట్టి వస్తే వచ్చాడు మళ్ళీ పంపచ్చు' అన్నట్లు ఒకళ్ళ తర్వాత ఒకళ్ళు—

'మీ మదర్ రాజమండ్రిలో కదు సార్ వున్నది?' అనీ,

'రాజమండ్రి ట్రైను పొద్దున్న పదింటికే వెళ్ళుంటుంది సార్!' అని మరొకడూ అనేంతలో—

'హైదరాబాదునుండి రాజమండ్రి ఎక్స్‌ప్రెస్సు ఎక్జాక్టుగా పన్నెండున్నరకు స్టేషన్లో బయలుదేరుతుంది సార్, యిక్కడ్నించి సరిగా సిక్సవర్స్ జర్నీ—ఎక్కడా ఆగదు. సరిగ్గా అయిదున్నరకల్లా చేరుస్తు' ట్రైను వెళ్ళుంటుందన్నవాడికాలు పచ్చడయ్యేట్లు తొక్కుతూ, అక్కడే గల మరో అధమ తరహా మనిషి 'ఈయన ఎక్కడ ప్రోగ్రాం కాన్సలు చేసుకుంటాడో' నని కంగారుపడుతూ అన్నాడు.

ఇంతలో నదరు గోవిందులు పేరు గల వాచ్‌మను గుండెల్లో పడ్డ రాయిని సరిచేసుకుంటూ, ఎదురుగా ఆపద్ రక్షణ కోసం అందరూ కలిసి యేర్పాటు చేసి కొన్న ఏడు కొండల వాడి వైపుకు చూస్తూ—

'నమస్తే సార్! పిలిచారు...'అన్నాడు.

'ఏమయ్యా, నీకసలు దేవుడు బుద్ధిచ్చాడా?'

'నీకు బుద్ధుందా?' అని డైరెక్టుగా అడక్క నీదెందుకు మధ్యలో? అని 'సిబ్బంది' ఆలోచిస్తున్నంతలోనే—

'రాత్రనగా వచ్చిన టెలిగ్రాం అప్పుడే యెందుకు తెచ్చివ్వలేదు? ఎంతో అర్జంటయితేనే గదూ యిచ్చేది?' టెలిగ్రాఫ్ శాఖపైగల కొండంత నమ్మకాన్ని గుమ్మరిస్తూ దబాయించాడు.

'అసలు రాత్రి నువ్వు ఆఫీసులో వున్నావా? లేకపోతే.....స మా ధా నం చెప్పవేం?'

'ఏది సార్ మీరాగందే!' అని నాలుక చివరివరకూ వచ్చి రావడంతోనే—'ఏయ్! నీ యెదురుగా వున్నది 'పి. ఏ.' గారు. నీ జీతం కోస్తారు. జాగర్త' అన్న ఆలోచన ఆ మాటను 'సో లోపలకు' అని వెనక్కు నెట్టేసింది. చివరకు వుత్తినే నాలుక చప్పరించడం మిగిలింది.

'జవాబు చెప్పవేం?' అని గుద్దురిమే సరికి—

'పాపం పేరా వైస్ రిమార్క్స్)...... మొత్తం మూడిట్లకూ సమాధానం ఆలోచిస్తున్నాడు కాబోలు' అని యిందాకటి ధైర్యం గల అప్పర్ తరహా మనిషి తన లోని భావాన్ని పైకి అనేదామని అనుకుంటుండగనే 'పీఏ' గారి గుద్దు మళ్ళీమళ్ళీ వురముడంతో ఆ పిడుగు తను భరించలేనని—ఆ ప్రయత్నం విరమించేసుకున్నాడు.

'లేదు సార్! ఇంగ్లీషు నా కర్థం కాలేదు సార్!' అని మాత్రం చాక్‌లెట్స్ అంటం పూర్తి చేసిన పిల్లవాడిలా—సమాధానం యిచ్చాడు వాచ్‌మన్.

'ఇదుగో, మిష్టర్ చంద్రమౌళీ ఇతనికి వెంటనే చార్జిషీటివ్వండి.'

'ఏదోలెండి సార్......' అని నీళ్ళు నములుతున్నంతలో—

అస్తిపంపకాలు

'సాయంత్రం నాల్గింటికల్లా పైపు చేయించివ్వండి. వెంటనే 'పుటప్' చేయ్' అంటంతోనే...

'గోవిందా! అయితే ఈ రోజు ఇక్కడే తగ్గలడతాడన్నమాట!' అనుకుని కుక్కిన పేనల్లే మాట్లాడకుండా ప్రక్కకు పోయాడా 'మిష్టరు' సిరాబుడ్డిని వెదుక్కుంటూ. ఆ వాచ్‌మాన్‌కు చార్జిషీటిచ్చి, అతని 'ఎక్స్‌ప్లనేషన్' తీసుకుని తిరిగి 'వార్నింగిచ్చి' బ్యాంకులో డబ్బు తెప్పించటానికి బ్యాంకువాళ్లు 'స్ట్రయికు' చేస్తున్నందున గుమాస్తాలే భక్తితో 'అప్పు'గా అంటూ ఇచ్చిన పైకం పుచ్చుకుని రోజుగంటె అర్ధ గంట ముందు—అంటే అయిదున్నరకు—'ఈపాటికి రాజమండ్రి చేరేవాడు' అని అక్కడి జనావళి తలపోస్తున్న వేళకు—ఆఫీసు గేటు దాటి బయటకు వచ్చాడు సూర్యనారాయణ.

బయటకు వచ్చిన సూర్యనారాయణ ఆలోచిస్తూ నడువసాగాడు. ఇప్పు డతనికి టెలిగ్రాంలోని మాటల అర్థం స్ఫురించింది. 'మదర్ సీరియస్సు' అంటే అమ్మకు సీరియస్సుగా వుంది. 'నిజంగానా?' ఇందులో అబద్ధం ఏమీ లేదూ? తన మదర్‌కే! సీరియస్సే! అహఁ నిజమయ్యుండక పోవచ్చు. మరి టెలిగ్రాం యిచ్చిం దెవరూ? హాఁ! చంద్రంగాడా? బ్లడీ రోగ్ అబద్ధం యిచ్చుంటాడు. వాడి ప్లాను నాకు తెలియదూ. రెండవ ఆయుధంగా 'టెలిగ్రాం' ను ప్రయోగించాడు.

అవునూ...పదిరోజుల క్రితం 'అమ్మకు ఒంట్లో బాగోలేదు. 'నీ మీద బెంగగా వుండిందట. నిన్ను చూడాల్నంటోంది. రేపు శుక్రవారంనాడు ఉదయం రైలుకు పంపుతున్నాను. సాయంత్రానికి అక్కడికి చేర్తుంది. స్టేషనుకు వచ్చి 'రిసీవ్' చేసుకోవలసిందీ' అని వ్రాశాడు.

దానికి తను వాడి 'ప్లాను'కు విరుగుడుగా— 'అమ్మకు శరీరం కులాసా లేదంటున్నావ్, రైళ్లు, బస్సులు ఏవీ వేళకు వచ్చి చావడంలేదు. ప్రస్తుతం ఆవిడ ఒక్కర్తి ప్రయాణం చేయలేదు. కాబట్టి నేనే పిలుచుకుని వచ్చి వెళ్తాను. పంప నవసరం లేదు' అని తిరిగి కనీసం టెలిగ్రాం యిచ్చేందుకయినా వ్యవధి నివ్వకుండా, సరిగ్గా ఆ ఫలానా శుక్రవారం ప్రొద్దుటకు అందేటుల్లగా వుత్తరం వ్రాశాడు. మరిప్పుడీ టెలిగ్రాం ఎందుకు యిచ్చినట్టూ? ...

అర్థమయింది... ! ! !

సూర్యనారాయణ ఆలోచనలు, గతాన్ని నెమరువేసుకుంటూ, గత సంఘటనలకు, ప్రస్తుత టెలిగ్రాంకు అన్వయించుకుంటూ యిష్టం వచ్చినట్లు పడవ సాగాయి.

సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం ... అప్పటికి చంద్రానికి పెళ్ళయి రెండు సంవత్సరాలు, ఇద్దరు పిల్లలు. ఆడపిల్లలు అందునా. ఆస్తి పంపకాలుకు తండ్రిని ఒత్తిడి చేయడం సాగించాడు. వాడు విడిగా వుంటే తనెందుకు కాదనాల్నని సూర్యనారాయణా తనూ మరో వైపుండిగుంజాడు. తాడు మధ్యకు టుపుక్కున తెగింది. తెగిన త్రాటిని మెలవేసి తిరిగి పురులు కలుపునా మనుకున్నాడు కాని అవి అతుక్కోనందున అమలు పరచక తప్పలేదు తండ్రికి.

యిద్దరు కుమారులూ దయా దాక్షిణ్యంగా తల్లిదండ్రులిద్దరినీ సంవత్సరంలో మొదటి ఆరునెలలు చంద్రం పోషించేట్టు, తక్కిన ఆరునెలలు సూర్యనారాయణ పోషించేట్టు 'పంపకాలు' చేసుకున్నారు.

కాని సూర్యనారాయణకు తాను ముందు అంగీకరించినా జూన్ నెలాఖరుకల్లా 'ఈ ఒప్పందాలలో యేదో అన్యాయం జరిగిందీ' అని మనసు ఆక్రోశించటం మొదలయ్యేది.

అందుకు అతనికి కనుపించే పెద్ద కారణం — జనవరినెల మొదట్లో నే 'అమ్మా! చెల్లాయికి నిన్ను చూడాలనని వుందట. రమ్మని వుత్తరం వ్రాయించిందీ' అంటూ చెల్లెలింటికి తల్లిని చంద్రం పంపించెయ్యడం, తల్లి చాలా కాలం తర్వాత వచ్చిందని ఆదరంగా చూసే ఆ కూతురు దగ్గరున్న ఆవిడకు భర్త ఎలా గున్నారో, అసలే 'బడ్ ప్రెషరూ' అని గుర్తుకువచ్చి చంద్రం యిల్లు చేరేవరకు మార్చి నెలాఖరవడం

జరిగేది:

ఏప్రిల్ మొదట్లోనే 'నాన్నగారూ! ఈ దరిద్రపు 'క్వార్టర్సు'కు పెంకు లయినా లేవు. వెధవరేకులు. పొడుమెండలు కాల్చుకు తింటున్నాయి. ఈ అగ్గికి మీ 'నెత్తురుపోటు' యెక్కువవుతుంది. హైదరాబాదులో వాతావరణం చల్లగా మీకు సరిపోతుంది. అక్కయ్య దగ్గరకు వెళ్ళిరండి. దానికీ పుట్టింటివాళ్ళం నివ్వారం ఒక్కసారన్నా సంవత్సరంలో కన పడక పోతే చిన్నబుచ్చుకుంటుంది' అంటూ ఆయన యిష్టాయిష్టాలతో పని లేకుండానే హైదరాబాదు రైలెక్కించి— పెద్ద బావగారికి అప్పుడే టెలిగ్రాం పారేయ్యడం అలవాటు చేసికొన్నాడు. 'ఇప్పుడు ట్రైను దగ్గరకువచ్చి 'రిసీవ్' చేసుకోడానికి తీరికలేదు. ఈ నెలాఖరు దాకా 'టూర్' వెళ్ళక తప్పదూ. అదీ యిదీ' అంటూ సరిగ్గా 'జూన్' నెలాఖరుకు ఆయన్ను యిల్లు చేర్చుకోవడం—వెంట అన్నయ్య 'వాటా' వచ్చిందంటూ యిద్దర్నీ సూర్యనారాయణ దగ్గరకు టెలిగ్రాంతో సహా పంపడం చేసేవాడు.

ఈ వరస రెండేళ్ళు భరించిన సూర్య నారాయణకి తన అయిదడుగుల నాలుగంగుళాల శరీరంలో ఎక్కడో, ఏమిటో, బాధగా 'కలుక్కు' మంటం నానాటికీ అధికం కాజొచ్చింది. చివరకు తనూ యికనుపేక్షించి లాభంలేదని, 'ఈ సంవత్సరం గోదావరికి వరదలు తప్పక వచ్చేట్లుగా వున్నాయనీ—ముంపు వూళ్ళోకి వస్తుందనీ, ఈ యేడు వానలిక్కడ యెడ తెరపి లేకుండా పడుతున్నాయనీ, ఈ ముసుర్లో అమ్మ తిరగడం అంత మంచిదికాదనీ—' మూడురోజులకు నాలుగు కార్డుల చొప్పున వ్రాస్తూ ఆగస్టు నెలాఖరు సెప్టెంబరు మొదలునాకా నెట్టుకవచ్చి, శరీరంలో కలిగిన యిదివరకటి బాధ కొంతలో కొంత వుపశమనం పొందినట్లు 'ఫీ' లయ్యేవాడు.

వరదలొచ్చినప్పుడు పొలాన్ని కాపాడుకొంటూ తగ్గగనే బలంపెట్టి కొత్తరకం పంటలు పండించడం, వేసవికాలం కూడా 'ఎలక్ట్రిసిటీ పంపుసెట్టు'తో రెండవపంట తయారుచేయడం — యిలా వరుసగా అన్నదమ్ములిద్దరూ భారతదేశపు ఆహార సమస్య తీర్చడంకోసం అధికోత్పత్తులు సాధిస్తూ పెరిగిపోతున్న

…ళ్ళిచూసి పుష్పించగి పొయ్యారు. కానీ …పంటలిస్తున్న పొలం తమ కెక్కడి …ని ఆలోచించే తీరికా, తమకి భూముల్నీ …మ పుట్టుకనూ ప్రసాదించిన తల్లి

అస్తిపంపకాలు

దండ్రి ఆరోగ్యం నానాటికి క్షీణించడం గమనించే వోపికా, యిద్దర్లో ఎవరికీ లేకుండా పోయాయి.

ఈ విధంగా తండ్రి యిచ్చిన ఆస్తిని రెట్టింపు చేసుకునేనాటికి ఆరేళ్ళుగ్గిరున కాకపోయినా కొంచెం నెమ్మదిగా నయినా తిరిగాయి.

ఇంతలో పదిరోజుల క్రితం చంద్రం దగ్గరనుంచి తల్లిని ముందు పంపుతున్నట్లూ తర్వాత — అంటే జూలై యింకా రాలేదులే - అనేట్లుగా — తండ్రిని పంపుతానని తమ్ముడు వ్రాసిన వుత్తరానికి — తిరుగు సూర్యనారాయణ వుత్తరం వ్రాశాడు.

అయినా చంద్రంగాడు టెలిగ్రాం యిచ్చాడూ అంటే — తను 'త్వరలో వస్తా' నని వ్రాసినదానికి ఈ పథకం వేశాడేమో! అయితే తను వెళ్ళడం అప్పుడు వాడి ముందు వెర్రివాడవడం కాదూ? అయినా ఒకసారి వెళ్ళి చూసి — ఏదో నెపంతో తిరిగొస్తే సరిపోతుంది.

ఇలా ఆలోచిస్తూ సూర్యనారాయణ యిల్లు చేరాడు.

'కమలా! త్వరగా బట్టలు సర్దెయ్. రాజమండ్రి వెళ్ళొస్తాను. 9 గంటల ఎక్స్‌ప్రెస్‌కు వెడతాను తొమ్మిది గంటల ట్రైనుకు వెళితే నిద్ర వుండని మాట నిజమే అనుకో! అయినా ఒంటి గంట రెండింటికి యిల్లు చేరితే తిరిగి సాయంత్రానికి రావచ్చును' ఆలోచించుకుంటూ అన్నాడు సూర్యనారాయణ.

మెల్లిగా భోంచేసి, కాసేపు 'రెస్టు' తీసుకుని స్టేషనుకు బయలుదేరేసరికి వర్షం మొదలయింది. 'ఛీ! వెధవ వర్షం! వేళా పాళా లేదు' అని లోపలకు వచ్చి కూర్చొని తిరిగి బయలుదేరే వేళకు రైలు కూత వినిపించింది. 'ఇక లాభం లేదు. ఇది అందదు. పదకొండు గంటల రైలుకే' ననుకుంటూ 'ఒక గంటాగి లేపెయ్' అని భార్యకు చెప్పి నిద్ర కుపక్రమించాడు సూర్యనారాయణ.

పదకొండు గంటల కనుకొన్నది సరిగా ఒంటి గంటకు 'ప్లాట్ ఫాం' చేరింది. సూర్యనారాయణ బెర్తు మీద పడుకొని నిద్రకోసం ప్రయత్నించసాగేడు. అది రాక పోగా వెధవ ఆలోచనలు జోరీగల్లాగా, ఎంత వెళ్ళగొట్టినా వెళ్ళకుండా ముసర సాగేయి.

ఒకవేళ అమ్మకు నిజంగానే 'సీరియస్'గా వుందా? ఛ! మొన్న మార్చిలో వెళ్ళి చూసినప్పుడు బాగనే వుందికదా! ఇంతలోకే యేమొచ్చి పడిందిట ఆమెకు?

ఒక ప్రక్కకు ఒత్తిగిలి పడుకుందామని ప్రక్కకు తిరగబోయిన సూర్యనారాయణకు ఒక్కసారిగా గుండె ఆగినట్లయింది.

కుడికాలు మడతపడింది. పాదం అడుగు నుండి మోకాలువరకు నరాలన్నీ బిగుసుకుపోయాయి. ఒక్కసారిగా! అమ్మో! తాను ఒంటరిగా ప్రయాణం చేస్తున్నాడు. ఛ! ఎన్నిసార్లో అనుకున్నాడు యిలా ఒక్కడూ రాకూడదు అని! కాని తప్పటం లేదు. యీ నరాల్లాగే బిగుసుకుపోయి ఛస్తే! దిక్కులేని చావవుతుంది. తనకూ నలభై అయిదేళ్ళు పైబడుతున్నాయి. అందునా సూపర్ తిండి. చెట్టంత కొడుకుని కని దిక్కుమాలిన చావా తనకు?

సూర్యనారాయణ కాలు మెల్లిగా ముడుచుకున్నాడు. మళ్ళీ జోరీగల్లా ఆలోచనలు...

మొన్న మార్చిలో వెళినపుడు చంద్రంగాడు, అమ్మకు అప్పుడప్పుడు గుండె నొప్పి వస్తూంది, మందులు వాడాలి, ఒక పాతికుంటే యివ్వమని అడిగాడు. నన్నేనా! నా కళ్ళలోనే దుమ్ము కొడదామని చూశాడు. అరె! కంటెమురుగుండా హాయిగా తిని తిరుగుతుంటె ఆమెకి జబ్బేమిటి? తనా పిచ్చివాడు? 'ముందు మందులు తప్పనిసరిగా వాడు. తర్వాత యింటికి వెళ్ళగనే పంపుతాను' అని తప్పుకున్నాడు. మాట్లాడితే చాలు ఆమెకు నాపై ప్రేమ! ప్రేమ! యిదొకటే అంతా అనేది! అపును ఎప్పుడో చిన్నతనంలో పెద్దవాడని చెప్పి గారాబంగా చూసిన మాట నిజమే! అయితే!...

బండి నెమ్మదిగా రాజమండ్రి చేరే సరికి ఎనిమిది గంటలయింది. రిక్షా చేసుకుని యిల్లు చేరేసరికి జనమంతా గుమిగూడి వున్నారు. జనాన్ని తోసుకుని లోపలకు వెళ్ళి చూశాను. తల కట్టు పై

బిడ తండ్రి యేడుస్తున్నాడు.- తనకూ ఆగకుండా ఏడుపు వచ్చింది. కాసేపు ఏడ్చి, తర్వాత తెలుసుకున్నాడు. ఖచ్చితంగా ఉదయం ఏడు గంటలకు కన్ను మూసిందట. ఆరు గంటలవరకూ కాస్త కాస్త మాట్లాడుతూ అప్పుడే నోరు మెదపలేకపోయిందట. పెద్దాడు రాలేదా? అన్నట్లు చూసిందట.

ఛీ! తొమ్మిదిగంటలు బండి అంది వుంటే తనతో మాట్లాడ కలిగేది!

ఆఁ! ఏం మాట్లాడేది! తమ్ముణ్ణి సరిగా చూడమనేది అక్కడికి తనేదో వాణ్ణి అన్యాయం చేసినట్లు.

దహన సంస్కారాదులు పూర్తయాయి. కర్మరోజుకు రాజమండ్రికి రావలసిందిగా భార్యకు వుత్తరం వ్రాశాడు సూర్య నారాయణ.

'ఏరా అబ్బయ్యా! రేపే కర్మకదా! మరి ప్రస్తుతం ధాన్యం అమ్మిన డబ్బు చేతికి రాలేదు. నీ ఆఫీసులో ఎవరన్నా అప్పిస్తారేమో ఒకసారి వెళ్ళిరారాదూ!' భోంచేసి తమలపాకులు నములుతూ, కొడుక్కి చుక్కలు చూపించి ఆడిస్తూన్న తన భార్యతో — తల్లి జీవిత విశేషాలను వర్ణించి చెబుతూన్న అన్నను చేరి మెల్లిగా అన్నాడు చంద్రం.

'నిజం చంద్రం! నీవు నమ్మక పోవచ్చుగానీ! నే వచ్చేప్పుడూ ఆఫీసులో వాళ్ళనడిగే వచ్చాను. ఎందుకయినా మంచిదని చార్జీలు కాకుండా యింకో వందరూపాయలు తీసుకొని రమ్మని మీ వదినకు వ్రాశాను. ఆవిడ యెలాగో తిప్పలుపడి తెచ్చింది... కమలా! నువ్ తెచ్చిన వందా వీడికివ్వు. చూడు చంద్రం! నీకూ డబ్బు చేతికి రాలేదంటున్నావ్. నా పరిస్థితి తెలియజేశాను. చేతిలో డబ్బు లేందే మనం మాత్రం యగలిగిందే ముంది? ఎలాగో యింకో వంద చూసి...'

... రెండువందలకు మించవు అని సూచన చేసినట్టూ, నీ వాటా మర్చి పోకురోయ్ అనే భావం స్ఫురించేట్టు మాటను సగంలోనే ఆపేడు సూర్యనారాయణమూర్తి.

'ఈ సూర్యంగాడికి చిన్నతనంలో అమ్మవారు పోస్తే రాత్రనకా పగలనకా, తిండీ తిప్పలు లేకుండా మంచం దగ్గర

కూర్చొని, కళ్ళలో ఒత్తులేసుకు కాచుకూర్చుంది. వాడికి రోగం తగ్గితే వెంటనేవచ్చి తల నీలాలిస్తానని వెంకటేశ్వర స్వామికి మొక్కుకున్న విషయం. వారంరోజుల తర్వాత తనమెళ్ళో పెళ్ళినాటి గొలుసమ్మి తిరుపతి ఏడుకొండల వాడి దగ్గరకు బయలుదేరే ముందు మాత్రమే నాతో చెప్పింది—

చిన్నాడికి 'చదువుకోరా నాయనా' అని కాలేజీ ఫీజులుకట్టి పుస్తకాలు కొనిచ్చి, నానా బాధలుపడ్డా—వాడు చదూ సందెలు లేకుండా పోకిరీ తిరుగుళ్ళు తిరిగి రెండు సంవత్సరాలు ఒకే తరగతిలో కూచుంటే—తల్లిచాటుని చేరి గోలపెయ్యబట్టి గాదూ వాడ్ని తను మళ్ళీ చదివించింది? లేకపోతే ఈనాడు—ఇలా పెద్ద ఆఫీసరయ్యే వాడా? శుభ్రంగా గొడ్లు కాచుకోరా అని పంపి వుండేవాడు.

వీళ్ళకంటే ఆడపిల్లలిద్దరూ రెండు రత్నాలు. దేన్నాశించి వాళ్ళ యిళ్ళకు

అస్తిపంపకాలు

వెళితే దేవుళ్ళని చూసుకొన్నట్టు ఆప్యాయంగా చూసుకొన్నారు? అల్లుళ్ళతో నహా? వాళ్ళకేమిచ్చాను. వీళ్ళు మానెత్తికి పెద్ద బండ నెత్తుతారని, తల కొరివి పెడతారని అంతా కట్టబెట్టాను. వెధవలు! నాయిద్దరు తల్లుల పెళ్ళిళ్ళకు కలిపి చేసిన పదివేల రూపాయల ఖర్చుకు ఏడ్చి చచ్చారు. వాళ్ళసుపుత్రులు పెరగరా? తను చూడడా? అహఁ చూడడు.


తమ ఉజ్జ్వల భవిష్యత్తుకు పునాదులు వేసి సుందరభవన నిర్మాణానికి కృషి చేసిన కన్నతల్లిని—పోషించడానికి 'పంపకాలు' మందులు వాడడానికి పంపకాలు, పెట్టెలో డజను చీరెలుండీ కొత్త 'వెరైటీ' అంటూ పదమూడవదిగా టెర్లిన్, నైలక్సులను చూపుతే పెళ్ళాలకు కాదనలేని డబ్బు, తల్లికి ఆవిడ ధరించే నలభైవ నెంబరు నేతచీరకు 'పంపకాలు', చివరకు ఆ కొడుకుల్నే తల్చుకుంటూ చచ్చిపోతే కర్మపెట్టడానికికూడా 'పంపకాలు'

భగవాన్! ఏమిటి తండ్రి ఈ పరీక్షలు. నేనెప్పుడో చేసుకున్న పాపం యిలా నా కడుపునే పుట్టేట్టు చేశావా?

ఒరేయ్ నారిగా! చంద్రం—మీరేమీ ఖర్చు పెట్టక్కర్లేదురా, అది మీ అమ్మ గాదురా! నా భార్యరా—అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భార్యరా, నా యిష్టంరా — నా చేత్తో ఒక్క పిడికెడు అన్నం ముద్ద చేసి పెడతారా—అదే ఆవిడకు చాలు. మీ పాపిష్టి ముఖాలతో ఆవిడకు కర్మచేసినా అది దయ్యమై నన్ను పీడిస్తుంది. నా భార్య ఆత్మకు శాంతి దక్కనివ్వండి. మమ్మల్నెం మీరు పోషించనవసరం లేదు.'

—అని బరువెక్కిన గుండెతో తనలో తాను గొణుక్కుంటూ అర్ధరాత్రికి రాత్రే—కర్రతో దారి చూసుకొంటూ, ఆయన దృష్టిలో మాత్రం 'నరకం'గా భావించ బడుతున్న ఆ యిద్దరు తనయుల స్వర్గాన్ని వదిలి వెళ్ళిన ఆ తొమ్మిది పదుల వృద్ధమూర్తిని గూర్చి — తెల్లవారిన తర్వాత అంటే వారి కాలమానం ప్రకారం—'ఫాన్‌స్విచ్' 'ఆఫ్' చేస్తూ, 'బెడ్‌కాఫీ'లకు 'కాల్‌గాస్' పొయ్యలను అంటు పెడుతున్న సమయంలో—'ముసలాయన ఏ గదిలో వున్నాడు?' అని అన్ని గదులూ వెదకి ఎక్కడా కనుపించక చివరకు వచ్చి తమను నిద్ర నుండి లేపిన భార్యామణుల ద్వారా విషయం తెల్సుకొన్న సుపుత్రులు—తన తండ్రి అనుభవించిన మానసిక క్షోభను గుర్తించగలరా? ఏమని భావించగలరు?

కాకపోతే వెరొక యాభైరూపాయ లేసుకుని తల్లి అస్తులతోపాటుగా ఆయనను గూర్చి పేపర్లలో 'కనుపించుటలేదు' కాలంలో అచ్చువేయించగలరేమో. కాని—తండ్రి తమపై విరక్తి భావంతోనే బయటకు వెళ్ళిన సంగతి ఎప్పటికి గుర్తించగలరు? గుర్తించి ఏమి చేయగలరు? ●


అమాయకుడైన భర్తను కాలంతో ఎదురీది
మహావీరునిగా మార్చిన మహాసాధ్వి గాథ!
శ్రీ విజయలలితా పిక్చర్స్ వారి
అదృష్ట దేవత
ఆంధ్ర: జ్యోతి
నైజాం: ఉషా
సీడెడ్: నవభారత్
రచన-సమర్పణ: వేటూరి * దర్శకత్వం: కె.ఎస్.ఆర్.దాసు * ఛాయ: ఎస్.ఎస్.లాల్ * సంగీతం: కోదండపాణి

నా విదేశ పర్యటన అనుభవాలు



జయలలిత

గ్లామర్ క్వీన్ ఆఫ్ ది సౌత్‌గా పరిగణింపబడుతున్న నటి జయలలిత యిటీవల పక్షం రోజులు విదేశాల్లో గడిపి వచ్చింది. అక్కడి ఆమె అనుభవాలను 'ఆంధ్రసచిత్ర వారపత్రిక' పాఠకులకు వరుసగా తెలియపరుస్తున్నారు.

నా మొదటి మజిలీ

'భూతలస్వర్గమా' అనేటి భ్రాంతిని కల్గించే 'ఎక్స్‌పో—70'కి వెళ్ళాను. ఈ ప్రదేశం ఒకప్పుడు దట్టమైన అడవిగా వుండేదట. 640 చ. మైళ్ల వైశాల్యం గల ఎక్స్‌పోని 18 మాసాల్లో నిర్మించారట. నేను మూడు సంవత్సరాలుగా కడుతున్న యిల్లు యింకా పూర్తి కాలేదు.

ఎక్స్‌పో సందర్భంగా 'టొయోటా' కారు కంపెనీవాళ్ళు 50 వేల టాక్సీలను వుచితంగా యిచ్చారు. ఎగ్జిబిషన్ను చూడ వచ్చేవాళ్ల సౌకర్యార్థం బస్సురూట్లు కూడా యేర్పాటు చేసారు.

ఎక్స్‌పోకి నాలుగు గేట్లు. మేము వెళ్లిన టాక్సీ వెనక గేటువద్ద నిలచింది. ఎలా వెళ్లడం, యెక్కడికి వెళ్లడం అనేది చాలా కష్టంగా గోచరించింది. అందుకే నేను 'ఎక్స్‌పో మ్యాప్' కొన్నాను. ఆ తర్వాత మెయిన్‌గేటు ద్వారా ప్రవేశించాను.

నేను వి. అయ్. పి.

ఇండియా — పెవిలియన్‌లో పనిచేసే సుదర్శనంగారి పలుకుబడితో నన్ను వెరి యింపార్టెంట్ పర్సన్‌గా ప్రతిదాన్నీ ప్రత్యేకంగా చూడడానికి యేర్పాటు చేసారు. ప్రతి పెవిలియన్ ముందు పెద్ద 'క్యూ' వుండేది. ఎందులోకి ప్రవేశించాలో? ఇక్కడ ఒక చిన్న వసతిని యేర్పాటు చేసారు.

ప్రతి పెవిలియన్ ముందు 'యిక్కడ యెంతసేపు వేచి యుండాలి' అనే దాన్ని సూచించే 'సైంబోర్డు'తగిలించి యున్నారు. మాకు మొదటిరోజు ఒక 'లేడీగైడు' దొరికింది. ఆవిడ ఒకప్పుడు ఢిల్లీలో పని చేసిందట. మమ్మల్ని ఆప్యాయంగా చూచింది, మా చీరెలు ఆమెను ఆకర్షించినట్లు చెప్పినప్పుడు, మేమంతా వుప్పొంగి పోయామంటే నమ్మండి.

విచిత్రమైన ట్రెయిన్

640 చ. మైళ్ల విస్తీర్ణం గల ఎక్స్‌పోని నడిచి చూడలేము. అందుకే 'మోనో రైలు'ను విద్యుచ్ఛక్తి సహాయంతో నడిపించి, ప్రదర్శనశాలను వీక్షించే అవకాశాన్ని కల్గించారు. ఈ విచిత్రమైన ట్రైన్‌లో యెక్కి, ఎక్స్‌పోను చూచినప్పుడు ఒకే భ్రాంతి.

'మూవింగ్ వాక్' ఒకటుంది. అందులో యెక్కి నిలబడితే, దానంతటదే జరిగిపోతూంది, మనం దానికి డబ్బు చెల్లించనవసరం లేదు.

నేను చూచిన పెవిలియన్లు

'మిట్‌సు బుషీ':— జపాన్ కంపెనీ నిర్మించిన పెవిలియన్ యిది. ప్రకృతి దృశ్యాలు, అగ్నిగుండం బ్రద్దలవడం, సముద్రం పొంగడం లాంటి దృశ్యాలను మతి భ్రమించే రీతిలో మల్టిపుల్ ప్రొజెక్టర్ ద్వారా చూపించారు. అగ్నిగోళం బద్దలై లావా మనల్ని కబళించడానికి వస్తున్నదా అనిపిస్తుంది. పిరికివాళ్ళు యీ దృశ్యాన్ని చూస్తే బెదురుకుంటారు

భవిష్యత్తులో మానవుడు

21వ శతాబ్దంలో మానవుడు చంద్రమండలంలో, నక్షత్రాల నడుమ జీవిస్తాడట. ప్రాణవాయు సంపుల సహాయంతో మనిషి అక్కడే జీవించడాన్ని సూచించే 'మాడల్' చూపించారు. అంతేకాదు — సముద్రాన్ని నిర్జలం చేసి, ఆ స్థలంలో బిల్డింగు నిర్మించడాన్ని కూడా 'మాడల్' ద్వారా చూపించారు. మొత్తానికి మిట్‌సు బుషీ పెవిలియన్ చాలా అందంగా నిర్మింపబడిందనే చెప్పాలి.

కెనడా పెవిలియన్

ఇది ఎత్తైన కాంక్రీట్ బిల్డింగ్,

పెవిలియనంతా అద్దాలతో అలంకరించబడి వుండడమే యిందులోని విశేషం. ఎక్కడ చూచినా ప్రతిబింబాలు కనిపించి, మనల్ని మోసగించే పెవిలియన్ యిది. ఇక్కడ ఎనిమిది తెరలపై, ఎనిమిది ప్రొజెక్టర్లద్వారా మూడు చిత్రాలను ప్రదర్శించారు. ఏ ప్రక్క తిరిగినా, బొమ్మ కనిపించేది. కెనడా అభివృద్ధి, నవనాగరిక జీవితపు పనిముట్లు, సిని మాలో చూపబడింది. ఎడిటింగ్ బ్రహ్మాండంగా వుండి, తద్వారానే కథ చెప్పబడింది అనేడి ఫీలింగ్ నాకు యేర్పడింది.

నేనూ డ్యాన్స్ చేసాను

ఒక స్టేజిపైన ముగ్గురు అమ్మాయిలు వెస్టరన్ ట్యూనుకు తగ్గట్టు డ్యాన్సు చెయ్యడాన్ని చూచాను. ఎందుకో నాకూ డ్యాన్సు చెయ్యాలనిపించింది. నేనూ స్టేజిపైన మూడు నిమిషాలు వెస్టరన్ డ్యాన్సు చేసాను. నన్ను ప్రేక్షకులందరూ అభినందించారు. చాలామంది నన్ను చుట్టుముట్టి 'మీరు చాలా అందంగా వున్నారు. కుడ్ వియ్ హ్యావ్ ఎ స్నాప్' అంటూ 'క్లిక్ క్లిక్' మన్నారు. నేను అప్పుడు తెల్ల నైలెక్స్ చీర ధరించి యున్నాను.

రష్యన్ పెవిలియన్

ప్రవేశించడమే తరువాయి లెనిన్ శిల్పం కనిపించింది. ఈ పెవిలియన్ రాజకీయాలకు అంకితమా అని భావించిన నేను కాస్సేపట్లో నా అభిప్రాయాన్ని మార్చుకున్నాను. అధునాతన యంత్రాంగం, పెద్ద పెద్ద నగరాల మాడల్స్, విస్కలేటర్స్‌ను చూచి ఆశ్చర్యపోయాను.

ఒకచోట అధిక సంఖ్యలో వృక్షాలు నాటబడి వున్నాయి. ఒక్కొక్క వృక్షానికి ఒక చిన్న కిటికీ అమర్చబడివుంది. కిటికీని తెరిస్తే, సినిమా కనిపిస్తుంది. అలాగే పది నిమిషాలసేపు అక్కడే నిలబడి ఆ విచిత్ర దృశ్యాన్ని చూస్తుండిపోయాను. మనం కొంచెం యేమారినా, యిలాంటి విచిత్రమైన పనితనాన్ని చూడలేకపోతాం.

స్విస్ పెవిలియన్

అద్దాల బల్బులతో, రంగురంగుల విద్యుద్దీపాలంకరణాలతో శోభిల్లే రమణీయమైన పెవిలియన్ యిది. నేనూ శ్రీమతి నందగోపాల్ కలిసి మూడు గంటలకు పెవిలియన్‌కు వెళ్లాలనుకున్నాము. కాస్సేపు మేమిద్దరం ఒక చెట్టునీడన విశ్రమించాము. మేము కూర్చున్న మరుక్షణమే కొన్ని వందలమంది మమ్మల్ని చుట్టుముట్టారు. మా దగ్గర ఆటోగ్రాఫ్‌లో సంతకాలు తీసుకున్నారు. మమ్మల్ని వివిధ భంగిమలో స్నాప్‌లు తీశారు: 'నీవు చాలా అందంగా వున్నావ్. మీ చీరె చాలాబాగుంది.' అని వూపిరాడనివ్వలేదు. వారి బారినుండి తప్పించుకుని ఒక 'రోస్ గార్డెన్' లోకి వెళ్లాము. ఈ గార్డెన్‌లో ప్రపంచంలోని వివిధ రకాల రోజా పుష్పాలను చూడగలిగాము. ఇక్కడా 'క్లిక్ క్లిక్' తప్పింది కాదు. అక్కడినుండి మనదేశపు 'సోనా' రెస్టారెంటుకి వెళ్లాము. ఈ పెవిలియన్‌లో జలపాతాలు నృత్యం చేస్తున్నాయా అనిపించింది. ఆకాశంలో టపాకాయలు ప్రేలి వర్షంలాగా కురుస్తుందా అనిపించింది. స్విస్ పెవిలియన్ ఒక అందాల భవంతి. అంతా అద్దాలమయం. అందుకే అందాలను చిందించింది.


జపాన్

చెర్రీబ్లాసమ్ రూపాన్ని పోలియున్నది. జపాన్ దేశపు ఆర్థిక, సాంఘిక, నైతిక వ్యవహారాలను, సాంస్కృతిక కార్యకలాపాలను సూచించే విధంగా యీ పెవిలియన్ నిర్మింపబడింది. అక్కడ వున్న 12 తెరలపై సినిమాలను చూపించారు. ఫ్యూజియామా చరిత్ర హృదయాన్ని కదలించింది. మిట్సూరీ పెవిలియన్‌లో ప్రాచీన నాగరిక యువతి తేయాకు వుత్పత్తి, పసిపాపను వొడిలో పెట్టుకుని పొగ వూదడం, పాడడం లాంటివి చూపించారు. వారి ప్రాచీన సంగీతం దైవికమైనది. పచ్చి తేయాకుతో తయారు చేసిన టీ యిచ్చారు. 'రైస్ కేక్' కూడా యిచ్చారు. కానీ మనం రుచి చూడలేము.

ఫ్యూజీ

ఇక్కడ 'ఆస్ట్రోరామా' అనేడి సినిమాను చూపించారు. థియేటర్‌కు నలుప్రక్కలా సినిమా ప్రదర్శింపబడింది. ఒకే సమయంలో వందమంది చూడగలిగిన యీ సినిమాను నేను నేలపై కూర్చుని చూసాను. పెద్ద మేడలు అయిదు ఒకేసారి చూపించారు. ఒక్కొక్క కిటికీద్వారా ఒక్కొక్క జంటను ప్రత్యేకంగానూ, తర్వాత ఒక్కొక్కరిగనూ జూమ్ వేసి చూపించారు. అప్పుడు ఆ జంటలమధ్య మనమున్నట్టు అనిపించింది.

ఒక విమానం 'జుంయ్'మంటూ మన పైకి వస్తున్నట్టు చూపించినప్పుడు విమానంయొక్క ముందుభాగం, విమానం మనపైనుండి తిరిగి వెళ్లినప్పుడు, దాని వెనుకభాగం మాకు కనిపించింది. ఇది ఒక విచిత్రమైన అనుభూతిని కలిగించింది.



జపాన్‌లో చల్లగాలి పీలుస్తున్న అందాలతార జయలలిత.

నా విదేశ పర్యటన...

హిట్టాచీ

ఇక్కడ ఎడిటింగ్‌ద్వారా చెప్పబడిన ఒక దొంగకథను (సినిమా) చూసాను. ఒక అమెరికన్ దొంగను పోలీసు తరుముతుంది దొంగ పరుగెత్తడాన్ని, పోలీసు వెంటాడడాన్ని చూపించారు. తర్వాత ఒక క్రేన్‌లో ఒక వస్తువు దొరికినట్లు చూపించి, ఒక కసాయి అంగడిలో ఒక జంతువుతలను నరికినట్లు చూపించారు. ఆతర్వాత ఒక ఎలక్ట్రిక్ కుర్చీని, కొంచెం పొగను చూపించారు. అంటే దొంగను శిక్షించినట్లేగా.

హిట్టాచీ పెవిలియన్ ఒక బెలూన్ ఆకారంలో కనిపించింది. లోపల అంతా ఏర్‌కండిషన్‌మయం. లోపల రివాల్వింగ్ స్టేజి ఒకటుంది. అది తిరిగినట్లే మనకు తెలియదు. ఆ స్టేజిపై నిలబడి పెవిలియన్ను ప్రదక్షిణం చేసామన్న మాటే గాని మేము వున్నచోటనే నిలబడి వుండడాన్ని చూచి ఆశ్చర్యపడ్డాము.

ఇండియాలో అసంతృప్తి

నేను యిండియా పెవిలియన్‌లో వైట్ టైగర్ని, కొన్ని చిన్న బుద్ధ విగ్రహాలను చూచాను. మన దేశంలో తయారయ్యే పంపుసెట్లు, టైప్‌రైటర్లు, హైడ్రాలిక్ యంత్రాలను వుంచారు. కానీ నటరాజ విగ్రహమో, ఏడుకొండలవాడి విగ్రహమో, లేక మీనాక్షిదేవి శిల్పమో కనిపించకపోవడం నన్ను విచారసాగరంలో ముంచెత్తింది. మన దేశంలో వివిధ భాషలు, వివిధ నాగరికత చిహ్నాలు కోకొల్లలు వున్నాయి. వాటి జోలికి మనవాళ్లు యెందుకు పోలేదో నాకు అర్థం కాలేదు. ఒక వీణను చూసాను. కానీ ఆ వీణకు తంత్రులు తెగి వున్నాయి. ఒకప్రక్క అమెరికన్ పెవిలియన్‌లో చంద్రమండలంలో దిగిన రాకెట్లను చూస్తూ, మరొక ప్రక్క మన పెవిలియన్‌లో తెగిన వీణను చూచినప్పుడు, మనం యింకా యెంత అభివృద్ధి చెందాలో తెలుస్తుంది. మన కంచిపట్టు చీరెలు అందర్నీ విపరీతంగా ఆకర్షించాయి. ఇండియా పెవిలియన్ను చూచి నేను అసంతృప్తి చెందాను.

ఎక్స్‌పోల్యాండ్

ఎగ్జిబిషన్‌లోని ఎక్స్‌పోల్యాండ్‌కు వెళ్లాను. ఇది 'వాల్ట్‌డిస్నీయొక్క డిస్నీల్యాండ్' అనెడి భావాన్ని యేర్పరచింది. ఇక్కడ ఒక వుద్యానవనం, ఒక విమానం, ఒక ఓడ, ఒక రంగులరాట్నం వున్నాయి.

'డయడరయ ఫాంస్' ఎలక్ట్రిక్ ట్రైన్‌లో ప్రయాణం ఒక వింత అనుభూతిని కల్గించింది. 30 అడుగుల ఎత్తుగల అయిదు ప్లాట్‌ఫారాలమీద అయిదురకాల రైళ్లు ప్రయాణం చేస్తాయి. ఒక్కొక్క కంపార్ట్‌మెంటుకు రెండుసీట్లు మాత్రమే వున్నాయి. 'రక్షణ బెల్టు' ధరించి. రైలు యెక్కాలి. అయిదురకాల రైళ్ల వివరాలు.

1. వయస్సు వచ్చిన వాళ్లకు, పసివాళ్లకు. 2. పిరికివాళ్లకు. 3. జనరల్ పబ్లిక్. 4. ధైర్యవంతులకు. 5. ప్రాణానికి తెగించి ప్రయాణం చేసేవాళ్లకు మాత్రమే. నేను జనరల్ రైలులో వెళ్లాను. నాకు ముందుగా వివరాలు తెలిసివుంటే అయిదోనెంబర్ రైలులో వెళ్లేదాన్నే, నాకు ప్రాణభయం లేదుగా.

నాలుగు రోజులు

నేను ఎక్స్‌పోని నాలుగు రోజుల్లో చూసాను. ఎక్స్‌పోలో మొత్తం 110 పెవిలియన్లు వున్నాయి. అన్నీ చూడాలంటే అక్కడే ఒక నెల మకాం పెట్టాల్సిందే.

జపానీయులు తమ బిడ్డలను వీపుమీద మోసుకుపోతారు. 40 యేండ్లకు పైబడ్డ స్త్రీలచేత కష్టమైన పనులు చేయించరు. అలాంటి పనిమనిషిని యింటినుండి తరుమగొడట. ఒక ప్రముఖ వ్యాపారి తన దగ్గర పని చేసిన ఒక వృద్ధస్త్రీ కాలికి నమస్కారం చేసిన దృశ్యాన్ని నేను కళ్లారా చూసాను. వృద్ధులను దైవ సమానులుగా యీ దేశపు ప్రజలు పరిగణిస్తారట.


పరిశుభ్రత

ఎక్స్‌పోలో నడవలేని వాళ్లను చక్రాల కుర్చీలో కూర్చోబెట్టి యువకులు తోసుకు వెళ్తారు. మరొక ఆశ్చర్యం. ఎక్స్‌పోలో యెక్కడా ఒక సిగిరెట్టు ముక్కగానీ, వేస్టు కాగితంగానీ నేను చూడలేదు. 80 యేండ్ల అవ్వ తను తిన్న చాక్లెట్ రేపరును డస్టుబిన్ వెతుక్కుంటూ వచ్చి, అందులో వేసిందంటే, ఆ దేశపు పరిశుభ్రత యెంత పరిరక్షింపబడుతున్నదో మనం తెలుసుకోవచ్చు. తప్పిపోయిన పసిపాపలను, పెద్దలను కూడా టెలివిజన్‌లో చూపించి, వారివాళ్లకు మనశ్శాంతిని కల్గించే వుత్తమ సాధనాన్ని కల్గించిన జపానీయులను అభినందించాలి. నాలుగురోజుల నా ఎక్స్‌పో పర్యటన నన్ను ఆనంద పారవశ్యంలో ఓలలాడించింది. అన్ని ప్రదర్శన శాలలను చూడలేక పోయానన్న అతృప్తి నాలో మిగిలిపోయింది.

(ఇంకా వుంది)



ఒక సుందరవనంలో జయలలిత, ఆమె స్నేహితురాలు.



"అల్లుడే మేనల్లుడు"లో నాగభూషణం, కృష్ణ, విజయనిర్మల.

చిత్రసమీక్ష:

అల్లుడే మేనల్లుడు

చలనచిత్ర రంగంలో ఒక రకమైన స్థాయిని నిలబెట్టుకున్న సంస్థల్లో ప్రద్మశ్రీ ప్రొడక్షన్స్ ఒకటి. చిత్రంలో ప్రత్యేకత చూపించ గల్గినప్పుడే చిత్ర నిర్మాణానికి పూనుకుంటారు పి. పుల్లయ్య. అందుకే ఈ సంస్థ తరపున వచ్చే చిత్రాల సంఖ్య తక్కువయినా తగిన స్థాయిలో వుంటాయి. ఇప్పుడు కృష్ణ హీరోగా 'అల్లుడే మేనల్లుడు' నిర్మించారు.

పాత్రనెరిగి నటుల్ని నియమించడంలో పుల్లయ్యగారు సిద్ధహస్తులు. కథానాయకుడుగా కృష్ణ ఉజ్వలంగా భాసిస్తూ పాత్రకి తగిన న్యాయం కూర్చాడు. ఆద్యంతమూ విశిష్టమైన నటనని కనబరుస్తూ తన సామర్థ్యాన్ని కరతలామలకం చేసిన కృష్ణ శక్తిని అటు ప్రేక్షకులూ ఇటు నిర్మాతలూ గుర్తించి తీరుతారు.

ఒక డబ్బుగల దొరగారికి మేనల్లుణ్ణి 'నేనంటే నేన'ని రావడం కథా వస్తువు. మనసుకు హత్తుకునే సన్నివేశాలు, ట్విస్టులూ కొల్లలుగా వున్న ఈ చిత్రానికి భమిడిపాటి రాధాకృష్ణ కథకుడు; సంభాషణల రచయితాను.

కథ ప్రేక్షకుల మనసుకు చేరువుగా పోగలిగితే అందుకు బాధ్యులు కృష్ణే కాదు; శాంతకుమారి కూడాను. శాంతకుమారి ప్రాధాన్యంగమైన నటన చిత్రానికి పెట్టని ఆభరణం.

కృష్ణకి జంటగా విజయనిర్మల ఎంతో ఉత్సాహంగా నటించింది. కథలో ఉత్సాహమైన పాత్రకి ఆమె తన ప్రాణం పోసింది.

సూర్యకాంతం, నాగభూషణం కాంబినేషన్ కొత్తది కాకపోయినా మంచి నాటకే నందించి చిత్రాన్ని వినోదభరితం చెయ్యడానికి పాటుపడ్డారు. కథలో కథానాయకుని కంటె పకడ్బందీ పాత్ర రాజ్‌బాబుది. అతని నవ్వించే నటనతో ఆ పాత్ర మరింత బలాన్ని పుంజుకున్నది. కృష్ణ, రాజబాబు కనిపించినంతసేపు చిత్రం వేగంగా సాగిపోవడం కంటె అతని నటనకి వేరే ప్రశంస అనవసరం. సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, ధూళిపాళ, రమాప్రభ, బేబి బ్రహ్మాజీ, నూతన నటుడు పూసల, నెల్లూరు కాంతారావు మొదలైన వారు ఇతర ముఖ్య భూమికల్ని నిర్వహించి చిత్రాన్ని రసభరితం చేశారు.

బి. శంకర్ సంగీత సారథ్యంలో 'జాబిల్లి వచ్చాడే పిల్లా' పాట బాగా జనాదరణ పొందుతుంది. పి. పుల్లయ్య దర్శకత్వంలో వినోద భరితంగానూ, సర్వాంగ సుందరంగాను చిత్రీకరింపబడిన ఈ చిత్రం సకుటుంబంగా చూసి ఆనందించ తగింది. నిర్మాత వి. వెంకటేశ్వర్లు. శ్రీ ఫిలింస్ విడుదల.

—సికరాజు

సినిమా

స్వాప్నదృశ్యం

సంఘంలో జరుగుతున్న అత్యాచారాన్ని అఘాయిత్యాన్ని అరికట్టడానికి అవతరించిన 'కథానాయకురాలు' వాణిశ్రీ తన ప్రియుడు శోభన్‌తో స్వాప్న జగత్తులో విహారం చేసిన దృశ్యాన్ని గత వారం గిడుతూరి సూర్యం ప్రసాద్ స్టూడియోలో రమణీయంగా చిత్రీకరించారు. ప్రేమికులిద్దరూ స్వప్నలోకంలో పాడిన పాటయొక్క పల్లవి.

'తనువా, వూ... వూ... హరిచందనమే
పలుకా, వూ... వూ... అది మకరందమే.'

సరస్వతీచిత్ర నిర్మిస్తున్న 'కథానాయకురాలు' చిత్రకథ దర్శకుడు గిడుతూరిదే. స్క్రీన్‌ప్లే కూడా ఆయనే వ్రాశారు. సంఘ సంక్షేమాన్ని కాంక్షించే ఆదర్శవంతమయిన కథాంశంగొన్న ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను శోభన్‌బాబు, నాగభూషణం, రాజబాబు అల్లు రామలింగయ్య, రామ్మోహన్, పెరుమాళ్ళు, వాణిశ్రీ, ఛాయాదేవి, విజయశ్రీ, జ్యోతిలక్ష్మి, పుష్పకుమారి, రావు గోపాలరావు, మోదుకూరి సత్యం, కాకరాల, సి. హెచ్. కృష్ణమూర్తి, ఏడిద నాగేశ్వరరావు, బేబీ బ్రహ్మాజీ, జేబీగౌరి, నూతన తార వరలక్ష్మిగార్లు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి లాల్ ఛాయను, రెంటాల సంభాషణలను, ఎ. ఎ. రాజ్ సంగీతాన్ని నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం పూర్ణా పిక్చర్స్ ద్వారా త్వరలో విడుదల అవుతుంది.

హరికృష్ణా ఫిలిమ్స్

అజంతా మూవీస్ యిప్పుడు హరికృష్ణా ఫిలిమ్స్ అయింది. 'మెరుపువీరుడు' (జానపదాన్ని) నిర్మించిన వీరు యిప్పుడు క్రయిం వైపు మొగ్గారు. ఈ చిత్రానికి ఆంధ్రుల అభిమాన సస్పెన్స్, క్రయిం, డిటెక్టివ్ నవలా రచయిత కొమ్మూరి సాంబశివరావు వ్రాసిన 'పట్టుకుంటే లక్ష' ఆధారంగా నిర్మింపబడుతున్న యీ చిత్రానికి బి. హరినారాయణ నిర్దేశకుడు;

సినిమా

ఇటీవల విజయాగార్డెన్స్‌లో ఘంటసాల సంగీత సారథ్యంలో జానకి పాడిన 'ఉలికి పడతావేల్యా, బెదిరిపోతావేలా' పాట బడింది. బి. వి. కృష్ణమూర్తి నిర్మి దాశరథి (వ్రాసినది) రికార్డ్ చెయ్యనున్న యీ క్రియింధిల్లర్‌కు కొమ్మూరి

రచన్ను, చౌదరి ఛాయాగ్రహణాన్ని నిర్వ హిస్తున్నారు. చిత్రంలోని ప్రధాన పాత్రలను కృష్ణ, నాగభూషణం, సత్య నారాయణ, ధూళిపాళ, పి. జె. శర్మ, మాష్టర్ మద్రాస్ (రామకృష్ణ) విజయలలిత, ఉదయచంద్రిక, సంధ్యారాణి గర్లు పోషిస్తున్నారు. 'ఇల్లాలు' కథా నాయకుడు కె. వి నాగేశ్వరరావు ఒక ముఖ్యపాత్రను. 'మహాప్రపంచం', సరిమా ఒక ప్రధాన భూమికను ధరిస్తున్నారు.

మీకు తెలుసా?

తమిళనటుడు రవిచంద్రన్ విచిత్రంగా రైలు యాక్సిడెంట్‌లో తప్పించుకున్నాడు. ఆయన ప్రయాణం చేసిన కొచ్చిన్ మెయిల్ ఆఖరి పెట్టెలో రవిచంద్రన్‌తప్ప మిగతా వాళ్ళందరూ చనిపోయారట.

నటి సూర్యకాంతం సినిమాల్లో ఎంత దురుసుగా కనిపిస్తుందో, దానికి భిన్నంగా నిజజీవితంలో ప్రవర్తిస్తుంది.

'ఆరాధన' హిందీచిత్రం మద్రాస్ 'లిటిల్ ఆనంద్' లో 45 వారాల నుండి 'హౌస్ ఫుల్' గా ప్రదర్శింపబడుతూంది.

చాలామంది నటీ నటులకు షూటింగు సమయాల్లో గ్యాప్ దొరికితే, రాజకీయాలను చర్చించడం అలవాటు చేసుకున్నారు.

ఇటీవల ఒక నిర్మాత యింటో ఇన్‌కమ్‌టాక్స్ శాఖవారు కొన్ని లక్షలమేరకు నల్లడబ్బును పట్టారట.

ఆడజన్మ అర్థ శతదినోత్సవం

విజయలక్ష్మి మూవీస్‌వారి 'ఆడజన్మ' అర్థశతదినోత్సవం సందర్భంగా అక్టోబర్ 17 న విజయవాడ నటరాజ్ హోటల్‌లో జరిగిన సభకు నార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రముఖ దర్శకుడు పి. పుల్లయ్య 'ఆడజన్మలాంటి వుత్తమ కుటుంబ కథా చిత్రాన్ని' నిర్మించిన

నిర్మాత జి. వి. ఎస్. రాజును అభినందించారు. నవయుగ కాట్రగడ్డ శ్రీనివాసరావు: 'వినోదంతోపాటు, కళను మేళవించడమేగాక—దానికితోడు ఒక సందేశం ప్రజల్ని వుత్తేజితుల్ని, చైతన్యవంతుల్ని చేసి, సమాజాన్ని ప్రగతిపథంవైపు నడిపించే చలనచిత్రాలు నిర్మించే నిర్మాతలకు తమ సహకారం సదా వుంటుంది' అని వుద్ఘాటించారు.

అమృతా ఫిలిమ్స్

నటుడు శ్రీ ఎం. బాలయ్య నడుపుతున్న పై సంస్థ ఒక సముజ్వల సాంఘిక చిత్రాన్ని నవంబర్ 1న ప్రారంభించారు. కథను బాలయ్యగారే వ్రాశారు. మాటలను శివకామిని, సంగీతాన్ని మహదేవన్, ఛాయను ఎస్. ఎస్. లాల్, సహాయ దర్శకత్వాన్ని డి. ఎస్. ప్రకాశరావు, నిర్మాణ నిర్వహణను కె. జయరాం నిర్వహించే యీ చిత్రంలోని ప్రధాన పాత్రలను శోభన్‌బాబు, నాగభూషణం, రాజబాబు, వాణిశ్రీ, మణిమాల, మీనాకుమారి, సంధ్యారాణి పోషిస్తున్నారు.



జ్యోతిలక్ష్మి — ద్రోహి!

'నా చిట్టి...నా చిన్ని' అనేడి పాటను (దాశరథి వ్రాసినది) సుశీల, వసంత (మహదేవన్ అధ్వర్యంలో) పాడగా వాణిశ్రీ, మీనాకుమారిలపై దర్శకులు శ్రీ కె. విశ్వనాథ్ మొదటి షెడ్యూలులో చిత్రీకరించారు.

నవంబర్ 1న వాహిని 5వ ఫ్లోర్‌లో ప్రారంభమయిన అమృతా ఫిలిమ్స్‌వారి సాంఘిక చిత్రానికి శ్రీ పి. చంద్రశేఖరరావు (నవయుగా పిక్చర్స్) స్విచ్ ఆన్ చెయ్యగా, నటి సావిత్రి క్లాప్ కొట్టడంతో షూటింగు ప్రారంభమైంది. వెండితెర అతిరథ, మహారథులందరూ విచ్చేసి నటుడు బాలయ్యకు తమ శుభాకాంక్షలు అందచేశారు.

అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్

అనేక విజయవంత మయిన చిత్రాలను నిర్మించిన బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు కొత్తగా పై సంస్థను స్థాపించి, బిగువయిన, చక్కటి చిక్కటి కుటుంబగాథా చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కథ, మాటలు పిని సెట్టిని; సంగీతం రాజేశ్వరరావు సమకూరుస్తున్నారు. ఛాయను సెల్వరాజ శిల్పాన్ని జి. వి. సుబ్బారావు చేపట్టారు. బాక్సాఫీస్ దర్శకుడు శ్రీ వి. మధుసూదన రావు డైరెక్షన్‌లో సర్వజన రంజకంగా తయారౌతున్న యీ చిత్రం యొక్క మూడవ షెడ్యూలు కేరళ ప్రాంతాల్లో జరుగుతూవుంది. ఈ అవుట్‌డోర్ లొకేషన్‌లో కొన్ని పాటల చిత్రీకరణ, కొన్ని ముఖ్య సన్నివేశాల చిత్రీకరణ జరుగుతుంది. హైదరాబాద్ సారధి స్టూడియోలో నిర్మింపబడుతున్న యీ చిత్రంలోని ప్రధాన పాత్రలను నాగేశ్వరరావు, శారద, కాంచన, గుమ్మడి, నాగభూషణం, అల్లు రామలింగయ్య, రావికొండలరావు, రమణమూర్తి, చంద్రమోహన్, రాజబాబు, సూర్యకాంతం, రమాప్రభ, జయకుమారి, పద్మిని, జెమినీ బాలి పోషిస్తున్నారు. ఈ చిత్రానికి పి. గంగాధరరావు, జి. ప్రసాద్ గార్లు సహ నిర్మాతలు. ఎల్. శ్రీనివాస రావు సహాయ దర్శకుడు.

రంగేళీ రాజా

రాజ్యం పిక్చర్స్ హైదరాబాదులో నిర్మి

నల్ల ధనం లేని చోటెక్కడ?

లెక్కలోకి రాని రొక్కం!

సినిమావాళ్ళ యిళ్ళమీద యీ మధ్య సి. బి. ఐ. శాఖ దాడి ప్రారంభించింది. లెక్కలోకి రాని కొన్నిలక్షల రొక్కాన్ని, బంగారాన్ని పట్టుకున్నట్టు మద్రాసు నగర మంతా వెల్లడి అయింది 'ఈ దాడి మొదట సాబ్జెక్ట్ పేటలోని ఒక ప్రసిద్ధ నిర్మాత యింటిమీద జరిగింది. ఆయనదగ్గర దొరికిన డైరీ ఆధారంగా—కొందరి తారల యిండ్లమీదకు వెళ్ళింది.

కష్టపడి సంపాయించిన డబ్బు

ఆమధ్య ఆయిదారు సంవత్సరాల నాడు బొంబాయిలో తారలమీద యిలాగే దాడి జరిగింది. అప్పుడు కూడా పేరున్న ప్రసిద్ధ తారల కొందరి 'నల్ల' ధనమంతా కొల్లగొట్టుకు పోయారు. 'స్వంత కష్టపడి సంపాయించిన డబ్బు. అన్యాయంగా ఎవరి నుంచి లాక్కోలేదు — పట్టుకు పోవటానికి!' అని కొందరు గోల పెట్టారు! ప్రభుత్వంమీద మరొక కారణంతో వ్యాఖ్యానం చేసినా లాభంలేక పోయింది. ఇన్‌కంటాక్సు కట్టనిడబ్బు, లెక్కల్లోకి రానిడబ్బు ఎవరిదగ్గరున్నా పట్టుకుపోయే హక్కు ప్రభుత్వానికి ఉంది.

బాకీలు ఏమయ్యాయి?

దిలీప్‌కుమార్, రాజకపూర్, దేవానంద్, వహీదా రెహమాన్, ఆశా పరేఖ్ మొదలైన తారలగురించి అప్పుడప్పుడూ పేపర్లో పడుతూవుంటుంది — ఇన్‌కంటాక్సు సరిగా కట్టడం లేదని. పార్లమెంటు సభ్యులు ఈ విషయం లేవనెత్తినప్పుడల్లా 'ఇంత డబ్బు వాళ్ళు కట్టవలసి ఉంది. రావలసిఉంది. నోటీసులు వెళ్ళాయి' అంటూంటారు తప్ప మళ్ళీ ఆ



విషయం ఏమయిందో తెలియదు. తిరిగి ఎం. పి. లు లేవదీసేవరకూ దానిసంగతి బయటకు రాదు.

అన్ని రంగాల్లోనూ ఉంది!

'నల్లధనం' అనేది ఒక్క సినిమా రంగంలోనే కాదు. వ్యాపార రంగాల చాలావాటిలో ఉంది. సినిమావాళ్ళు ప్రజల్లో బాగా పాపులర్ గనుక, సినిమాలు లక్షలకు లక్షలు ఆర్జిస్తాయి అని తెలుసుకుంటారు గనుక—పట్టుకునే యీ దాడి ప్రారంభిస్తారు.

ఈ రంగంలోకి అడుగుపెట్టేవంత చురుకుగా 'నల్ల ధనం' విరివిగా ఉన్న ఇతర రంగాలలోకి ఇన్‌కంటాక్సు వాళ్ళు వెళ్ళరు. పార్టీలకు నిధులు, ఎన్నికల ప్రచారాల్లో తగలేసే డబ్బు ఎక్కణ్ణుంచి వస్తోంది? అదంతా లెక్కల్లోకి వచ్చే డబ్బేనా?

ఈ లక్షలన్నీ ఎక్కడివి?

ఎన్నికల ప్రచారానికి ఎన్నోలక్షలు ఖర్చు పెడుతున్నారు. జనరల్ ఎన్నికలకే కాదు; జిల్లా పరిషత్, పంచాయితీ సమితి, పంచాయితీ బోర్డు ఎన్నికలకుకూడా విపరీతమైన డబ్బు ఖర్చు పెడుతున్నారు. ఇదంతా ఏమిటి (నల్ల) ధనమే!


పార్టీ నిధులకు ఇచ్చే చందాల్లో లక్షలకు లక్షలుంటాయి. అదంతా నల్ల ధనమేనని, కాంట్రాక్టర్ల నుంచి యీ డబ్బు ఎక్కువగా పార్టీలకు అందుతూ వుంటుందని అంటారు. ఈ మధ్య గుంటూరు జిల్లాపరిషత్ ఎన్నికలకు రూ. 60 70 లక్షలయిందని ఆ జిల్లాలోని అభిజ్ఞులు కొందరు అంచనా వేశారు.

బహుపరాక్!

ఒక్క జిల్లాపరిషత్ ఎన్నికలకే యింత మొత్తమయితే — జిల్లాలో జరుగబోయే (రాబోయే) సాధారణ ఎన్నికలకు ఎన్నికోట్లు ఖర్చు అవుతుంది. ఈ డబ్బంతా ఎక్కడిది? ... బహుపరాక్! ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంటు మేలుకుంటోంది.

— మోహన్ కుమార్

స్తున్న హాస్యరస ప్రధానమైన సాంఘిక చిత్రం. టైటిల్ పాత్రధారి హీరో నాగేశ్వరరావుగారే. ఆయన ప్రేయసిగా కాంచన నటిస్తూంది. భమిడిపాటి రచన సాగించారు. ఘంటసాల సంగీత సారధి. చాలాకాలం తర్వాత శ్రీ సి. ఎస్. రావ్ హీరో అక్కినేని నటిస్తున్న పిక్చర్ని డైరెక్టు చేస్తున్నారు. శ్రీమతి లక్ష్మీ రాజ్యం. శ్రీధరరావులు నిర్మించే యీ చిత్రం కన్నడంలో విజయఢంకా మ్రోగించింది. కామెడీ, (క్రయిం, సస్పెన్సు) అండ్



జీవిత చక్రంలో శారద.

ఫ్యామిలీ సెంటిమెంట్స్ నిండిన యీ చిత్రంలోని ముఖ్యభూమికలను గుమ్మడి, సత్యనారాయణ, ముక్కామల, చలం, వందన, జయకుమారి ధరిస్తున్నారు. లక్ష్మీరాజ్యం, అక్కినేని తల్లీ కొడుకులుగా నటిస్తున్న యీ చిత్రాన్ని సుందర్ లాల్ నహతా సమర్పిస్తారు.

అన్నపూర్ణా కంబైన్స్

మద్రాస్ తిలక్ వీధిలో కొత్తగా వెలసిన సంస్థ. అభ్యుదయ భావాలు కలిగిన యిద్దరు యువకులు యీ సంస్థకు అధినేతలు. వర్తమానంలో మంచి దర్శకుడనిపించుకోగలడన్న నమ్మకాన్ని కల్గించిన బాబూరావు యీ సంస్థ నిర్మించనున్న మొదటి చిత్రానికి దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. పినిసెట్టి శ్రీరామమూర్తి రచన చేయనున్న యీ చిత్రంలో జగ్గయ్య, సావిత్రి ప్రధాన పాత్రలను పోషించగలరని తెలుస్తూంది. ఈ చిత్రానికి కె. ప్రభాకర్ (రామవిజేతా అధినేత) కళాదర్శకుడు.

సినిమా డైరీ

● పి. ఎస్. ఆర్. పిక్చర్స్‌వారి "విక్రమార్క విజయం" అక్టోబర్ 30 నుండి నవంబర్ 5 వరకు వాహినీలో జరిగింది. ఈ చిత్రానికి గిడుతూరి సూర్యం దర్శకుడు.

● విశ్వ భారతి ప్రొడక్షన్స్‌వారి రెండవ ఎడ్యూలు హైద్రాబాదు సారథిలో అక్టోబర్ 9 నుండి 16 వరకు జరిగింది. ఈ చిత్రానికి శ్రీ కె. ప్రత్యగాత్మ నిర్దేశకుడు.

● "ఆడజన్మ" చిత్ర నిర్మాత శ్రీ జి. వి. ఎస్. రాజు నిర్మించనున్న రెండవ చిత్రానికి భమిడిపాటి రాధాకృష్ణ కథ వ్రాస్తున్నారు.

●. నటి 'షావుకారు' జానకి తల్లి, కుమార్తెగా ద్విపాత్రాభినయం చేసిన "కావియతలైవి" తమిళంలో విజయవంతంగా దీపావళి నుండి ప్రదర్శింపబడుతుంది. ఈ చిత్రానికి కె. బాలచందర్ దర్శకుడు.

● ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ నిర్మించనున్న సాంఘిక చిత్రంలో జయలలిత, నాగేశ్వరరావు నాయకీనాయకులుగా నటిస్తారు. శ్రీ ఏ. వి. సుబ్బారావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు.

సినిమా

నిండు దంపతులు

ఎస్. వి. ఎస్. శ్రీ జగన్నాథరావు నిర్మిస్తున్న సముజ్వల సాంఘికం. శ్రీ రామారావు ధరిస్తున్న పాత్ర ప్రేక్షకులకు కొత్తదనాన్ని కొంగ్రొత్త వుత్సాహాన్ని కల్గించే విధంగా వుంటుంది. అలాగే విజయనిర్మలను కొత్తరూపంలో, కొత్త భావంలో చూచి, ఆమె నటనకు ఆశీస్సులందచేసే విధంగా ఆమె పాత్ర వ్రాయబడింది. గుమ్మడిగారి గంభీరమైన నటన్ను ప్రశంసించేట్టు ఆయన భూమిక కుదిరింది. ఈ చిత్రానికి కథ, సినిమా అనుకరణ, దర్శకత్వం—శ్రీ కె. విశ్వనాథ్ నిర్వహిస్తున్నారు. మాటలను సముద్రాల, సంగీతాన్ని టి. వి. రాజు, ఛాయను ఎస్. ఎస్. లాల్ నిర్వహిస్తున్న ఈ చిత్రం అయిదురీళ్లు తయారైంది. ముఖ్య పాత్రలను సావిత్రి, లక్ష్మి, సత్యనారాయణ, రాజబాబులు పోషిస్తున్నారు. ఈ చిత్రం జ్యోతీ పిక్చర్స్‌ద్వారా త్వరలో విడుదలవుతుంది.

సవతి తల్లి

గోల్డెన్ పిక్చర్స్ అనెడి నూతన నిర్మాణ సంస్థ ప్రారంభించనున్న మొదటి చిత్రమే 'సవతి తల్లి'. కథను సంభాషణలను సి. కనకాంబరరాజు వ్రాసారు. శ్రీ పోతిన రాములు నిర్మించే యీ చిత్రంలోని ప్రధాన పాత్రలను హరనాథ్, పద్మశ్రీ నాగయ్య, గుమ్మడి, మరియు సూర్యకాంతం పోషించగలరని తెలుస్తోంది. ఈ చిత్రంద్వారా కొండిశెట్టి రామారావు అనే కొత్త నటుడు పరిచయం కాబోతున్నారు. తదితర నటీనటుల సెక్షియనుల ఎన్నిక పూర్తి చేసుకుని డిసెంబరులో సెట్స్‌మీదకు వెళ్తున్నది.

జీవిత చక్రం

శ్రీ ఎన్. టి. రామారావు, వాణిశ్రీ ముఖ్య భూమికలను ధరిస్తున్న 'జీవిత చక్రం' షూటింగు దాదాపు పూర్తయింది. ఆరుద్ర మరియు విద్వాన్ కణ్వశ్రీ రచనా విభాగాన్ని, శంకర్ జైకిషన్ సంగీత సారధ్యాన్ని, సత్యనారాయణ ఛాయను, సూరన్న శిల్పాన్ని నిర్వహిస్తున్న యీ చిత్రాన్ని నవశక్తి ప్రొడక్షన్స్ బ్యానర్‌లో పి. గంగాధరరావు నిర్మిస్తున్నారు. శ్రీ సి. ఎస్. రావ్ దర్శకత్వంలో సర్వజన రంజకంగా తయారయ్యే యీ చిత్రంలోని ప్రధాన పాత్రలను రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, రావి కొండలరావు, పెరుమాళ్లు, హేమలత, సురభి బాల సరస్వతి, శ్యామల, రాజకుమారి పోషిస్తున్నారు. విడుదల జ్యోతీ పిక్చర్స్.

—శ్రీనివాస్ ●

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press; 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.



ఒకే ఒక మాల్ట్-టానిక్, విటమిన బి12తో సహా 6 విటమిన్లు కలిగి
రుచి గల
ఆస్టోమాల్ట్
అదనపు శక్తి,
అదనపు ఆకలి,
ఆరోగ్యవంతమైన రక్తము
కోసం!
ఆస్టోమాల్ట్‌లో
విటమిను ఎ ఉన్నది—
కాంతివంతమైన
కళ్ల కోసం
(అతని కన్నులలో
నీలాంబరము
సౌందర్యం ఉన్నది).
ఆస్టోమాల్ట్‌లో ఇనుము
ఉన్నది—రక్త సమృద్ధికి
(అతని చెక్కిళ్లు దానిమ్మపూ
రేకులవలె ఎర్రనైనవి)
ఆస్టోమాల్ట్‌లో ఆకలి పెంచేందుకు
రిబోఫ్లేవిన్ మరియు బి12.
జీర్ణమగుటకు బి1 ఉన్నాయి.
(ఈ మధ్య అమ్మా, ఆకలే
అని అంటున్నాడు)
ఆస్టోమాల్ట్‌లో మాల్ట్ ఉన్నది—
అత్యధిక శక్తి కోసం
(అతనికి అంతులేని
ఉత్సాహం—హాయిగా నిద్ర)
ఆస్టోమాల్ట్‌లో విటమిను డి ఉన్నది—
ఆరోగ్యవంతమైన పళ్లు మరియు
పుష్టిగల ఎముకల కోసం
(అతను నవ్వితే పగడాలు—
అతన్ని అడ్డగలవారు ఎవరు?)
ఆస్టోమాల్ట్‌లో నికోటినమైడ్ ఉంది—సహజమై,
ఆరోగ్యవంతమైన కళకళలాడు తనువు కోసం
(దినమెల్లా హుందాతనం వెల్లివిరుస్తోంది).
Ostomalt
గ్లాక్సో వారి
ఆస్టోమాల్ట్
పెరుగుదల మరియు శక్తి కోసం
ఘనమైనది
గ్లాక్సో ఉత్పత్తి
ASP/G/D-3

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.